శ్రీరామచంద్ర.

సతీసంయుక్త.

చరిత్రాంశబోధకమగు

నైదంకముల నాటకము.

ఇది

బాలాంత్రపు వేంకటరావు చేతను

ఓగంటి శేషయ్య చేతను

రచియింపఁబడినది.

ప్రతులు 1,000.

కొండపల్లి వీరవెంకయ్యచే

ప్రకటింపఁబడినది.

కాకినాడ ముద్రాక్షరశాలయందు

కోటమర్తి చినరఘుపతిరావుగారిచే

ముద్రింపఁబడినది.

రిజిష్టరు.] 1924. [వెల రు 1-0-0.

ఇందు వచ్చు పాత్రములు.

పురుషులు.

1. పృథ్వీరాజు—ఢిల్లీ చక్రవర్తి.
2. జయచంద్రుడు—కన్యాకుబ్జాధిపతి. సంయుక్త తండ్రి.
3. సమరసింహుడు—చిత్తూరుమహారాజు. పృథ్వీరాజు బావమఱఁది.
4. అనలవర్ముఁడు—పూటుననగరపతి.
5. పురహారుఁడు—మండూరు రాజు.
6. దేవశర్మ—సంయుక్త గురువు. పృథ్వీరాజునొద్దకు సందేశము కొనిపోయిన బ్రాహ్మణుఁ
7. ప్రసన్న చంద్రుఁడు—లాహోరుపతి. రాయబారి.
8. కమలాకరుఁడు—మారువేషముతోనున్న సంయుక్త.
9. మహాబుద్ధి—పృథ్వీరాజు సేనాపతి.
10. విజ్ఞానశీలుఁడు—చక్రవర్తి మంత్రి.
11. వినయశీలుఁడు—జయచంద్రుని మంత్రి.
12. మహాబుద్దీన్—ఘోరీసుల్తాన్.
13. కుతుబుద్దీన్—సేనాధిపతి.
14. రామశర్మ }
15. సోమశర్మ } బ్రాహ్మణులు.
16. కాలవేగుఁడు—చారుఁడు.
17. వినయవంతుఁడు—చారుఁడు.

ంద్రుఁడు—స్వర్గపతి.

ృహస్పతి—దేవగురువు.

్రథముఁడు.

్వతీయుఁడు.

ృద్ధులు.

23. చాందుభట్టు—కవి.
24. ప్రచండుఁడు—భటుఁడు.
25. కాస్యభట్టు }
26. శిష్యుఁడు } కవి.
27. ఘూర్జరగుఁడు }
28. సాకేతుఁడు } స్వయంవరమునకు రాజులు.
29. సామంతనృపులు.
30. గురువు.

ఇంకను సందర్భానుసారముగ భటుఁ మొదలగువారు వత్తురు.

స్త్రీలు.

1. సంయుక్త—జయచంద్రుని కూతురు. కథానాయిక.
2. మణిమంజరి—సంయుక్త చెలి.
3. పృథ—సమరసింహుని భార్య.
4. శచి—ఇంద్రుని సతి.

894.8132 VENHA-S

హెచ్చరిక

నా అనుమతి సంపాదించి [illegible] నెవ్వరును ప్రదర్శింపరాదు.

[illegible]

కథా సంగ్రహము.

కథానాయకుడగు పృథ్వీరాజు క్రీ. శ. 1159 [illegible] చతుర్భుజ (చౌహాను) వంశస్థుడు. [illegible] ఢిల్లీ [illegible] ఈతనికి భాగ్యము ఢిల్లీ [illegible] గలచే [illegible] సేలబడెను. [illegible] మేనల్లుని పృథ్వీరాజు. [illegible] కుటచే ఢిల్లీ రాజ్యమున్నది. జయచంద్రుడు పృథ్వీరాజు [illegible] సోదరుడు. [illegible] [illegible] రాజు జయచంద్రుడు [illegible]

పిమ్మట, పృథ్వీరాజు [illegible] [illegible] బంధించెను. పృథ్వీరాజు [illegible] కురగమును పిడిపించెను. అప్పుడు [illegible] జయచంద్రుని [illegible] దాస్యము [illegible]

జయచంద్రుడు పృథ్వీరాజును [illegible] బంపనుదినసంబున సంయుక్త [illegible] పృథ్వీరాజు [illegible] సంపించెను. [illegible] పృథ్వీరాజు [illegible] వనంగులకు [illegible] గు [illegible]

సంయుక్త [illegible] పృథ్వీరాజు [illegible] చే దక్షిణ [illegible] పృథ్వీరాజు [illegible] చెను. దానికి [illegible]

పృథ్వీరాజు కన్యాకుబ్జమును ముట్టడించెను. ఆ యుద్ధమున [illegible] రణభూమినుండి [illegible] [illegible] పృథ్వీరాజు [illegible] నొక మహాపురుషునిచేఁ జంపఁబడెను. అందువలన పృథ్వీరాజు [illegible] గాని సంయుక్త మాత్రము కనఁబడలేదు. అప్పుడు [illegible] [illegible] సంయుక్తఁదెచ్చి నీకు కల్యాణమొనరించెదనని చెప్పఁగాఁ జక్రవర్తి [illegible] కమలాకరుండను రాజకుమారునితో [illegible].

పృథ్వీరాజు సంయుక్తా[illegible] వివాహము చేయు నతని మొదట సంయుక్త [illegible] అది తెలిసి సంయుక్తాస్వయంవరం [illegible] వచ్చి వారికి వివాహము గావించెను.

పృథ్వీరాజు సంయుక్తాస్వయంవరము[illegible] శ్వరమునొద్ద ఘోరితోఁబోరి [illegible] ఈలోపల పాఱిపోవుచున్న ఘోరీ [illegible] నియు ఢిల్లీశ్వరుని బలిమాన్పవలయునని [illegible] వెనుకకుఁదిరిగెను. ఈసంగతి పృథ్వీరాజువిని [illegible] దళ[illegible]నకు రాయబారముంపియుఁ గార్యము గానక పోయెను. పిమ్మటఁ పృథ్వీరాజు సమరసింహ సహాయమున యుద్ధమునకు వెడలి అంతఃపుర [illegible] సేనతో సంయుక్తనుంచిపోయెను. ఈలోపల సంయుక్త [illegible] కడకేగి బ్రతిమాలియుఁ దానినతి మరల్పలేక అతనిచే నిరాకరింపఁబడి కోటకు పోయెను.

పృథ్వీరాజుతోఁ బోయిచు ఘోరీమాయచేసి [illegible] గా సంయుక్త వారితోఁ బోరాడ జయించి[illegible] [illegible] దనపతికి వార్త నంపఁగా విని పృథ్వీరాజు దుఃఖించుచున్న [illegible] హుండు పడిమెనని వినవచ్చెను. అంత నతఁడు సేనానాయకులకుఁ [illegible] వుల మాయాయుద్ధమున క్రీ. శ. 1193 లో వీరస్వర్గముం [illegible]నెను.

ఘోరీ తక్షణమె ఢిల్లీ నాక్రమించుకొని జయ్యచంద్రుని మోసముచేసి వాని యంతఃపురస్త్రీలం జంపించి కన్యాకుబ్జరాజ్యముఁగూడ నాక్రమించుకొనెను. జయచంద్రుఁడు నిలువ నీడలేక దిక్కుమాలి యాత్మహత్య గావించుకొనెను.

తరువాత స్వర్గమున శచీపురందరులు, వీరమరణమునొంది స్వర్గలోకమునకుఁ వచ్చిన సంయుక్తా పృథ్వీరాజులను, సమరసింహుని సన్మానించి [illegible] దపదవి నొసంగిరి.

నాంది

"శ్రీమదిలాతనూజను వరించి పితృనుఁ దన్ను బ్రోచు [illegible]
తానిత రామణీయకపు [illegible] మానసఁ [illegible]
స్తోత్రము బ్రీతిఁ జేయఁ [illegible] గనుపారఁగఁ [illegible] నా
రాముఁ డశేషభూతములు [illegible] మనుఁ [illegible]"

మ. ధరణీదేవవరప్రభాగము రమా [illegible] మానముఁ దాఁ
బరమాత్ముండగు [illegible] ప్రసాదంబుఁ [illegible]
ధురాగ్రాశ్రిత శత్రుల నొంచి భక్తసుతతిన్ దన్నెంచి వొందన్ [illegible]
కరుణావారిధి పార్థసారథి మిమున్ గాపాడు నెల్లప్పుడున్.

సూత్ర—(నాంద్యంతమునఁ బుష్పాంజలి నిడి)

క. సకలంబు నిండి వెలుఁగెడి
యకలంక ప్రణవమట్టి కెల్ల మూలపదార్థ
ప్రకటయగు శారదాదే
వికి వినతులొనర్తుఁ గార్య విధిసర సత్కృత్.

(తూర్పునంక దృష్టి సారించి) ఈయుదయించుచున్న హేమభానునకం
జలిపట్టెదఁగాక! (అంజలిపట్టి)

గీ. సకలకువలయపాలనా శక్తిఁ గాంచి
పృథ్వి రాజనుపేరఁ బెం పెసఁగువాని
సమలగుణగణ సంయుక్తు సతిప్రకాంతు
భావగతి నెంతుఁ దమిని గాపాడుకొఱకు.

అతివిస్తరమేల? మారిషా! నాటకరంగాలంకారము పూర్తియైనచో
నొక్కసారి యిటురమ్ము.

నటుఁడు—(ప్రవేశించి) బావా! అనుజ్ఞయేమి?

సూత్ర—"చరిత్రాంశబోధక మగు నొక యపూర్వనాటక ప్రయోగముచే మమ్మానందింపఁజేయుఁడు." అని విద్యాధురీణులగు నీ సభాస్తారు లాజ్ఞాపించియున్నారు. కావున నట్టి గుణభూయిష్ఠంబగు నొక నవీనప్రబంధము నారంభింతము.

నటు—చరిత్రాంశబోధకమా? సరియే. మనసామాజికు లిట్టిదాని నొండు పఠించియున్నారు. దాని పేరుమాత్రము జ్ఞప్తికి రాకయున్నది.

సూత్ర—ఓయి మందప్రజ్ఞుఁడా! సతీసంయుక్త నాటకము కాదా?

నటు—అవు నవును. కన్యాకుబ్జనగరాధీశ్వరుం డగు జయచంద్రుని తనయ సంయుక్తను పృథ్వీరాజు రాక్షసవిధిని వివాహమాడుట మొదలుగాఁగల కథ. కాని యీపృథ్వీరాజెట్టివాఁడు?

సూత్ర—ఈతఁడు హూణశకము పండ్రెండవ శతాబ్దములోని వాఁడు. హిందూ చక్రవర్తులలో ఢిల్లీని పరిపాలించిన కడపటి చక్రవర్తి యితఁడే.

నటు—ఈతని చరిత్రము మొదట నెవ్వరిచే వ్రాయఁబడినది?

సూత్ర—చాందభట్టను నాతని యాస్థాన మహాకవివరునిచే హిందీభాషయందు లక్ష శ్లోకముల గ్రంథముగ వ్రాయఁబడినది.

నటు—ఆహా! వ్యాసమహర్షి విరచితములగు భారతాదిగ్రంథములను గూడ మించినదే! ఐనను నీ గ్రంథమునకు వ్యాప్తి లేకుండుటకు కారణమేమో?

సూత్ర—మన పుస్తకభాండాగారములు కొందఱు మహమ్మదీయ ప్రభువులచే నాశనము చేయఁబడినప్పు డీగ్రంథముకూడఁ బోయియుండును; కాని మన యదృష్టముచే నొక ప్రతి మాత్ర

మిప్పటిమనయాంగిలేయ ప్రభుత్వమువారిచేఁ దమ దేశమునకుఁ గొనిపోఁబడి వారి పుస్తకభాండాగారములో భద్రముగా నుంపఁబడినది. దానిని బట్టి "టాడ్డు" ను నాంగిలేయ కవివరునిచే రచియింపఁబడిన రాజస్థానచరిత్రమునం దీమహామహుని చరిత్రము ప్రస్తావవశమున నక్కడక్కడ వ్రాయఁబడినది. ఆగ్రంథసాహ్యముచేతను మఱికొన్ని చరిత్రల సహాయమువలనను ధనాభిరామనాటకాది గ్రంథకర్తయగు బాలాంత్రపు వేంకటరాయ కవిచేతను, చాగంటి శేషయామాత్యునిచేతను దృశ్యప్రబంధముగా వ్రాయఁబడినది.

నటు.—ఆలాగా! ఆతఁడు మహాప్రతాపశాలిగా నుండనోపు.

సూత్ర.— సందేహమేమి? అశ్వమేధ మహాక్రతు వొనరించిన వీరాగ్రగణ్యుఁడు.

క. విలువంచుట లేదతనికిఁ
దలదాఁచుకొనంగ శత్రుతతి భీతిలుచున్
విలువంచి పోవునంతకుఁ;
దలమే పొగడంగఁ దత్ప్రతాపోన్నతులన్.

నటు.—బాగుగ నున్నది. ఆతని ప్రతాపసూచకమగు సింహరదావసరమును బ్రశంసించి మఱిపోవుదము.

సూత్ర.— గీ. భాసురంబగు నీశరద్వాసరముల
క్షితిపు లన్యోన్యమును విజిగీషు లగుచు
మించి నిజబాణవహ్నిమండించుకతనఁ
బృథ్వీరాజ ప్రతాపాగ్ని పెంపుమీఱు.

[నిష్క్రాన్తౌ]

కీర్తిరాశీ! వీరలోకైకతారకా! [illegible] విజయపాత్రం! [illegible]!

దుర్విదగ్ధా! ఏమిరా నీప్రగల్భములు? “పృథ్వీరాజ ప్రతాపాగ్ని పింఛ
మీఱు” నేమి ?

గీ. అస్మదీయ శరాసార కమడరి చేని
పృథ్వీరాజ ప్రతాప వహ్ని యననేల ?
ఎట్టి వీరప్రతాపాగ్ని యేని తుదక
మునను హూపజె చల్లారి పోవకున్నె ?

నటి—(ఆలించి) అదిగో! మా కనిష్ఠ భ్రాతృకుఁడు జయచంద్ర భూమిక
తోఁ గుపితుఁడై యిట్లే వచ్చుచున్నాఁడు.

సూత్ర—ఇఁక నిక్కడ మన మాలసింపరాదు. పోదము పద.

(అని నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్రస్తావన.

శ్రీరామచంద్ర.

సతీసంయుక్త.

ప్రథమాంకము.

ప్రథమరంగము—జయచంద్రుని సభాభవనము.

[పైని చెప్పిన రీతిగ జయచంద్రుఁడు ప్రవేశించును.]

ఓరోరీ! - దుర్లోకప్రచారకా! వృథా విజయపాత్రకా! నీచాత్మా! మూర్ఖవిదగ్ధా! ఏమిరా నీ ప్రగల్భములు! "పృథ్వీరాజ ప్రతాపాగ్ని పెంపుమీఱాడు" నేమి?

గీ. అస్మదీయశరాసారసమదరారె నేని
పృథ్వీరాజప్రతాపవర్షంబుఁ బొగడనేల?
ఎట్టివీర ప్రతాపాగ్ని కేమిని క్షితిన
మునను రూపఱీ చల్లారిపోవకున్న?

మ. రయమొప్పన్ దిశలెల్లనిండి జయశబ్దప్రత్యసంభృన్నాథుఁడై
బలయసంశోర్త్యకకాలమేఘుఁ డవనీశులన్ వైరితేజశ్శిఖిన్
వయిపారన్ నిజతీవ్రశస్త్రారశరసంపాతంబుచే నార్పఁగా
భయ మొక్కింతయు లేక యొంటొకశిఖిన్ రేబ్రస్తానమున్ సేయుదే?

మ. నరకీటాధము నొక్కనిన్ వలుకవ! కర్ణానంగ లేకెల్లు ని
ర్జరనాథుండునుబోలె బట్టువలె నేకరా! పారమున్ ముట్టఁగాఁ

గరమున్ సంస్తుతిఁ జేసి డస్సితివొ? యింకేకన్ మానుము వాచాట! యీ
కరవాలంబున నీదునాలుకకు వక్రత్వంబు మాన్పించెదన్.

ఉ. ఆతనిచేత మున్నటిమహాయుద్ధవేళ ననేకదానముల్
ప్రీతి మెలర్పఁగొన్న యవివేకులు గావున మీకపోలు నీ
రీతిఁ బ్రశంసపాఠములు పేర్లఁగఁ జీకుప జేవ మోపి, శా
ర్వాతతకీర్తి శోభితుల కౌర! రుచించునె వైరి సంస్తుతుల్?

ఉ. తేజము, పెంపు, సొంపు గల ధీనిధి సంచురు, ధాత్రికెల్ల రా
రాజు నటంచు గర్వపడ రాదుర నీకికఁ! బృథ్వీరాజ! ని
స్తేజము నిర్యశంబు నిరతిక్రమదుర్గతు లందునట్లుగా
నీజయచంద్రుఁ డాజి నిను నేర్చి కులాంతముఁ గాంచు నిర్మతీ!

[తెరలో]

హా! హా! అమంగళ మహంగ[redacted]!

(ఆలించి) ఏమిది! ఎవ్వ రాపలుకుచున్నది! వైరికులాంత మాయనిశే
కమంగళమాయెను గాఁబోలును. ఏమైనను నేను? ఇదియే నానిశ్చయము.
"ఉ. తేజము, పెంపు, సొంపు ఇం." (అను పద్యమునే మరలఁ జదువు
చున్నాఁడు.)

మంత్రి—(ప్రవేశించి) అమంగళ మహంగనా! మహారాజా! ఇది
యేమి? కోప మేపేంచుచున్నట్లు కనుచుంటిరి?

జయ—ఏమి? వైరికులాంత మనుమాట నీకమంగళ మాయెఁగా?

మంత్రి—రాజా! శాంతింపుము. 'ఈజయచంద్రుఁ డాజి నినునేర్చి
కులాంతముఁ గాంచు" అనుచో నక్షరములు వినంబడుచుండుటచే
నట్లంటిని.

జయ—(ఆలోచించి) ఇదియును నాకే ఘటిల్లినదా? కానిమ్ము. కా
నున్నది కాకమానదు. వింటివా? ఆదురాత్ముఁడు పృథ్వీరాజు
హాతకుఁడు,

ఉ. బట్టులఁ జెట్టి యెల్లయెడఁ బారము ముట్టఁగ నాత్మకీర్తనల్
గట్టిగ విన్కఁ జేసెడిని; క్షత్రియుఁ డైనయతండు పేరులన్
బెట్టుచు నేక్రియన్ ధరణి నెమ్మది నుండఁగ నేర్చు? వైరి నె
ప్పట్టున నైనఁ గాని తన పాదములన్ బడి మ్రొక్కుచుండఁగన్.

హయమేధంబు నాకన్నఁ గప్పి యవిలంఘ్యముగాఁ గొనసాగించు కొన్నట్టి మాత్రమున నితనికి దిగ్విజయము కలిగినదా? అయ్యో! ఎవ్వరు జూచిన నితుచ్ఛుని ప్రశంసయే. నాచెవులు చిల్లులుపడుచున్నవి. నేను దీనికి సహించి యూరకుండుట యెట్లు? ఇతనిపై ప్రతీకారము సలిపినగాని నా మనోదాహ మడఁగదు.

మంత్రి—రాజోత్తమా! అయ్యది క్షత్రియధర్మమే. కాలానుసరణముగ వైరనిర్యాతనంబు సేయుట యొప్పనుగాని యాత్రపడిన కార్యమగునా? ఉపాయాన్వేషణంబున నారాజును మనం మట్టుపెట్టవలెను. యుద్ధంబు నెఱపుట ప్రజానాశనంబునకు మూలంబు.

ఆ. క్షత్రియుం డైనవానికి శత్రుచేతి
యెసలఁ బ్రాణంబు జూచుట యొప్పఁగ బోదు;
కాని, తానసమునఁ జేయఁ దగిన పనుల
నిందఁ దలకెక్కఁ బగతు నానంద మొందు.

తనకు శత్రుజయేచ్ఛ కలిగెనేని,

ఆ. బహుగుణాని మిగుల బెరిగిన ... జూపక
పగగుమంచి; నేడు ఎరుగ గోయు
చందమునను రాజు శత్రుల నొత్తఁగ
వలయుఁ గ్రమముగాఁగ మొలపు శోధ.

జయ—అమాత్యశేఖరా! నీవు వచించినది రాజనీతిక్రమమే యగును. కాని యాగర్వాంధుని పృథ్వీరాజహతకుని గర్వనిక్షేపంబు సేయునందాఁక నామనం బుత్తలపడుచున్నయది.

ఉ. [illegible] మండలినె [illegible] కొకఁ డక్కట! యశ్వమేధముం
దేజమెలర్పఁ జేయునఁట? [illegible] ప్రతిక్రియ లేదె దీనికిఁ?

మంత్రి—(ఆలోచించి) లేకేమి?

ఓజ సమస్తభూమిపతు [illegible] లొప్పుగ దెత్తురు కాంచనంబు నీ
భూజను లెల్ల మెచ్చ నృప [illegible] పుంగవ! చేయుము రాజసూయముం.

జయ—మంత్రిపుంగవా! చక్కఁగా నాలోచించి చెప్పితివి. కాని రాజ లందఱును గానుకలను దెచ్చి యిచ్చిననే గాని యారాజసూయము నెఱవేఱదు గదా? అట్టివిషయమున వైరులు మనకుఁ గానుక లంపుదురా?

మంత్రి—పృథ్వీరాజును, ఆతని బావమఱదియగు చిత్తూరుమహారాజును దగు సమరసింహుఁడును దక్క తక్కినవారందఱు కానుక లర్పింతు రనియే నానమ్మకము.

జయ—వారికడనే గదా మనయాశయము లన్నియు భగ్నము లగుచున్నవి. వారిమూలముననే గదా నాగూఁడు సంపలి డెబ్బదివేల బంగారునాణెములు గల నిక్షేపము మనకు దక్కినది కాదు. దానివలననే యాపృథ్వీరాజమాతకుం డంతటిదానకర్ణుఁడని పేరు పొందినాఁడు. ఏమున్నది? కాకులను గొట్టి గద్దలకు వేయుట దాన మనఁగా! ఆహాహా! కాకులవంటి యాలోకులు పొగడుటకును నాతఁ డాహా యనుటకును సరిపోయినది. ఏమైన నేమి? మన కానీచులు పక్కలోని బల్లెములు.

సీ. యవనదేశాధీశు [illegible] నాప్తత లేకుండ
 నాకుండ నదుప్రైతై [illegible] ప్రబలినారు
నాకు మిత్రుండును [illegible] నాకుడిభుజ మగు
 గుజరాతిరాజును [illegible] గూల్చినారు.

వేగొన నెంచిన నిక్షేపములఁ జూడ
తెలియక నష్టము దెచ్చినాఁడు
అశ్వమేధహయంబు నట్టిట్టు ద్రిప్పి
పట్టిన నను మోస పెట్టినాఁడు
ఎన్నివిధములఁ జూచిన నిష్టసాధ
ములను వెఱఁగందఁజేసెడి వలను గలుగు
కొఱఁగఁబడ దయ్యె నేనెట్లు కినుకమెఱుఁగు
కార్య మొనరించి పగసేగి గెలుగువాఁడ.

[తెరలో]

క. బొమ్మలవలె నాడించెద
నిమ్మనుజాధములు లెక్క దమ రణాంగణమున్ ?
బిమ్మట నొందక నిలఁబడ
యమ్మరిపోయుదు నిన్ను నసిసినయంతన్ ?

జయ——(ఆలించి) బొమ్మలవలెనా ? (అని యాలోచించి) నిజముగనిప్పుడీ ఈదురాత్ముల నిరువురును రాజసూయసభామంటపద్వారమున బొమ్మలుగాఁ జేయించి యుంచెద. అందువలన మాకు సంభవమే కలుగును. (మంత్రినుద్దేశించి) మన ప్రతినాయకులెందు నున్నవారై యుందురు ? నా మిత్రులిప్పుడు ప్రారబ్ధముల ననుభవింతురు గద !

[అప్పుడు పూటన పురహరులు ప్రవేశించుచున్నారు.]

పుర——మిత్రమా ! నాకు మాత్ర మాయుక్తములు లెక్కయనుకొంటివా ? మన మెఱుఁగకుండ నశ్వమేధము నెటువేసుకొన్నంత మాత్రము లాభ మేమి ?

ఉ. ముప్పదిసంగరంబుల న మోఘబలంబున వాసినైన్యమున్
దిప్పలఁ బెట్టి పట్టి యొక తెన్నునఁ గొట్టినయట్టిదిట్ట నే

చెప్పులఁగప్పి దొంగవలె నీ నేఁడు హయాధ్వరముఁ బొనర్పఁగా
గొప్పయె? తమ్ముఁబాబలను నీ క్రొవ్వు వ్యపఁగించెద నం చెఱుంగఁడే?

పూట—రెండవపురహరుఁడవేకదా!

పుర—(హేళనముతో) మిత్రమా! ఆతఁ డశ్వమేధ మొనర్చినాఁ డఁట!

పూట—మాకు తెలియకుండఁగను. (కొంచెమునడచి) మిత్రుస్నేహి [illegible] ము రమ్ము. (అట్లుచేయుదురు.)

జయ—(సంతోషముతో లేచి) మిత్రరత్నములారా! రండు. ఈపీఠ ముల నలంకరింపుఁడు.

పూట
పుర } (అట్లు చేయుచున్నారు.)

జయ—ఏమి మీరు మాట్లాడుచున్నది?

పూట—మరేమున్నది? శత్రకుమారహస్తులను ముచ్చటించుకొను చుంటిమి.

పుర—వెట్టితో అశ్వమేధ మొనరించి మిగుల గర్వించియున్న యూపా దోత్తున కేశిని ప్రతిక్రియ చేయవలయునని యాలోచింప వచ్చితిమి.

పూట—అతనికడ సమరమునకంటె వేఱె యుపాయ మేమున్నది?

జయ—అంతటి యుక్తులు లేవు. వాని గర్వనిర్వాపనోపాయంబు వేఱె యాలోచించి యుంటిమి.

పూట—మఱి యేమి తలపెట్టితిర?

మంత్రి—సకలరాజవశీకరణమంత్రౌషధం బగు రాజసూయంబును తల పెట్టితిమి.

పుర—అట్లయిన నాముక్కడులు వచ్చెదరా?

ప్రథమాంకము.

జయ—రాకుండుటయే మేలు! ఆముష్కరుల నిరువురను ప్రతిమలుగా జేసి రాజసూయసభామంటపద్వారమున నుంచెదము.

పూట—అటులైన మంచిపరాభవమే జరుగును.

పుర—అవును. బాగుగనే యున్నది. [illegible] మొదలకు?

మంత్రి—(ఆలోచించి) రాజచంద్రా! నా కింకొక సంగతి గోచరమగు చున్నది. భూమింగల సమస్తరాజులును వచ్చియుండ కదియే మూలముగా నుండును. దానివలన నీ రాజసూయమును కడు సమాప్తము నొందును.

జయ—అదియేది?

మంత్రి—సంయుక్తాస్వయంవరము. దానిని తత్పూర్వదినమునందున నిశ్చయించి రాజసూయానంతరమున జరుగునట్లు వ్రాసి పంప వలయును.

పూట—బాగుగ యోచించినారు. ఈసారి సకల దేశరాజులును తప్పక విచ్చేయుదురు.

జయ—ఆ దురాత్ముల నిరువురి ప్రతిమలను చేయింపవలెను.

పూట—వాని ప్రతిమలవలన మా నియమమునకు లోపము కలుగును.

పుర—కలుగవలసినదే?

జయ—బాగుగ నున్నది. రాజసూయసభామంటపమును గూర్చియు, దానికి వలయుసామగ్రింగూర్చియు, మనము తగునట్లాలోచింపవలసి యున్నది. రండు పోదము.

(అని నిష్క్రమించుచున్నారు.)

ద్వితీయరంగము—ఉద్యానవనము.

[విషాదముతో సంయుక్త ప్రవేశించుచున్నది.]

అక్కటా! నామనోవ్యథ యేమి యెన్నఁటికైనఁ దొలఁగునా? నాజన్మము విషాదమహాశిఖిచే దహింపఁబడవలసినదియా? నాపలపుల పంటగ పృథ్వీరాజమహారాజు నింకొక్కసారి కన్నులారఁ జూడఁగలిగినంగదా నాకన్నులు సార్థకము నొందును.

గీ. కట్ట! యారాజచంద్రు నేఁ గాంచనేల?
కాంచినంతనె మదనుఁ డేఁచనేల?
ఎంచనేమాయె నాతండ్రి యెక్కించుచుండ
నూని హృదయేశుపైఁ బగఁ బూననేల?

క. తురగవరు లెదిరింపఁగ విభుఁ
డరుదెంచిననాఁటి మోహనాకృతి హృదయాం
బురుహమున నాఁటి తలఁపఁగ
విరాళిఁ గల్పించు నెద్ది వెరవిది గనుమన్.

చ. జనకుఁడు రాజసూయమును సమ్మతిఁ జేయునుగాక; మన్మనో
ఘన మగుపృథ్వీరాజవసుధాపరు రమ్మని వర్తమానమున్
బనుపఁడుగాక; యూరక నెపం బిడి నాసిఁ బరాభవింపఁగా
మునికొని, బొమ్మఁ జేసి సభ ముంగలఁ బెట్టఁగనేల యక్కటా!

క. అగణితవిక్రముఁ డగునా
జగతీధవు నెట్టులెట్టి చలము వహింపన్
దగునే తండ్రీ! నీ కిది
యగునె జయింపంగ విక్రమాఢ్యుని విభునిన్?

సార్వభౌముని విభునిగాఁ గోరితినన్న సుఖ మెక్కడిది?

గీ. సకలగుణపూర్ణు నారాజ । చంద్రు నాత్మ
వలచునాకుఁ గృశించుటె । ఫలముగాక
యతనిమాటన్న గిట్టని । యట్టివాని
పుత్త్రినై యున్న నా కింక । ముదము గలదె?

క. యాగములో ముగియక దు
ర్యోగంబగు మత్స్వయంవ । రోత్సవ మేలా
సాగింప నెంచె జనకుం;
డే గతి యిఁక నాకు? దైవ । మేమి చేయునో కో?

హా! తండ్రీ! నీకు కూఁతు రేమైన నేమి? స్వార్థపరుండవై యీ స్వయంవరమిషంబున నెల్లరాజుల రావించి కానుక లంది రాజసూయాధ్వరంబు నిర్విఘ్నంబుగఁ బరిసమాప్తి నొందించి దానివలనఁ గలుగుకీర్తి నాసించి తనయమీఁది ప్రేమానుబంధమును, దానిసౌఖ్యాసౌఖ్యములను గూడఁ దలంపవైతివి గదా! హా! జనకా! నిన్ను నే నేమనుదానను? నాకిష్టములేని యీ స్వయంవర మేల ప్రకటింపఁ బూనితివి? నాహృదయేశ్వరుండు రానినాఁడు నాకు రజ్జువిషాగ్నులలో నేదియో శరణ్యంబగుఁగాని యీ పాడువినోదములు నాకేల? హా! హృదయేశ్వరా! నాదుస్థితి నీకు నే నెట్లు విన్నవింపఁగలను?

గీ. నీదుశుభమూర్తిఁ గాంచిన । దాదిగాఁగ
జగము మఱపొంది తత్సంగ । సౌఖ్యగరిమ
సర్వదా మానసికపూజ । సలుపుచుంటి
కరుణఁ జూడుము నన్ను సా । క్షాత్కరించి.

అకటా! నే నిప్పు డేమిచేయుదును? స్వయంవరమా సమీపించుచున్నది. ఆస్వయంవరమునకు నాహృదయేశుండు రాఁడనుట నిశ్చయము. (యోచించి) హృదయనాథునకు సందేశ మంపుదునా? ఏమి యీ వెఱ్ఱి!

సీ. పగవానితనయనై పనిఁబూని యేమని,
సందేశ మంపుదు? సార్వభౌముఁ
డేమని యెంచునో? యెల్లిద మాడునో?
యిదియేమియని యాస డించునేమొ?
అదియైన నే నెట్లు బ్రతుకుదు? నటుగాక,
యింకగత్యంతర మేమి గలదు
ఎట్లును పనుపుట యే లెస్సకార్యంబు;
సుగుణుఁ డాతఁడు కృపఁ జూడకున్న?
జూచి యేమిచేయు సుభటవర్గంబుతోఁ
దరలి వచ్చి నన్ను దయదలిర్ప
దుఃఖసాగరమునఁ దుంగకుండఁగ నెట్ల
నుగ్రహించి తాఁ బరిగ్రహించు?

ఇప్పట్టున సందేశహారునిగా నెవ్వనిఁ బంపుదును? ఇంతవఱకు నెంతో గుట్టుగనున్న నాహృదయస్థితి యీసారి నాచెలికత్తియ యగుమణిమంజరికిఁ దెలుపక తప్పదు. ఆమెసహాయము లేకున్న నేనీఘనకార్యము నొంటరిగా నిర్వర్తింపఁగలనా? నే నేమని యామెతోఁ దెలుపుదును? (అని ఆలోచించుచున్నది.)

[మణిమంజరి ప్రవేశించుచున్నది.]

మణి — ఎక్కడను నన్నొంటరిగ విడియుండని నాచెలి సంయుక్త నేఁ డొక్కడను గాన్పింపదేమి చెపుమా! దేహపరిశ్రమాగారముం జూచితి. అందైన నేను లేకుండఁ బ్రవేశించునది కాదు. లోని సౌధంబులును, వివిధవిహారస్థలంబులును గాంచితి. ఎందును గానరాదు. ఈమె యేమోగాని స్వయంవరమన్న మాట విన్న దిమొదలు సంతోషముతో నుండుటకుమాఱు పెన్నిధిఁగోలు పోయిన చందమున తోఁచనిగతి తిరుగుచున్నది. అదియాదిగాఁ

చెలులతో సరిగా మాటాడదు. పిలువఁబిలువఁ బదిమాటల కొకసారి యుత్తర మిచ్చుచుండును. మునుపటివలె వ్యాయామ రంగమునకుఁగాని, కేళీసరోవరములకుఁగాని, వినోదవిహారము లకుఁగాని యంతగాఁ జొరవమెయి రాక యున్నది. విధివిరామ ములేక విద్యాప్రసంగమున నుండు నీమహిళావతంసము అసక్త చేయుచుఁ దత్ప్రసంగమున్నఁ గంటగించుకొనుచున్నది. ఈమె యింతటిమార్పు నొందుటకుఁ గారణమేమై యుండునని, నేను పలుమారు యోచించుచుంటిని. కాని నా కంతగా తృప్తికర మగు హేతు వేమియును కాన్పింపలేదు. కాని జనకునకు పగతుఁ డైన ఢిల్లీనరనాథుని ప్రసంగము వచ్చినప్పుడు మాత్రము విని విననియట్లు నటించుచు లేనికోపముం దెచ్చుకొని "నాయన గారు కోపగింతురు. ఈప్రసంగమేల" అని చెలులను జంకిన మాటలతోఁ గసరుపట్టున నామెముఖనయన వదనాదిభావచేష్టా గతులవలన "నీమె యాతని వలచియున్నదా?" అనుసంశయ మప్పుడప్పుడు పొందుచున్న దానను. నేనే తప్పుదలంచుచుం టినో? ఏమో తెలియఁగఁజాలను? ఆమె బహుగంభీరురాలు. సముద్రములోనైన నెఱుఁగవచ్చును గాని యామెహృదయమును నెఱుంగుట యసాధ్యము. ఇంతకును నీమె యిప్పుడెచ్చట నున్నదో తెలియక నాచిత్తము తత్తరించుచున్నది. నన్ను నీమె చాలతప్పనైపడి. (రెండడుగులు నడచిచూచి) (సంయోగముఁగాంచి) ఇదిగో! నాచెలి సంయుక్త! ఏచిత్రరేఖను వ్రాయుచునుండి యున్నది. (సవికారముగా) ఈమె సోమరితనము ఆలోచించుచున్నట్లున్నది. సమీపించి కనుగొందునుగాక. (సమీపించి) చెలీ! వాగాలస్త్రీ నీవిటు నొంటరిగా వచ్చితివేల?

సంయు—(మోమెత్తిచూచి) సఖీ మనోజ్ఞదేవియా? మంజులయు

లేదు. నేటి యుదయమునుండియు నాహృదయము కలఁతపా
ఱిన ట్లుండి యిటకు వచ్చిన కొంత శాంతించు నేమో యని
యట్లు కావించితిని.

మణి—చెలులను వీడి యేమివినోద మనుభవింప వచ్చితివి ?

సంయు—వినోదము కాదు. విచారము ననుము.

మణి—అదియేమి ? నేఁడో రేపో నీతండ్రి మహావైభవముతో
స్వయంవరోత్సవము సేయ నెంచియుండ విచార మేల ?

సంయు—అదియే విచారము.

మణి—అది యెట్టిది ?

సంయు—సర్వసమ్మతము కాకపోవుటచేత.

మణి—కాకపోవు టెట్లు ? ఎవ్వరి కిష్టము లేదు ? ఈస్వయంవరమున
కిష్టములేనివారు కొందఱున్నారా ? సర్వజనోత్సవకర మైనది
గదా ?

సంయు—ఎవ్వరికో యన నేల ? నాకే.

మణి—ఇది మఱియు వింతగ నున్నదే. నీ కిష్టముగాకుండుట కేమికార
ణము ? చెప్పవా ?

సంయు—చెప్పిన నిప్పుడు తీర్చువా రెవ్వరు ? (విచారముతో)

చ. ఒడలు కృశించి దుఃఖముల నొందుటయే ఫల మౌనటంచు నో
పడఁతి ! స్వయంవరం బనెడు పల్కున కర్థము నే గ్రహించితిన్

(అని కన్నుల నీళ్ళు నించుచున్నది.)

మణి—విడువకు మమ్మ ! యశ్రువుల విశ్రుతమంగళకార్యసంగతిన్
దొడిఁబడియున్న చిత్తమును తోయ్యలి ! నెమ్మదినందఁ జేయుమా !

ఉ. ఇంతిరో ! యింత బేలుఁదన మేటికె ? నేను పరాయినట్లు, నా
చెంతను దాఁప నేల ? వగ నెంచక చెప్పుము కార్యపక్కినా

వంతయు సంశయించెదవు ; ప్రాణములైన నొసంగ సిద్ధమౌ నీ
స్వాంతములోనికోర్కె ; యికఁ గడు ! చెలికాఁడవు దిక్త ప్రశ్నిచే ?

సఖీ ! చెప్పవా ?

సంయు—సఖీ ! ఏమని చెప్పుదును ?

చ. చెలిమిని నీవు నన్నుమిగుల మెచ్చుక యుండఁగఁగాను ; చెప్పినచో
గల్పతలు వృద్ధినొందుటయె ; కాని ప్రియా బాలకయుంతలేదు ; నా
చ్చెలులకుఁ దల్లిదండ్రులకుఁ జిత్తము పొంగఁగ నీయు మాపైఁ బ్రే
కులచెవి కెక్కనేమిటికి ? [illegible] ప్రాణము [illegible]

మణి—(తనలో) ఔరా ! ఈమె మా రాకుమారీ చనువలన యీ నా రహస్యము
తప్పివచ్చినప్పుడు ప్రాణములైన విడుచునంతటి మనోనిశ్చయము
రాలు. ఎటులైన నీమె యభీష్టసిద్ధి గావించుట నాకు కర్తవ్యము.
కడగండ్లను లోనుగానున్న వచ్చును. తెలిసికొనవలయునుగాని.
(ప్రకాశముగా) చెలీ ! ఇది యేమిమాటలు ? నీయభీష్టము
తెలుపుము. ప్రాణసమానసగు నాసలహా గావలసిన సహాయము
ముం గొనుము. నా ప్రాణములనైన నొసంగి నీకోర్కె దీర్చె
దను. నీప్రాణముగాఁ జూచుకొనుచున్న నాయెడల రహస్యము
దాఁపఁదగునా ?

సంయు—మణిమంజరీ ! చెప్పుటకును చెప్పకుండుటకును నాకు ధైర్యము
చాలకున్నది.

చ. తెలియఁదలంతువేని, సఖి ! దీనత మాన్పఁగ నెంతువేని, యి
మ్ములఁ బొదరింటిలోన్నఁ జెలి ! పుట్టముగాసెన నున్న చిత్రమున్
గలికి ! రహస్యవృత్తి నిటు గైకొనిరమ్ము ; సమస్తసంగతుల్
తెలియును, పిమ్మటన్ వలయు ! తెన్నునఁ జేయుదుగాని సర్వముం

మణి—(లేచి వెళ్ళి చిత్రము తెచ్చి గైకొనెనందీస భయమునభినయించుచు)

చ. జనకుఁడు విన్న హానియగు చానరో! శత్రుని చిత్రరూప మే
యనువున వచ్చె? నేరయిన నారసినన్ సభ కెక్కు; నంతనే
చనదు; నృపాలుఁ డీకొలఁది సంగతి కొండగఁ జేసి మమ్ములన్
జెనకు; నిదేమి యెవ్వరిటు చేర్చిరి గిట్టనివారు? కోమలీ!

సంయు—

ఉ. చెప్పితిఁగాదె ముందుగనె చెల్వరో? చెప్పినయంతలోనె విన్నా
కొప్పనిదాన నౌదు నని యున్, దలిదండ్రులయాగ్రహంబుచే
నొప్పమి గాంచఁగల్గు ననియున్; దగునే యిటు చెల్మికత్తెవై
గుప్పున నామదిం గలుగు గుట్టు నెఱింగి పరాభవింపఁగన్?

ఓసి! ఓసి! మణిమంజరి! నీవు తొల్త నేమంటివో జ్ఞప్తికిఁ దెచ్చుకొని మఱి మాటాడుము. ఏటికీ వెడఁగుభయము?

మణి—(తనలో) దీనివలన పృథ్వీరాజు నీమె వలచినట్టులు స్థిరపడినది. సరియె. నాయోపినసహాయ మిప్పట్టున నీమెకు చేయక తప్పదు. (ప్రకాశముగ) నీ కిందేమికలదు? నామాట విని యిది ప్రకాశముగాకుండ నణఁచి వేయుము.

సంయు—(కోపముతో)

క. మాటలు కోటలు దాఁటును
పాటవమా సున్న, వేఱె పనిచెప్పఁచు నా
కోటమిఁ గల్పించెద వే
బోటిరో! యింకఁ జాలుఁ దడవఁ బోకుము దీనిన్.

(అని చిత్రపటము లాగుచున్నది.)

మణి—(గట్టిగ పట్టుకొని) చెలీ! కోపింపకుము. నీ పృథ్వీరాజును వలచియుంటివని దీనివలననే గ్రహించియుంటిని. ఇది అతిసాహసము సుమా! ఈతఁడు (అర్ధోక్తిమంచె)

సంయు—సీ. ప్రాణ మొసంగెదనంచును బాలమాండి
యగణితపంగఁ జూచె దే మంద నిన్ను?
నీమనసాయముఁ జూప మా మనసుగాక
చిత్రగతుఁగూర్చి మాటాడఁ జెల్లదింక.

మ.శి—నేనేమియు ననుట లేదే? [illegible] నీమనోహరుఁ డైనయొకల
నట్టిసుమసంధానమునకు నేఁ [illegible] గునా? నిహ్యదయ
మాంతనియం [illegible] దృష్టముగా చిక్కుకొని యున్నది [illegible]
నుట్టకై యిట్లు [illegible] గాలి వేయు [illegible] నాటుక్కి
మతము. ఇందునుగురించి నీ వావంతయును [illegible]
ము. ప్రాణసఖులమైన మాకు [illegible] రహస్యము [illegible] దాఁ
చుట? కానిమ్ము చెలీ! నీ చిత్రపటము [illegible] ?

సంయు—హాయ మేధ్యునకు ముందు మా [illegible] జన్మ [illegible]
గమును విడిపించుకొన నా [illegible] ?

మ.శి—అప్పు [illegible]

సంయు—[illegible] ముసయుబ్రాన [illegible] రాముడ [illegible]
నేగుచున్న [illegible] మూర్తి [illegible]

మణి—చే నాసాధనుకు [illegible] పూల [illegible]
అనుమాట వినఁబడగా నే సాధనలమునను [illegible]
మున్నది. నేను వచ్చునప్పటికి [illegible]
సగము చేయుచుండె నేను [illegible] నీమనోహ
రుని [illegible] కారమునుగూర్చి ముచ్చటించి [illegible] ?

సంయు—చెలీ! అంతటినుండి,

ఉ. చూచినయంత నామనము [illegible] రసమూర్తి [illegible]
లేచి యెటేగునో యనుచు లీలఁ గనుంగన మూసి [illegible]
జూచుచుఁ గ్రమ్మరి బయలఁ జూచుచు నిక్కపురూపు; [illegible]
దోఁచిననిన్ను గాంచి త్రిప దోఁచిన [illegible] .

అట్టి మోహనాకారంబు భావించి యేకతంబ భీక్షయించి యప్పుడ
డీవినోద మనుభవించుటకై రహస్యముగా దాఁచి యుంచితిని.

ఉ. నీరజగంధి! యేమియని ? నీకు వచింతు, తదీయమోహనా
కారము నామచిత్తఫల ? కంబున నాటిననాఁటగోలె, న
మ్మారుఁడు, కైరవాప్తుఁడును ? మాధవ ప్రుడున్ బవనుండు, హారి
వారముఁ జేరి వేగమునఁ ? బ్రీత్యహమున్ ననుఁ బెట్టువారలు

క. హృదయము వెలిగా నెఱులకు
విదితము సేయంగఁ గార్య ? విధి యెట్లానో
యిదయేల ? యనుచు నోరిచి
మది చిక్కంబట్టితిని సు ? మా! యిందాఁక౯.

అయ్యది ప్రాణసమానవౌట నీకుం జెప్పక తప్పనిదయ్యె.

మణి——సఖీ! చింతింపకుము.

సంయు——నాతండ్రి చేయుకార్యముల కేను చింతింపకుండు టెట్లు?

సీ. అతనిమాటన్న దు ? రాగ్రహంబున నుండి,
పడుతండ్రి కిది తెల్పు ? వార లెవరు?
తెలిపి యాతనితోడఁ ? జెలిమిచేయఁగఁ దండ్రి,
భావంబు మఱలించు ? వార లెవరు?
మఱలించి నామనో ? హరునకుఁ దండ్రికిఁ
బరమమైత్రిని గూర్చు ? వార లెవరు?
కూర్చి నాకుఁబ్రియుంబుఁ ? గూర్ప నాథునిదెచ్చి,
పరిణయంబును సేయు ? వార లెవరు?
పటి యడియాస లివి? సిగ్గు ? చేటు గాక
చాలు మణిమంజరీ! వెట్టి ? యేల నీకు
ప్రబలవిరహాగ్నిఁ బడి చావ ? వ్రాసియున్న
నలినభవుచేతి కడ్డంబు ? గలుగునటవె?

మణి—అందునకు ప్రతిక్రియ మనసు చేయఁగలము.
సంయు—ఎట్లు?
మణి—శ్రీకృష్ణునకు రుక్మిణి యెట్లో అట్లు.
సంయు—అంతటియదృష్ట మీరాజన్మమునకా?
మణి—మహారాజతనయవు నీకేమి? అట్లు చింతింపకుము.
సంయు—సందేశమున కెవ్వరు తగినవారు? అచ్చటికి పోవుట యెట్లు? మనోహరుం డెప్పుడు విచ్చేయును? ఇవి యన్నియు వట్టియుడి యాసలు.
మణి—

మ. సకియా! స్ఫురదియ మందనేల? విభునిన్ సందేశముల్ బంపి తె
ప్పక త్రోద్దెచ్చెద దీని కింతపరితా పం బాదఁగాఁబోకు గే
పకిడర్ దేశికదేవశర్మకిది గు ప్తప్రక్రియల్ చెప్పి మా
మకప్రజ్ఞావశుఁ జేసి యాతనినె యా మార్గంబునన్ బాపెదన్.

సంయు—గీ. సంద్రమునఁ గొట్టుకొనిపోవు జనమునకును
దారుశకలంబు దొరకిన తీరుగాఁగ
నమితచింతాప్రవాహ వేగమునఁ బడిన
నాకు బాసటయైతివి పుణ్యంబునఁ గిటు.

మణి—సేవాధర్మముగదా! ఇంతగా పొగడ నేల? అనంతఁ... దలఁచియుం బాలోచింతము పద. ఈచిత్రఫలకమునుమాత్రము గొంటిలీల భద్రముగఁ గాపాడుము. (అని నిష్క్రమించుచున్నారు.)

తృతీయరంగము—ఉద్యానవనము.

[పృథ్వీరాజును, చాందభట్టును ప్రవేశించుచున్నారు]

చాంద—మహీమండలాఖండలా! ఏలినవారివిజయచారిత్రము "పృథ్వీరాజవిజయము" అనుపేర నాచే నిప్పటికప్పుడు విరచింపఁబడు

చుండెనుగదా! అందలి ఢిల్లీవిజయంబును, కలంజరుసంగ్రామ
బును, నాగార్జునిక్షేపహరణంబును, గుజరాతి గ[illegible]భంజనం
బును, ఆఫ్గనువిదారణంబును, లాహోరుసంగరంబును మొద
లుగాఁ గలఘట్టంబుల దేవర చిత్తగించి యున్నారు. మొన్నటి
యశ్వమేధయాగార్థమై కన్యాకుబ్జమునఁ గైకొన్నవిజయముం
గూర్చి వివరముగ వ్రాసి పరిసమాప్తి నొందించితిని. అది
తాము కొంతవఱకు మాత్రమే వినియున్నారు. తరువాత
వృత్తాంతమును చదువుటకు సెలవొసంగెదరా?

పృథ్వీ—కవిశిఖామణీ! అట్లే చేయుము.

చాంద—(చదువుట నభినయించి) సార్వభౌమా! ఆలకింపుము.

మ. హయమేధాధ్వరసూచిఁ గైకొనిన కన్యాకుబ్జపీఠాగ్రపుణ్
జయచంద్రుం గెరలించి రాష్ట్రముఁ గొనన్ [illegible] యింతచో
హయహేషల్, గజబృంహితముల్, సుభటసింహారావముల్, వృష్టిరా
జ్జయభేరీరవముల్ పగిల్చె సరిరాజశ్రోత్రరంధ్రంబులన్.

పృథ్వీ—భట్టరాయ! ఇది మిక్కిలి ప్రశంసనీయముగాని నిజముగాఁ
జూచి వ్రాసితివా?

చాంద—రాజదేవా! ఇది [illegible] యుక్తి [illegible]
[illegible] కథ [illegible]
[illegible] చేయుచున్న [illegible]
నాఁ జూచియే వ్రాసితి.

పృథ్వీ—(తనలో) ఇతఁడెల్ల విషయంబులను [illegible] వ్రాసితి,
[illegible] సామాన్యపౌరుషము [illegible]
గూర్చి యేమైన వ్రాసియుండునా? (ప్రకాశముగా) [illegible]
రోమణీ! అదినంబున కన్యాకుబ్జనగరోద్యానంబునుండి బలం
బులతోఁ బురప్రవేశంబు చేయునప్పటిభాగముం జదువుము!

పాంచ—(పత్రముల౦ దిప్పుచు నాభాగము౦ దీసి) ప్రభుప్రవరా! చిత్తగింపుము. "అప్పుడా రాజకంఠీరవుండు,

సీ. ఆహవవిషయమున ర్యాలోచనాయత్తుఁ,
డై ముద్దుగుల్కు నెమ్మోముతోడ
ప్రమదావనాయాత పరిమళమారుతాం,
కురాంబులను దాల్చు కురులతోడ
తత్త్వచింతనస్వభావ [illegible],
[illegible] చక్కని నీడ [illegible]
[illegible] ఘనముననూ మనో
[illegible] తగునోయూ [illegible]
[illegible] మాటఁ [illegible]
[illegible] భాగ్య
[illegible] జీవులఁ బట్ట
[illegible] జనమును గాఁ.

[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible],

ఉ. ఈతఁడె [illegible] ప్రపన్నులు
ఈతఁడె [illegible] ధన్యుఁ
ఈతఁడె సాధువులు [illegible] మహాప్రభుతు
ఈతఁడె పృథ్వీరాజనామ [illegible]."

నృపుడు—(ఆనందముతో) కవిశిఖామణీ! బాగున్నది బాగున్నది! నీవు గానముచేసిన కవిగాంచుము గదా! ఆహా! ఏమి [illegible] స్వభావమునుదెలిపె సామర్థ్యము!

ఉ. ఆ లలనాశిరోమణి న । వాంబుజలోచన వాలుచూపులం
జీలిచి నా హృదబ్జమునఁ । జేరి నివాసము చేయుచుండియుఁ
గ్రాలుచు నెల్లవేళలను । గన్నులఁ గట్టినయట్లు లుండు ; నా
పోలికమాయయో ? మరుని । ఘాటుకమో ? తెలియంగలేనదే

ఆ రమణీమణిని మరలం గాంచు భాగ్యము నాకు కలుగలేదు.

సీ. కలుగునా యెప్పుడైనఁ । గలకంఠి పలుకులు
వీనులవిందుగా । వినఁగ నాకు ?
కలుగునా యెప్పుడైనఁ । గఠినపీనస్తనిఁ,
గౌఁగిలించెడిభాగ్య । గరిమ నాకు ?
కలుగునా యెప్పుడైనఁ । నలపల్లవాధర,
యధరామృతంబును । నాన నాకు ?
కలుగునా యెప్పుడైనఁ । ఘనసారగంధితోఁ,
గలయికల్ గాంచెడి । ఘనత నాకు ?

కలుగునా యెప్పుడైనను । గాని నాకు
సౌధతలములఁ, గేళికా । సరసులందు,
నుపవనంబులఁ, జంద్రికాం । త్రోపలములఁ
జెలువతోఁ గూడి విహరించు । చెలువ మరయ ?

చాంద — మహీపాలచూడామణీ ! త్రిలోకసుందరుండవగు నీకొఱకే విధిచే నాసుందరీమణి సృజియింపఁబడె నని తలంచెదను. ఆ సౌందర్యలక్ష్మి పుట్టుకచే రత్నాకరముఁ బోలి పొంగుచున్నవాఁ డెవ్వఁడో ?

పృథ్వి — ఆజగన్మోహనాంగి నాకు గర్భశత్రుండగు జయచంద్రుని నోముపంట యని తెలిసినది. వృథాభిమాని యగునతండు నన్నల్లునిగాఁ జేసికొన నంగీకరింపఁడుగదా !

చాంద—అట్లైన క్షత్రియోచితంబగు రాక్షసవివాహంబుసం జేకొన వలయుంగాంబోలు ?

పృథ్వీ—ఆమెయభీష్టమెఱుంగక యట్లొనరించుట రాక్షస కృత్యము గదా !

చాంద—దేవా ! అప్పటి యామెచూపులు రాగయుక్తంబులై వలపుం దెలుపుచుండుటయేగాక కొన్ని సాత్త్విక భావంబులను జూపట్టినవి.

పృథ్వీ—(స్మృతి నభినయించి) ఔనౌను.

గీ. ఓరచూపులచేఁ జూచు ॥ చున్నదైన
చెలువచూపు నాచూపుఁగో ॥ జెలిమిఁ జేసె
గాలిచే ముంగురు లొకింత ॥ కదలు చున్న
నువిద నెమ్మోము చెమరించు ॥ చుండె నిజము.

అయిన నంతమాత్రమున సంతుష్టి నొందలేకున్నాను.

చాంద—దేవర సంకల్పసిద్ధులు. తమతలంపు వ్యర్థము గాఁగూడదు.

పృథ్వీ—ఆమెను నేనెట్లు చేకొనంగలను ?

చాంద—దేవరకుం బరిపూర్ణానుగ్రహ ముండిన నేని శత్రుపుత్రికయైనను చేకొనకుండు టెట్లు ?

పృథ్వీ—ఆమెహృదయము నాకెవ్వ రెఱింగింతురు ?

చాంద—ఆలతాంగికిం బ్రాణసమానులగు చెలికత్తెలును, వారి కాంతరంగికులు నుండకపోరు.

[దేవశర్మ ప్రవేశించుచున్నాఁడు.]

దేవ—

ఉ. వలచినసుందరాంగుని వి ॥ వాహము సేయుట కెంతొ దల్లిదం
డ్రులనుమతింతు రన్నను స ॥ రోజముఖుల్ సెయపంగలేరు ; కే.

నలను విరాకరించుతటి ? పాపము! నాకు - కేమిమిక్కు ? క
న్యలకు స్వయంవరం బనెడి గౌరవము స్వేచ్ఛ పలుకక్కి చూడఁగ,
ఇప్పట్టున నా నెత్తిపయి నుంచఁబడిన కార్యభారము నేనెట్లు నిర్వర్తింపఁగల
నోగదా! పృథ్వీరాజసార్వభౌముఁడీ యుద్యానవనంబున నున్నట్లువిని
యున్నాను. అచ్చటికిం బోయి సందర్శించెదను. (కొంచెము ముందునకు
నడచి) అహో! ఆతఁడు నిద్రించుచో మాటలాడుచుండు సార్వభౌమ
లక్షణంబులఁ బొడగను నామనోహరుఁడగు పృథ్వీరాజు కావలయును.

సీ. [illegible] సత్వసత్వస్ఫూర్తి,
[illegible] యుగమువాఁడు
[illegible] సత్వసాహసక్తి,
[illegible] త్రిముల వాఁడు
[illegible] రాజసుగ్రా,
[illegible] బుహుఁడు
[illegible] ప్రభాభాసు,
[illegible] హరిబువాఁడు
[illegible]
[illegible]
[illegible]
[illegible] సంశయంబు ?

అహో!

క. [illegible]
[illegible] విధి దా
[illegible]
[illegible] లేకంబెనిఁక.

అని సమీపమునకుం బోవుచున్నాఁడు.)

పృథ్వీ—(లేచి) భూసురాగ్రణీ! నమస్కారములు.

దేవ—కల్యాణమస్తు!

పృథ్వీ—

క. ఏ దేశములం జూచితి?
యే దేశమునుండి రాక? కే యే దేశమువా?
రే దేశము పోయెదరో?
మీదేశం బెద్ది? భూసురేంద్ర! [illegible]

దేవ—స్వామీ! నాయది కన్యా[illegible] నేను [illegible]
భూపాలుని కుమారి [illegible] విద్యా[illegible]
ఆ క్షేమ[illegible] బయలు[illegible]దితిని.

పృథ్వీ—ఆ [illegible]

దేవ—[illegible]

పృథ్వీ—[illegible]

దేవ—[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible] ముంపజేసి [illegible]
ఖంబున [illegible]
యుంటివై [illegible]యుము.

పృథ్వీ—భూదేవ[illegible]! చెప్పుము! చెప్పుము!

దేవ—సార్వభౌమా ! ఇవి మఱియొకని నోటినుండి వచ్చు నామె వాక్యములే. "హృదయేశ్వరా !

సీ. నిఖిలపృథ్వీరాజ నివహంబులో పల
నీ పేరు ముందుగా నిలుచుకతన
గుణిగూడి సకల సద్గుణములు నీకడ
వసియించె నని వినం బడుటకతన
విశ్వమోహనరూప విభవంబు నీయందె
ప్రత్యక్షముగఁ గనం బడుటకతన
అనుపమానోరు దయాశాలి నీవంచు
నలనాఁటి నీచూపె తెలుపుకతన
అనఘ ! నీయందె నాచిత్త మనవరతముఁ
దవిలి యున్నది గావునఁ దావకీన
చరణదాస్యం బొసంగుము సార్వభౌమ !
అరిజయోద్దామ ! భవ్యగుణాభిరామ !

చ. అవమతి నాదుతండ్రి ఖలుఁడై మదభీష్టము వీటఁబుచ్చి శాత్రవుఁడని నిన్ను దూఱి, నయధర్మముఁబోనిడి రాజసూయమఖ
సవనము పేరు చెప్పి, ననుఁ జయ్యన నెవ్వనికే నొసంగఁగాఁ
దవిలి యనేక యత్నములఁ దా నొనరించెడి నేమిచెప్పుదున్?

చ. అనయము మన్మథుండు హృదయంబు పగల్చుచు నుండ, నంతకంటెను జనకుం డొనర్చునవి నీతి భరింపఁగ రాని దాచు నెమ్మనము దహింపఁ బ్రాణముల మైవిడకుండఁగఁ బట్టియుంటి నో
య్యన; నవినీ వెఱుఁగాటఁ బ్రియ మారఁగవచ్చి యనుగ్రహింపవే!

శా. నాఁడున్నాఁటికి నీవియోగహతి నాం దన్ లేనినాకున్ క్షణం
బేఁడైతోఁచె దయామతిం గనక నా క్షేమం బు పేక్షామతిన్

ఏడంబూచెద వేమొ నన్ను? సకలో స్త్రీభారసంవాహన
క్రీడ వహించిన కొక్కొకోమలిని రక్షింపంగ భారం బగునో ?

సీ. నరపాలచంద్రమ ! దరహాసచంద్రిక,
వెలయించి నా మొఱ వినక యున్న
భూపాలకుంజర ! నాపాలిపై నపై
గమనంబు సాగించి కలియ కున్న
రాజమార్తాండ! నన్ రక్షింపఁ దలఁచి సు
రాప్రతాపంబుఁ జూప కున్న
అవనీతలేశ ! నన్నర్ధాంగిగాఁ గొని
కరుణాకటాక్షంబు నెరప కున్న
గడియలె యుగంబులుగ నుండఁ గడుపఁజాలఁ
దడవు సేయక రమ్మికఁ దాళఁజాల
అతిదయాశీల ! ధైర్యలతాలవాల !
రమ్యగుణసాంద్ర ! శ్రీపృథ్వీరాజచంద్ర !"

ఇది యామెసందేశము. ఇంతే కాక,

చ. అరయఁగ రూపవైభవసమంచితచారువిలాససంపదన్
హరి వనజాతగేహినికి, నాహరికిన్ సరసీజపాణియున్
సరి యగునట్లు నీవు జయచంద్రునిపుత్రికి నీవు నామనో
హరతరశాటియున్, దగుదు రయ్య ! సరోజముఖీమనోభవా !

అబలయగునామె ననుగ్రహించి నీయార్తావనబిరుదంబు నిలుపుకొనుము. ఉదాసీనుండవై జాగు చేసితివో నామె ప్రాణంబులతో నిలువ నేరదు సుమీ !

సీ. తలిదండ్రులే శత్రువులఁ బోలియుండఁ బూ
బోఁడికి నిముసంబె యేఁడుగాద ?

ప్రేమదావనంబె ఘోరవనంబుగా నుండ
మగువకు గడియయే యుగముగాదె?
అతనుండె మారుతుం డెగసుచుండఁగాఁ గన్య
కిక యామమె మహాయుగంబు గాదె?
ప్రాణేశ్వరుండె యుదాసీనుండై యుండఁగ
లలనకు దినము కల్పంబు గాదె?
అనవరతవిప్రయోగదావానలమున
నణఁగునబలకు జగమెల్లఁ దృణముగాదె?
త్వరపడు మటంచు నేఁ గోరవలెనె? నీకు
మదికె విదితం బగుఁగదయ్యా! సదయహృదయ!

పృథ్వి—ధరణీసురవర్యా!

చ. ఎఱుఁగుదు నాసరోరుహదళేక్షణ నన్ను ననుగ్రహించెనా
చెఱుఁగుదు నాతలోదరి సమిద్ధమనోహరరూపరాశియుం
జెఱుఁగుదుఁ గాన్యకుబ్జధరణీశుని కేను విరోధినంచు నా
వనితనుమధ్య నాకొనను పాయముఁగూర్చి నెఱుఁగుదునే సుమీ

వేనుచు,

సీ. భువనమోహన మగుచుఁ బొలుపొందు నాసతి
యలనాటిరూపంబుఁ దలఁచి తలఁచి
భావనాబలమునఁ బరగుసుందరిపోల్కె
నెమ్మదిలోపల నిలిపి నిలిపి
అతనువియోగతాపాతిరేకంబున
నిలువరింపఁగ లేక సలఁగి సలఁగి
పలువిధంబులగు నుపాయంబు లూహించి
సుదతిఁ దెచ్చుకొనంగఁ జూచి చూచి

వెరపు చెడి మాఱుపలింటికి గొఱకియ నయ్యు
గుట్టు చెడఁగొట్టుకొనకుండ నెట్టు లుఱుకఁ
గాని, నిక్కంబుగా నిం డ్రహాసలమున
నెఱులుచున్నాఁడసుమ్ము! భూసురవరేణ్యా!

చ. ధరణిసురాన్వయాంబుధిసుధాకర! మాటలు వేయు [illegible]
శరసరసీజలోచన నుపాయముచే యుపాయనంబుగా
నరసుఁడనేని నాకు జయచంద్రుఁ [illegible]!; నిక్క [illegible]
యురమున మత్ప్రతాపశిఖిఁ దూల్చి, [illegible].

దేవ—సార్వభౌమా! అది యెట్లు జరుగఁగలదు? [illegible]
టకే యాతఁడు రాజసూయము [illegible].

చాంద—రాజు లందఱకును పత్త్రికలు పంపెనా?

దేవ—ఈసార్వభౌమసమరసింహు లిరువురక్క [illegible].

పృథ్వి—(సగర్వముగాఁ [illegible])

చాంద—జయచంద్రుని కార్యము [illegible]
గదా! ఇది యెట్లు?

దేవ—జయచంద్రుఁడు పూర్వవైరము [illegible]
యేకాక యవమానకరంబుగా [illegible]
సభాద్వారంబుల నుంచి తనకార్యము సంపూర్ణముగా [illegible]
సాగించుకొనఁ దలంచినాఁడు.

పృథ్వి—ఏమేమీ!

గీ. ఔరా! పోఁగాల మాసన్న మైనయప్పు
డకటవినాశకాలంపుబుద్ధు లెట్లు [illegible]
చెట్టు చెడుకాలమునఁ గాచె పుట్టు [illegible]
వెఱ్ఱితల లనుమాటలు [illegible]

దేవ—ఇది యంతయు భవద్వంచనార్థమే యైనను మా సంయుక్తకు
ప్రాణసంకట మైనది.

పృథ్వీ—(సక్రోధముగా) వంచనయేమి!

శా. ఈదుష్టాత్మునికేమిచేసిన నొకిం । తేని గావలం బుంచునే
భూదారాన్వయసంభవుం డయిన ని । ష్పక్షపాతిగ వర్తించునే!
స్వాదూర్తుల్ పనిలేక చూపెద నిదే । సంగ్రామరంగ ప్రక్రి
ప్రోద్దీప్తోగ్రమకీయఖడ్గబలని । ర్ద్యోతోన్నతిన్ సాహసీ.

సీ. రోదసీకుహరవి । ఘట్టనభేరిని,
స్వానముల్ మంగళ । ధ్వనులుగాఁగ
యుద్ధాభియాచ్ఛుభ । సన్నద్ధతాలాపంబు,
వందిమాగధసంస్త । వంబుగాఁగ
శత్రునిర్వాపణ । చణసహాయాగత,
సామంతతతి బంధు । జనముగాఁగ
అనలకణోద్వమ । ద్ఘనరథసంజయబాణ,
సంచయంబులు ప్రాణ । సంచుగాఁగ

దేశమెల్ల నెఱుఁగ నుఁ । దీర్ణగతిని
కదన మొనరించి జయరమా । కన్యతోడఁ
గన్యఁ గైకొందు నప్పుడా । ఖలుఁడు తాను
చేయునది యేమొ నీవె । చూ । చెదవుగాక.

భూసురాగ్రణీ! నాహృదయేశ్వరి యగుసంయుక్తతో నిట్లనుము.

సీ. ఆనాఁటి నీమోహ । నాకృతి దృఢముగా,
నాహృదయంబున నాటె । ననుము!
ననుఁగూర్చి నీవలె । నిన్నుఁగూర్చి నేనును,
దుంటవిల్తుని కోడి । యుంటి ననుము!

వనిత! నీసుదేశే । వార్తలాజ్ఞలుగాఁగ,
శిరసావహించితి । మాన్యవ ననుము!
అతివ! నీకయి చతు । రంగబలంబులు,
నడిఁ గూర్చుకొని తెగ్గి । సత్తు ననుము!
తడప్రతే దింక వచ్చుట । తప్పదనుము!
చెనఁగఁగుతుర లక్ష్యాజు । చేయు ననుము!
గసుసుపిరివిల్లుకడగండ్లు । గనె ననుము!
ఉవిద! ముమ్మారికని నమ్మి । యుండు ననుము!

[తెరలో వైతాళికులు]

ప్ర. అనుకూలవృత్తిమిరాఁబగ । త్రైపథ బ్రాహ్మణమూఁ జూపి తీర్చెద
వ్వాకో? యని మొంచకూడబహు । యోజనములఁ బయనంబు సేసెవా
దికఁ దమిఁజంపుచుండెను ప్రి । తివిధి గాంలల నానుమంగ నా
తుక కుసలార నేగె నల । ......యుజుమెత్తుకమ రాగయుష్మ....

త్రి—సాయంకాలమైనది. ఇఁక సగటుసనము ....ము. ...... సేంద్రా! దయచేయుము.

(అని, యందఱు నిష్క్రమించుచున్నారు.)

శ్రీరామచంద్ర.

సతీసంయుక్త.

ద్వితీయాంకము.

ప్రథమరంగము—కన్యాకుబ్జనగరవీధి.

[ఒక బ్రాహ్మణుడు ప్రవేశించుచున్నాడు.]

అబ్బబ్బ! నే నెట్టివేళను బయలుదేరితినో గాని యన్నియుఁ [illegible] సంప్రాప్తము లగుచున్నవి. ఈవీధులవెంట నీ సందడేమి? ఈయశ్వ లేమి? ఈయాందోళనము లేమి? ఈయేనుగు లేమి? ఈజన మేమి? ఈసంకుల మార్గమునుండి యీరాపిడిలోఁబడి చావకుండఁ దప్పించు కొని వచ్చునరికి నాతాతలు దిగి వచ్చుచున్నారు. పట్టణ మేమూల జూచినను నిసుకవోసిన రాలకుండ జనము లెక్కలేక నడుచుచున్నారు. ఇట్టియిరుకటములోనైన చచ్చుచు వచ్చుచుండుటకు నాకగ్రము గాలిన గాని వీండ్రపుట్టి యేమి మునిఁగినది? ఈజయచంద్రుని కూఁతు స్వయంవరమైతే మాకేమియొలికినది? నాలుగు దినముల క్రిందట రాజసూయమునకు వచ్చి నిలిచియున్న సమస్త దేశరాజులును, వ వారి పరివారములును నీదినము స్వయంవర మగుటచే మఱింత విడిసి నారు. నాయాశయేగాని యిట్టి యుత్సవసమయమున బయలుచంద్రి మాకు దర్శనమిచ్చునా? నాతో బయలు వెడలిన మాసోమశర్మ యేమూల వీధిలోఁ దప్పిపోయినాఁడు. వాని నే నెక్కడ కలిసకొఁగలను? అయ్యో!

మే మాపల్లెలోఁ బడి మ్లేచ్ఛులు పెట్టు దుష్కర్మలకు లోఁబడి చావ వలసినదే గాని యీజయచంద్రమహారాజుగారు సమయమున మాకు సహాయము చేయునన్నమాట కల్ల. జనపదము వారిచే నెన్నుకొనఁబడి నేనును మాసోమశర్మయు తగుదుమన్నా యని యిట కరుదెంచితిమి గాని యిందుండి తిరిగి పోవుటకు మా యాయువు కడముట్టును. జాము న్నర ప్రొద్దెక్కి పల్లపువీధిని బయలుదేరిన నీ రాజవీధికి వచ్చునరికి మూఁడు యామములు దాటినది. ఇఁక నాలుగైదు గడియల ప్రొద్దు కంటె నెక్కువ లేదు. ఇక్కడినుండి ముందునకు పోవుటకుఁ గాని వెనుకకు పోవుటకు గాని సావకాశము లేకయున్నది. ఎల్లెడల జనసం కుల మంతగా లేని యీపక్కవీధిం బడితిని. ఇప్పుడు నేనేమిచేయుదును? అయ్యయ్యో! ఇఁక మాపల్లెలకు మ్లేచ్ఛదుష్కృత దవానలమే గతి గాఁబోలును! దేశ మిట్టి యల్లకల్లోలములో మునిగియున్న సమయ మునఁ బరిజనసౌఖ్యమును పాటింపక యిట్టి వినోదములలో మునిఁగి తేలుచుండు రాజులున్న నేమి? పోయిన నేమి? (పాదములు గుంజుచు నడచి) ఇదుగో! మాసోమశర్మ లాగున్నాఁడు! నాభాగ్యము పండినది. ఇఁక మే మిరువురమును గల్సి యన్యోన్య సహాయమున నీకల్లోలమును దాఁటి పోవుదుము.

[సోమశర్మ ప్రవేశించుచున్నాఁడు.]

సోమ—ఓహో! మిత్రుఁడా! రామశర్మా! ప్రాణములతో నున్నావా?

రామ—ఏమో?

సోమ—నీకు కనఁబడుట లేదా?

రామ—అబ్బ! ప్రాణము విసిగియున్నది. ఇప్పటి పరిహాసము లేల యాడెదవు? ఈ రాజుల నగరిదాఁకఁ బయలుదేఱి యిచ్చటకు వచ్చునరికి మా పెద్దలు దిగివచ్చినారు.

సోమ—అబ్బబ్బ! ఆరాటము లేనివారెవరు! అలసినట్లు!

రామ—మీరందఱు నిట్టి వినోదములకే గాని కిట్టి గ్రీష్మపని వచ్చేనదికొక్కరును గానరారు. ఇట్టి యనామకపురుషులవలననే దేశమింతటి దుస్థితిచికి వచ్చినది.

సోమ—ఇట్టిగా మాట్లాడకుము. సమీపముననే రాజభటులున్నారు.

రామ—ఊం! ఉన్ననేమి? ప్రాణము విసుగుచున్నది. ఛీ! ఛీ! నేను పుట్టి బుద్ధియెఱిగి యింతకష్ట మెప్పుడు ననుభవింపలేదు. ఇప్పటికిని రాజదర్శనము లభించినదికాదు. ఇంక కాదు.

సోమ—ఇంక మనగతి యేమి?

రామ—కట్టుగట్టుకొని గంగలో దిగుదము.

సోమ—అంతేనా? ఇంక గత్యంతరము లేదా?

రామ—మఱేమున్నది?

సోమ—నాకొకటి తోచుచున్నది. ఇంత శ్రమపడినవారము మఱి కొంత శ్రమను సహించి ఢిల్లీకి పోయినయెడల పృథ్వీరాజునైనా మెప్పుబెట్టుకొనవచ్చును. అతడు జయచంద్రునకు విరోధియగుట నీయుత్సవములకు రాలేదని విన్నాను.

రామ—ఆయనమాత్రము తీరికగా నుండు ననుకొంటివా? ఆతడు ఇలాంటి వినోదములతో రాకపోయినా నేడో రేపో మరియొక సన్నాహముతో వచ్చునని వినియున్నాను.

సోమ—అదియేమి? యెత్తి వచ్చుచున్నాడా యేమి?

రామ—గట్టిగా అఱవకుము. మనని త్రిం గొట్టుదురు.

సోమ—మెల్లిగా సంగతి కొంచెము చెపుము!

రామ—ఇటురా! జయచంద్రునికూతురు సంయుక్త వాని వలచియున్నదట! అతడీమెను మోహించి యున్నాడట! ఇది పరమరహస్యము. ఆతడు వచ్చి యీరాజుల కాశాభంగము గలిగించి యీజయచంద్రుని కంటిలో దుమ్ముగొట్టి తనపని నెఱ

వేచ్చికొని పోఁగలఁడు. ఆపనికి మాత్రము తీఱుబడి యునుకొ
న్నావా నాయనా!

హాస — ఏది యేలాగైనా మనకర్మముగాలినది. అన్యోన్యకలహములతోను వట్టి యాడంబరములతోను నేప్పుచున్న మహోన్మత్తులగు నీరాజులనోటిలో మన్నుఁగొట్టి, (యిటునటుచూచి) యెవరు లేరుగదా యిక్కడ! ఆమ్లేచ్ఛరాజే దేశము నాక్రమించుకొంటాఁడు.

రామ — స్వయంవరోత్సవ మేమిటో వీరేమిటో గాని మనమొగము చూపునా రెవ్వ రిక్కడ? పోదము పద. మనగతి యేలాగు నుండినన్నాలాగగును. (అని నిష్క్రమించుచున్నారు.)

ద్వితీయరంగము — స్వయంవరమంటపము.

[అనలవర్ముఁడు, పురహరుఁడు, పుష్పగంధుఁడు, సాకేతుఁడు మొదలగు రాజులు ప్రవేశించుచున్నారు.]

పుష్ప — మిత్రులారా! ఢిల్లీవిత్తూగు రాజు లీస్వయంవరమున కేల రాలేదు?

పుర — జయచంద్రుడు వారలకు లేఖల సంపక పోవుటచేత.

సాకే —

శా. కన్యాసంవరణంబు సేఁటి కిటు వీఁక కం జాటుగాఁ బాచె నీ
కన్యాకుబ్జపురాధినాథుఁ డఖిల క్ష్మాపాలురన్ బిల్వకే
మాన్యంబౌనె తదీయయుక్తి? బుధులీకమ్మాద్దికన్ ప్రశంసింతురే?
కన్యారత్నముచిత్తవృత్తి కిది వ్యక్తంబె ల్లు గా కుండెడిన్!

ఇది యేటి స్వయంవరము? ఎవనికో యీయఁదలఁచి యీతఁ డిట్టిపని చేసియుండవోపును.

పుష్ప—అట్లనరాదు. ఆ గర్భశత్రుప్రులైన వారిని బిలువకపోవుట లోపముకాదు. ఏమందురేని ?

క. కన్నియ మోహభ్రాంతిని
  గన్నెఱుఁగక శత్రువరునిఁ గ్రాంక్ష యొనర్పన్
  జిన్నతనం బగుఁ దన కని
  యెన్నిక నీపని నతండు హితమతిఁ జేసెన్.

పుర—(గర్వముతో) అయ్యా ! రూపజిత మన్మథుండగు నీపురహరుం డిందుండఁగా నేల వాదము లాడెదరు ?

క. కన్నియమనమును దానిని
  గన్నయ్యమనంబుఁ గొన్న ఘనుఁ డిపు డిటకున్
  సన్నాహముతో వచ్చెను
  గ్రిన్నన వాదంబు లేల కావింపంగాన్ ?

సాకే—ఆతఁడెవరు ?

[తెరలో]

"పృథ్వీరాజు. పృథ్వీరాజు."

సాకే—చక్రవర్తి విచ్చేసెనా ?

పుర—లేదు. లేదు.

అన—ఆతఁ డెట్లు వచ్చును ?

[మరల తెరలో]

(తె)సార్వభౌములైన పృథ్వీరాజుగారు విచ్చేయుచున్నారు ! ఎల్లరును వినయ మర్యాదలతో బహూకరింపవలయును.

అంద—(ఆలకించుచున్నారు.)

పుర—(అనలవరునితో) మిత్రమా ! జయచంద్రుని కమ్మ నాపెనా?

అన—(అపవారించి) మనతో నొకరీతిని జెప్పి తా నొకతీరునఁ జేయునా ?

జయ—(ప్రవేశించి సగర్వముగా) రాజన్యవరులారా !

సీ. చక్రవర్తులు వీరె । సార్వభౌములు వీరె
యరుగుదెంచిరి స్వయం । వరమునకును
రాజసింహులు వీరె । రాజరాజులు వీరె
యరుగుదెంచిరి స్వయం । వరమునకును
జనపాలకులు వీరె । జగతీధవులు వీరె
యరుగుదెంచిరి స్వయం । వరమునకును
లోకేశ్వరులు వీరె । లోకపావనులు వీరె
యరుగుదెంచిరి స్వయం । వరమునకును
పృథ్వీరాజులు వీరె సా । క్షితినీరాజు
నరుగుదెంచిరి యీ స్వయం । వరమునకును
ఢిల్లీ రాజుతో సహ । కల్లు గాదు
అరుగుదెంచిరి యీ స్వయం । వరమునకును.

[అప్పుడు భటులు ఒక విగ్రహమును తెచ్చి సభచివర నిలుపుచున్నారు.]

జయ—(సమీపించి)

క. వీరే పృథ్వీరాజులు
గారవమునఁ దగినరీతి । గా మర్యాదల్
కోరి యిటులు చేయు టొప్పునె ?
ఛీరం ! డిపు డీతని కొరఁగి । రాపతె మనసుకా.

[మఱియొక విగ్రహము నట్లె తెచ్చి ద్వారపాలకుగా నుంచుచున్నారు.]

జయ— క. వీరెసుఁడీ సమరసింహాను
మహారాజులు ! భావసంబంధగు । లగుసురయ ఢిల్లీ
శ్రీరాజుగారి ! కీయన
వారియటులనె ; చేసి తీర । వలె మర్యాదల్.

అందఱు—(నివ్వెఱతోఁ జూచుచున్నారు.)

జయ—(చేతులుజోడించి) ఓహెూ! ఢిల్లీసార్వభౌములు కాంబోలు ను! మాలేఖ చేరకుండఁగనే మాయందలి యపూర్వకరుణచే భావుకద్వితీయులై వచ్చి మ మ్మానందింపఁ జేయుచున్నారు గదా! క్షేమమా! దయచేయుఁడు!

పుర—(అనవలరునితో) వినుచున్నావా! మనయాలోచనరీతి వీరిపురకు నీజయచంద్రుడు మంచిపరాభవమే చేసినాఁడు.

అనల—క్షత్రియుఁడైన వాని కింతకంటెఁ దలఁగొట్టవలయునా?

పుష్ప—ఈతనిచర్య విపరీతముగా నున్నదే!

పుర—విపరీతమున కేమున్నది? పదుగురికిం దెలియునట్లుగఁ దనశత్రువులకు మంచిపరాభవమే చేసినాఁడు!

సాకే—(తనలో) ఏమి? ఈరాజు వట్టియవ్యక్తునివలెఁ గాన్పించుచున్నాఁడు! ఈతాతిబొమ్మలతో నపహాస్యము లాడుచున్నాఁడేమి? వీనిజోలి మనకేల?

పుర—(తనలో) నాహృదయము సంయుక్తనుగూర్చి తొందరపడుచున్నది.

జయ—

చ. ఇఁక సభ పూర్తియైనది మ దీప్సితసిద్ధియుఁ గల్గె ఢిల్లీపా
లకు లరుదెంచి యుండిరి; వి లంబనమేల? స్వయంవరోత్సవో
త్సుకత నృపాలశేఖరులు చూచుచు నుండిరి కన్యకామణిన్
సకియలు దోడితేవలయుఁ జయ్యన మంటపసీమఁ జేరఁగన్.

మంత్రివరా! కుమారీమణిని సాలంకృతనుగా నిటకు రప్పింపుము!

మంత్రి—చిత్తము. (అని నిష్క్రమించుచున్నాఁడు.)

[అప్పుడు మణిమంజరీసంయుక్తలును మంత్రియు ప్రవేశించుచున్నారు.]

సంయు—తండ్రీ! నమస్కారములు.

జయ—అనుకూలవర ప్రాప్తిరస్తు.

ఉ. మామక భాగ్యరాశి! సుకుమారి! మదీయతపఃఫలమా! నా
వే! మురిపెంపుబిడ్డ! కను మిం . . . పాలకుమా . . . ;
నీమది కింపుఁ బెంచు నొక నిన్ వరియించుమనం . . .
గోమలపుష్పదామమును గూరిచి మత్కరముల . . .

(అని పుష్పమాలనిచ్చి) కుమారీ! ఈ రాకుమారు . . . నీ . . .
జరి యన్వయనామధేయంబులెరుఁగ దెలుపఁగోరెదను. . . .
మహాత్మా!

పుర—మహాత్మా! ఏమి యీప్రయోగము ?

సీ. కలువలఁ జిమ్ము చక్కని చుక్కనమ్మ మాపు
చూపట్టుహృదయంబు చెప్పఁగాఁడె
నునుమించుమించు చిక్కనిచక్కనుకాంతి
కనువారికన్నులఁ గప్పు మమ్ము
సంపఁగిపూలవాసనల గమ్మనుమేను
సభ్యుల నామోద సన్నిధిఁ దేల్చు
చెలువొందు గిలుకుముద్దులు చిలుకనుపల్కు
వినువారివీనుల విందుసేయు
గీ. అనుఁగుఁజెలి మూఁపుపంచగా హస్త మునిచి,
వేల్పుకుచ్చెలకొమ్మ యై కేలుబట్టి
యతను సామ్రాజ్యలక్ష్మియో యనఁగ నిప్పు
కనులపండువసేయు నీ కన్నె మిన్న.

పుష్ప—

సీ. కన్నె లేఁడుల నెన్నఁ గలుగు వారి పునాపు
కలువపూఁదోరణంబులను గట్టి
క్రొమ్మెరుంగుమించు నెమ్మేను సభ యెల్ల
వెలుఁది బంగారుపూఁతలను బూయు

నన్నుల వలపించు నందంబు సభ్యులఁ
జిత్రరూపములుగాఁ జేసి నిలుప
వనంబు నిరసించు వదనచంద్రప్రభ
కొలువున వెన్నెలల్ గులుకుచుండ

గీ. నొడలు దాల్చినశృంగార మోయనంగఁ
గొలువుఁ గనుఁగొని సిగ్గునఁ దలను వంచి
ముద్దుఁ జెక్కులఁ దాఁచికొని మ్రొక్కి నిలిచె
నీమె యెవ్వని వరియించి యేలుకొనునొ ?

సంయు—(తనలో) అకటా ! ఏమి యీనాటి దౌర్భాగ్యము ! నామనోహరా కారునకు లేఖనంప నుంకించుటయె గాక యింతని యాకృతిప్రతిమం జేసి నిర్భాగ్యాలింబున నిలిపి చూడుమనుచు సంతసమలరఁ జేయుచున్నాఁడు ! అయ్యో ! తండ్రీ ! నాకు నీవు యపస్వయనామధేయంబులందుఁ బాసక్తి యేమి ? నాహృదయనాథుని నామనోహరాకారుని యెడ నింత యెగ్గులు చేయుచుంటివి ? ఛీ ! ఇది యేటి స్వయంవరము ?

ఉ. ఎంచఁగరాని ప్రేమ జని యీవినదాదిగ మున్నుమున్నుగాఁ
బెంచినవారె యింత తలఁ పెట్టిరి క్రోధముగానె యక్కటా !
వంచనఁ బూని నావలపు పంటకు నింతలు చేయఁ జూచుటల్
కంచెయె చేను మేయఁగఁ దలంచిన దిక్కిఁక వేఱె కల్గునే ?

నేనిపు డేమి చేయుదును ? నా ప్రాణేశ్వరుని ప్రతిబింబమగు నా విగ్రహమునే వరించి పుష్పమాలికలచే నలంకరించెదను. ఇది స్వయంవరము గదా !

మణి—(తనలో) నా చెలిహృదయము నెఱిఁగియున్న నే నీముక్కిడి రాజలోకము నేమని వర్ణింపను ? అయిన జయచంద్రుఁడు నన్నుఁ

క్షల్లింపవలయునుగదా! ఒక్కసారి యేకరవు పెట్టెదను. పిమ్మట నీమె తనచిత్తవృత్తి వెంబడి నేగునుగాక.

(ప్రకాశముగా) సఖీ! సంయుక్తా!

తరలవృత్తము.

గుణసముచితమూర్తిక యీతఁడు కోసలేంద్రుఁడు చూడవే!
రణవిభీకరతేజు మంధర రాజచంద్రునిఁ గాంచితే!
త్రిణయనప్రతిమానశూరుని ధీరు మాగధుఁ గంటివే!
మణిసమంచితభూషణాంగుని మాళవేశ్వరుఁ గాంచితే!

సంయు—(అపవారించి) సఖీ! నన్నేటికి కలయించెదవు?

మణి—ఉ. ఈతనిఁ గాంచితే! చెలి! సబుద్ధగుణాకరు నిందిరాసఖీ
జాతిసమానరూపసుభ సంగతు నుత్కలరాజపుత్త్రునిన్
ఘాతిశరప్రయోగరిపు సంహరశక్తినియుక్తి వైరిధా
త్రీతలనాథులన్ దనను దిన్ గణియింపనిధీరు ధీరునిన్.

సంయు—(అపవారించి) చాలు! నీయభివర్ణనము.

మణి— క. కనుమిదె! పూటన పురిపతి
ననలవరుని నమరకేళిగ కాంకితహస్తున్
వనజాతనేత్రి! రెండవ
మనసిజుఁ జెనఁ డగును రూప మహోన్నతులన్.

సఖీ! ఈకుత్ప్రతిమాకారముతో నున్నవాఁడు చిత్తగింపుము మహారాజగు వను రసింపుడు.

చ. నలువదిమూఁడుయుద్ధముల సన్యక రాక్రమపూర్తిగ యుఁడై
యిలఁగలరాజులన్ గెలిచి యెంతయు నున్నతిఁ గన్నవాఁడు; కో
మలి! యలఘిల్లిపాలకుని మన్ననగాంచుచు నాప్తబంధువై
వెలసినవాఁడు; శౌర్యఖని; విస్తృతకీర్తి; విభూషణుండిలన్!

చెలి! ఇటుచూడుము.

చ. వితతదయాస్వరూపుఁ డరవిందదళాయతచారునేత్రుఁ డూ
ర్జితుఁడు నయప్రచారుఁడు రుచిస్ఫుటకాయుఁడు వైరిభీషణో
ద్ధతపటుచాపధార్యుఁడు స్మితాస్యుఁడు మోహనమూర్తి పృథ్వీర
జతివిభుఁ డాఢ్యుఁ డక్షత్రప్రతిముఁ డై యొగను పట్టెడివాఁడు కోమలీ!

సంయు—(సంతోషవిషాదములం దోఁగి తనలో) ఆహా! నామోహనాకారు నిట్టియవస్థయందు జూచుచుంటిని! నాతండ్రి యెంతకట్టడి యయ్యెను? మనోవాక్కాయముల నీతని వరియించి యీగతి నే నెట్లు చూచుచు నూరకుండఁ గలుగుదును? కానిమ్ము ఎట్టిరూపున నున్న నేమి? ఎట్లున్న నేమి? ఈతఁడే నామనోహరుఁడు. ఈవిగ్రహరూపధరుం డగునాపతికంఠమున నేఁ బుష్పదామమును వైచెదను. (సమీపించి తండ్రివంకఁ దిరిగి) తండ్రీ! నీవు నాయిచ్చవచ్చినవారిని గదా వరియింపుమంటివి! నేను నీమాటనే చెల్లించుదానను. ఈవిగ్రహరూపచక్రవర్తియే నామనోహరుఁడు. దైవమా! మాకుశుభము లొసంగుము. (అని పుష్పమాల నావిగ్రహము కంఠమున వైవఁ బోవుచున్నది.)

జయ—వలదు! వలదు! ఏమి చేయఁబోవుచున్నావు! ఆఁతఁడు నావిరోధి యగుట నీ వెఱుఁగవా! ఆ యతినీచునికంఠమున నాపుష్పదామమును వైచి యపవిత్రము చేయకుము. (అని వడివడిగ సమీపించి చేయిపట్టుకొని) బిడ్డా! తెలియక యిట్లు చేసిననేమాయె! ఈపుష్పదామమును దీసి ఉత్తమక్షత్రియవంశసంభూతులైన యీభూమిపాలురలో నొక్కని వరియించి వానికంఠము నలంకరింపుము.

సంయు—తండ్రీ! నేను తెలియక చేసినదికాదు. నే నితనినే భర్తగా నెన్నుకొని యిట్లు చేసితిని.

జయ—ఏమి! తెలిసినట్లే చేసితివా?

ఉ. కావరమేటికింత? పలుకం గాకి! విరోధి-విగ్రహయౌ కామునినాదరా
 శ్రీవిధిఁ దాల్చి చూచుటకుఁ [illegible] నొల్లుదు మున్ను [illegible]
 భావము నిల్పి పూనగముఁ వైచుట పోలునె? [illegible] యీ
 భూవిభులందు నొక్కరుని [illegible] వరియించి [illegible].

సంయు—తండ్రి! నన్నేల దూషించెదవు? నేను [illegible]
 పలేదే? ఇంతకాల [illegible] [illegible] [illegible].
 నామనోహరాకార [illegible] [illegible] [illegible].

జయ—ఛీ! ఛీ! దుష్టురాలా! [illegible]
 త్మునా వరియించుట?

ఉ. ఓసి దురాత్మురాల! [illegible] నాపలుకు [illegible]
 కాసి! మదీయ శాత్రవుని [illegible] పూసమాల [illegible]
 ఛీ! సుత నెట్టులయ్యెదవు! [illegible]
 గ్రాసిని మ్రించి తల్పలము [illegible].

సంయు—జనకా! నాపై నేలయాగ్రహించెదవు? నీప్రమోదము
 నాప్రమోదముగాదా! నాప్రమోదము నీదిగాదా! నామాట
 చెల్లింపక యిందఱిలో నన్నేల యవమానించెదవు? మనోవా
 క్కాయకర్మముల ముమ్మాటికిని నేను రాజచంద్రునే వరియించి
 తిని. ఏల యన్యథా తలంచెదవు? సతుల కంతకంటె దోషము
 కలదా? సమస్తము నెఱిగియు నన్నేల హింసించెదవు?
 సావిత్రీచరిత్రమును నీవు వినలేదా?

జయ—ఛీ! ఛీ! దురాత్మురాలా? [illegible] వచ్చి పిల్లను వెక్కిరించినట్లు
 నాకు నీదేమో ధర్మోపన్యాసములు మొదలుపెట్టితివి? నేను
 చెప్పునట్లు చేసెదవా? లేదా? లేని యెడల ననుభవించెదవుసుమా!

సంయు—తండ్రీ! స్వయంవరశబ్దమున కర్థమేమి? అది కర్తచేయున
లంపే యున్న స్వయంవరమని యేల ప్రకటించితివి?

జయ—ఏమి! యీయర్థము లన్నియు ననర్థములే. నాచెప్పినట్లు
చేయుదువా? లేదా? మనస్సు త్రిప్పికొని మరి చెప్పుము.

సంయు—నాయనా! నన్ను మన్నింపుము. నాశిరచ్ఛేదము గావించినను
నేను నామనమును త్రిప్పుదాననుకాను. అది నావశమా
నాకు ముమ్మాటికిని పృథ్వీరాజవరుఁడే భర్త: అతఁడే దైవము
అతఁడె నాకు గతి.

జయ—(కోపముతో మెడపట్టి గెంటుచు)

మ. పలుగాకీ! యిఁకను లేటికే చలమునా కెపై? నామనశ్శత్రుండె నీ
వలపుం దైవమటే! మగండటయిసీ! వ్వాకుద్రివ్వఁగా రానిమ్మా
టల నన్నొంచుచు నున్న నీరసన నం కెట్టెట్టి యీ కత్తితో
బలిమిం జీల్చి శిరంబుఁ గూల్చెద నిదే కసాపాత్మురాలా! వెసన్

(అని కత్తితో నఱుకఁబోవుచున్నాఁడు.)

మంత్రి—(అడ్డమువచ్చి) రాజచంద్రా! నోరెఱుంగని యీబాలికపై
నింతకోపమేల? కోపము పాపమునకు మూలముగదా! శాంతి
వహింపుము. కార్యములన్నియుఁ గ్రమముగఁ జక్కఁబడగలవు.

జయ—మణిమంజరీ! యీపాపాత్మురాలిని నాయెదుటనుండి తీసికొని
పొమ్ము. గెంటివేయుము.

(మణిమంజరీసంయుక్తలు నిష్క్రమించుచున్నారు.)

సాకే—పురహితా! సిగర్వము తీఱినదా?

పుర—తొందరపడకుము.

పుష్ప—స్వయంవరమహోత్సవము బాగుగానున్నది.

అనల—ఏమి! తానొకటిఁ దలఁచిన దైవమొకటి తలఁచెను!

ద్వితీయాంకము.

[తెరలోఁ గలకలము.]

అందఱు—(ఆలించుచున్నారు.)

భటుడు—(ప్రవేశించి) మహారాజా! పృథ్వీవర! కావుము. కావుము. మహాప్రభూ! ఢిల్లీచక్రవర్తి తన సేనలతో వచ్చి మనపురము చుట్టును ముట్టడివైచినాఁడు.

జయ—ఏమేమీ! పృథ్వీరాజహతకుఁడే! ఏమి [illegible] సాహసము! వింటివా? పురిహారా! అనలదత్తా! [illegible] మనము మట్టుపెట్టవలయును. రాజకుమారులారా! నన్ను మన్నింపుఁడు. మనము మరలఁ గలసికొందము.

సాకే—(తనలో) మీరందఱును బ్రతికి బయటఁబడినప్పుడు.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

రంగము—పురపరిసరము.

[జయచంద్రునియాస్థానకవియగు కావ్యభట్టును [illegible] ప్రవేశించుచున్నారు.]

కావ్య—(పైవంకఁజూచి) ఆహాహా! ఎక్కడఁజూచినను పృథ్వీరాజు సేన పెచ్చుపెరిఁగి మహోత్సాహముతోఁ బనిసేయుచున్నది. కోట మూఁడుద్వారములను ముట్టడించి, [illegible] యు, తుపాకులు గాల్చియు, [illegible] విరోధసేనలు [illegible] విధానంబు [illegible] గాన [illegible] టపేవ. ఈజయచంద్రు [illegible] నెట్టి మీఁద వైచుకొన్నాఁడు. [illegible] యిన మానెఁగాని పృథ్వీరాజ [illegible] నే? చేసేఁతఁ [illegible] తప్పునా!

శిష్యు—అయ్యా! మనసేనానాయకుఁడగు కహాంగకంఠీరవుని పరాక్రమ
నైపుణ్యముం జూడుఁడు.

ఉ. మారినుసంగినట్లు రిపు ⸗ మండలిపైఁ గడి తీవ్రబాణవి
ద్ధోరుశరీరులన్ విగత ⸗ ఘోరుశిరస్కులఁ జేసి దారుణా
కారతఁ జేర్చెహస్తులను ⸗ కాలునిపోలిక వైరివీరసం
హారము సేయుచుండె సభి ⸗ యాంత్రిభయంకర ఘనప్రతాపుఁడై.

కావ్య—(చూచి) మేలు సేనాని! మేలు! అదిగో! అవచ్చుచున్న పృథ్వీ
రాజు దళపతి జయంబుఁగొనును.

శిష్యు—ఆవంకఁ జక్రవర్తి సేనలు మనకోటగుమ్మముకడ్డ విజృంభించు
చున్నవి. వారిం దనసేనతో మనప్రకంపనుం డెదుర్కొని పోరా
డుచున్నాఁడు.

కావ్య—(పరికించి చేతులు విదుర్చుకొనుచు) ఏమి యీయశుభ
సూచకము!

ఉ. కూలెఁ బ్రకంపనుం డకట ⸗ కూలె హహా! గ్రహించెఁ గోటగుమ్మముం
గాలము దప్పె నేమి యనఁ ⸗ గాఁదగు? శత్రుబలంబు లల్లదే!
వైలమ నాల్గుదిక్కులను ⸗ వచ్చి యెదిర్చెడివారు లేక యా
భీలతఁ గోటఁ జొచ్చె నరి ⸗ వీరుల నోర్చుట దుర్భరం బిఁకన్.

శిష్యు—ఔరా! అంత కంతకుఁ బోరు ఘోర మగుచున్నది. అయ్యా!

ఉ. ఈదెసఁ జూడుఁడీ! మదము ⸗ నేపున నల్లదె! యాతతాయి, ఢి
ల్లీదయితుండు మెచ్చుకొను ⸗ లీల మహోగ్రరణార్ణవంబులో
నీదుచు శత్రుమీనముల ⸗ నేర్చి వధించుటఁ జూచి యుద్ధస
మ్మోదముతోడఁ దాఁకె రణ ⸗ మోహనుఁడదె మనసేనయుబ్బగన్.

కావ్య—అబ్బా! ఇరుతెగలవారు నీడుదీయక పోరుచుండఁగాఁ జూచు
చుండువారి గుండెలు బ్రద్దలువాఱుచున్నవి.

[తెరలో]

ఉ. మీనిఖిలాస్త్రశస్త్రముల । మేరలఁ జూపెడు వేళ యబ్బె నో
సైనికులార! ఘోరతర । సంగరమందు ధనుష్కళాపరి
జ్ఞానము వెల్లడింపుఁడు ని । జంబగు మీ ప్రభుభక్తి శౌర్య బ్రితా
పానలుఁ బృథ్వీరాజుఁ జెఱ । గాఱ్పఁడు మించిన భాగ్యవృత్తిచేసి.

శిష్యు—అదిగో! మహారాజు జయచంద్రుని సేనలం బురికొల్పుచు నీవంకనే వచ్చుచున్నాఁడు! గురువర్యా! మన మెట కేగుదము?

కావ్య—మన కేమి భయము? నీవు సమరధర్మములు తెలియవు కాఁబోలును! మనబోఁటి విశిష్టవస్తు విశేషవిషయ ప్రసంగులగు వారి కట్టి రణభూముల స్వేచ్ఛగాఁ దిరుగుటకు స్వాతంత్ర్యముగలదు. (పైవంకఁ జూచి) జయచంద్రపృథ్వీరాజు లిరువురును సైన్యసమేతులై వచ్చుచున్నారు. మనము తొలఁగియుందము.

(అట్లుచేయుచున్నారు.)

[జయచంద్రపృథ్వీరాజులు ప్రవేశించుచున్నారు.]

పృథ్వీ—ఒరోరీ! గర్వాంధా!

ఉ. కాంతుస్వయంవరంబునకుఁ । గూళతనంబున నన్నుఁ బిల్వఁగా
నాతఁడె నేర వైన, సభ । యందు నృపాలురముందు నీచపుం
జేఁతల నన్ పరాభవము । సేయుట యేమి? మదాంధ! యింత నీ
బీరమె? మద్భుజాబలము । పెంపు నెఱింగెదుగాక! క్రిన్నంగన్.

ఇప్పుడైనను బశ్చాత్తాపము నొంది సితనుజాతను నా కిచ్చెదవేని రణవ్యవహారము నివర్తించి నిన్ను మన్నించెదను.

జయ—

ఉ. ఛీ! కుటిలాత్మ! కావరము । చేఁ దలకెక్కెనె నన్నుఁబోలుఁ? పా
పాకర! నీవు నామతన । యామణిఁ గన్యక నెయ్య, నైన్య, ద

క్రీకరసన్నిభాస్మదతి శ భీకరశాతకృపాణధారచే
వీఁకను నీశిరంబుఁ దెగ శ వ్రేసి ఘటించెద మృత్యుకన్యకన్.

పృథ్వి—క. వీరావేశముచే నిటు
నోటికి వచ్చినవిధాన శ నోఁ బలికెదవే
గారామారఁగ నీదు కు
మారిని నాకిమ్ము వెగటు శ మాట లివేలా ?

ఈయన్యోన్యకలహములచేఁ బ్రజానాశనము గలుగును. దానఁ గలుగు లాభమేమి ? మనమిరుపురమును బందుగుల మైత్రిమెని దేశమునెమ్మదిఁ గనును. దేశము నాశముఁ జేయకుము. ప్రజలయూరడిం బడకుము.

జయ—ఓరోరీ ! దేశోద్ధారకా !

ఉ. దేశము నాశమైనఁ బ్రజ శ దట్టిన నేమి? మహాగ్రహాగ్రహా
వేశత నస్మదీయరణ శ వీరుల పైఁబడి నీదువాహినిన్
నాశముచేయకుండఁగ ర శ ణంబున వెల్వడి రారు జీవమం
దాశవహింప కింక భయ శ మందిన మృత్యువు జాలిచెందునే.

పృథ్వి—దుర్గుణసార్వభౌమా ! ఈపల్లదము లేల? ప్రజలక్షేమము గాపాడుట చక్రవర్తికి సహజధర్మము గావున నేనింతగాఁ జెప్ప వలసివచ్చినది. ఊరక చెడిచావఁ దలంచిన నేనేమి చేయఁగలను?

జయ—ఏమి యీకండ కావరము ! .

ఉ. ఓరి దురాత్మ! సిగ్గుపడి శ యుండక నీవిటు చక్రవర్తి నం
చూరక పేరు మోచికొని శ యుండుట కోరిచియుంటి నంచు నీ
నోరికి వచ్చినట్టుల న శ నున్ బెదరించెదె శత్రుమారణో
చ్చారతధవిశాలు జయ శ చంద్రనృపాలుని నన్నెఱుంగవే?

పృథ్వి—ఓరీ పాఱుఁబోతా !

చ. ఎఱుఁగుదు మున్ను నిన్ను మతి శ హీన! మదధ్వరవాజిఁ బట్టి దు
ష్కరతరమామకీనసిత భల్లనికృత్తమహాబలుండవై

విఱిగి బయంబుతోడ వన । వీధికిఁ బాఱెనునాఁడు మచ్ఛరో
త్కరములు నాటి నీశిరము । కాయలు గాచెను గాదె? బాలిశా!

జయ—(కోపముతో)

పంచ. దురాత్మ! నన్నుఁబోరిలోనఁ । ద్రొల్లి నీవు గెల్చుటల్
తిరంబె నేఁడు మామకీన । తీవ్రబాణపంక్తి నీ
శిరంబుఁ ద్రుంచి రక్త । ధారచేతఁ దర్పణంబులన్
గరంబుఁ జేసి నాదుచెల్మి । కాని యప్పు దీర్చెదన్.

అన్యాయంబుగ కలంజరపతియు నాకునెచ్చెలియు నగుపరమార్ధదేవునిఁ జంపిన ఋణము నేఁడు తీర్చుకొందునుగాక!

పృథ్వీ—ఓరోరీ వృథావాచాటా! ఏమిరా యీయసత్యములు! ఘోరసంగ్రామంబున మహాయోధులమని విఱ్ఱవీఁగుచున్న మీకందఱకును సిగ్గువచ్చునట్లుగా మీకన్నుల యెదుటనే గదా వానిశాఖరాసికి బలి యిచ్చితి. అప్పుడేమై పోయితివి?

పంచ. అరేదురాత్మ యీదురాగ్ర । హంబు నీకుఁ జెల్లునే
నిరాదరంబునన్ మహాప । నింద మాకుఁ గట్టఁగా
ఖరాసి నీశిరంబు రెంప । ఖండములఁ బోనర్చినన్
నిరాకులత్వ మంది యుండు । నేల యెల్ల బాలిశా!

ఆ. వె. వెక్కిరింపఁబోయి । వెలికిలఁబడినట్లు
మిమ్ముఁ బరిభవింపఁ । బొమ్మఁ జేసి
నీవె పరిభవంబు । గావించుకొంటి నీ
తనయుచేతఁ । గ్రించుఁదనముచేత.

క. క్షితిపాలుఁడవే నీ వో
మతిహీనుఁడ! మమ్ముఁ జెనకి । మానవప్రా
ణ్త్రాతుఁడ వయి బ్రదికెదే మా
ప్రతిబింబము గాన్ధముల్న । ప్రాణము నిలిచెన్.

జయ—ఓరోరీ! ఆత్మస్తుతిపరాయణా! దంభప్రజ్ఞా!

మ. బీరంబుల్ పల్కు కింకన్ బిరుదుమగఁడవై యుద్ధావనిన్ ని
ర్ధీరత్వం బింత చూపక వెగి తలపడుమీ తెల్పుచున్నాఁడ నస్మ
త్క్రూరామోఘాస్త్రఘాతత్రుటితవిమతయోధుండనై శత్రుసేనా
పారావారంబు ఘోషింపఁగ మధనగిరిప్రౌఢిమై విక్రమింతున్

పృథ్వీ—అటులైన రమ్ము. నీగర్వం బడంచెదను.

శా. అక్షీణోగ్రతరప్రతాపజతహర్యక్షుండనై ఘోరజ
న్యక్షోణిన్ రిపుకుంభికుంభదళనోద్యత్ప్రౌఢి వాటింపుచున్
రూక్షాస్మత్కరవాలనిర్గళితశీర్షుం జేసెదన్ నిన్ను దే
శక్షేమంకర కార్యసంఘటనదీక్షాదక్షతన్ జేర్చెదన్.

దురాత్మా! కాచికొనుము!

(అని యిరువురును కోపముతోఁ బోరుచున్నారు.)

శిష్య—(సమీపించి) అయ్యా! అదిగో! జయచంద్రపృథ్వీరాజచంద్రు లిరువురును సింగంపుఁగొదమలవలె నొండొరుల దలపడి యెట్లు పోరాడుచున్నారో? చూడుఁడు!

కావ్య—ఆహా! ఒక్కొకరి కొకరు తీసిపోవక పోరుచున్నారు. జయరమాకన్యక యెవ్వనిపైఁ గన్ను వైచినదో?

శిష్య—చూడుఁడు!

గీ. కెరలి మనరాజు పరఁగించు కటకుటమ్ము
లెల్ల ఖండించుచున్నాఁడు ఢిల్లిరాజు

కావ్య—(చూచి) అయ్యో!

చేయునది లేక మనరాజు చిన్నవోయి
కన్నులను నీరు నింపుచు నున్నవాఁడు

శిష్య—అయ్యో! యింకేమి గతి! ఈపృథ్వీరాజు దారుణంబుగాఁ బఁగించు నిశితభల్లపరంపరం జిక్కి జయచంద్రుండు మూర్ఛితుండై పట్టపుటేనుఁగుపై నొఱగినాఁడు.

కావ్య—హా! హా! జయచంద్రునకీ కట్టిపాటుల కలుగవలయు?

[తెరలో ఫిరంగి ప్రేలుచున్నది.]

శిష్య—అయ్యో! అయ్యో! ఈసేన లిటు పాఱివచ్చుచున్న వేమి?

[తెరలో]

ఛీ! పాఱుఁబోతులారా? చాలకాలమునుండి యేలికయన్నము దినుచు నాతని కాపద వచ్చినవేళ నీపాడుశరీరమును దాఁచుకొనఁ జూచుచున్నారా?

కావ్య—(ఆలించి) అదిగో! కమారకంఠీరవుం డట్టహాసము సేయుచు నీవంకకే వచ్చుచున్నాఁడు. పాఱిపోవుచున్న మనసేనల మరలఁ బురికొల్పుచున్నాఁడు.

[మరల తెరలో]

గీ. పందలై యేటికీలీలఁ బాఱఁజూతు?
రధిపుఁ డుగ్రరణావనిఁ నలసియుండఁ
నిదియె తఱి యేలినాతని ఋణము దీర్ప
రండు! పోదుపుడు! శత్రుల రణములోన.

కావ్య—మహారాజు మూర్ఛితుఁడయ్యెనా?

శిష్య—అహా! యీసేనాని పురికొల్పుటచేఁ గ్రమ్మఱ మనవాహిని మహాసముద్రము మాడ్కి నెట్లుప్పొంగి యరిపీరుల నాక్రమించుచున్నదో!

కావ్య—చూచితివా! మంత్రిశిఖామణి, యల్లదె మూర్ఛితుఁడైన మన మహారాజును తన యేనుంగుపై నిడికొని రణరంగంబునుండి యావలకుఁ బోవుచున్నాఁడు! ఆమూలఁ జూడుము! మందూరుపతియగు పురహరుడును, పూటననగ రాధ్యక్షుండగు ననల వరుఁడును దక్షిణద్వారముం గాచి యరిసేనాపారావారము నెట్లు లాఁగుచున్నారో?

[తెరలో]

ఓరీ దుష్టచక్రవర్తి! ఇదిగో నీశిరము నేలఁబడినదిరా !

చ. అలసినరాజుఁ బట్టి యన యంబును మూర్ఛను ముంచి యంతఁగ
కులికెదవేల? నీశిరము గొట్టెద నెట్టనఁ గాచికోర! యు
జ్జ్వలగతి నాకరాసి యిదె వచ్చుచునుండెఁ; జతుర్భుజాన్వయ
ప్రళయము నేటితోడ నెతి రంబుగ నొంజుమి శత్రులుబ్బఁగన్

కావ్య—ఆహాహా! యీసేనాని వీరత్వము నేమని కొనియాడుదును ?
మధ్యందిన మార్తాండునిగతిఁ జూపఱకు దుర్నిరీక్ష్యుఁడై దారు
ణాసిచేఁ జక్రవర్తి నేహతము గావింప హస్తము నెత్తినాఁడే

[తెరలో]

గీ. వసుధఁ బడియెఁ జక్రి వర్తిశిరం బహ
ప్రహ్లదంబులాడు పాపపసువు.
కరముకత్తితోడఁ గడువిచిత్రంబుగా
ధరణిఁ బడియె బలము తలఁగిపోఁ.

కావ్య—(ఆలించి) హా! కహరికం రనా! యెవ్వరి ఖడ్గమున కాహార
మైతివోయి!

శిష్యు—గురువరా! చూడుఁడు.

ఉ. వీరరసంబె యట్లు ప్రభ వించినభాతి లదాగ్రకిరీటిఁ దే
జోరుణకాంతు లాస్యమున నగ్గలమై తగ నైరిభీకరా
కారతఁ బేర్చి యాకరము ఖడ్గయుతం బుత నట్ట గూల్చి; సి
వీరవరుం డెవండొకో పృథ నీవరుప్రాణము లిచ్చెఁ బచ్చరన్.

కుమారసదృశుం డగునీవీరపూరుషుఁ డేదేశమువాఁడు ?

కావ్య—ఈవీరాగ్రేసరు నీచక్రవర్తి సేనలలో నే నెప్పుడును జూడలేదు.

శిష్యు—అయ్యో? అదిగో మనసేన విఱిఁగి పాఱుచున్నది! చక్రవర్తి
జయముఁ గాంచఁబోలు!

[తెరలో]

జయము! జయము! పృథ్వీరాజసార్వభౌమా! కన్యాకుబ్జము నీయధీనమైనది.

కావ్య—ఇఁక మన మిక్కడ నుండరాదు. అదిగో! చక్రవర్తిసేన చెలరేఁగి యీదెసకే వచ్చుచున్నది.

శిష్యు—అదిగో! ఆనూతనపురుషుండును, ఢిల్లీపతియు నీలాగే వచ్చుచున్నారు.

(అని నిష్క్రమింతురు.)

[పృథ్వీరాజును పురుషోత్తముఁడును ప్రవేశించుచున్నారు.]

పృథ్వి—పురుషపుంగవా!

ఉ. మానవుఁ గోరు నీవు సుర మానసనీనతనూవిలాసముల్
క్షేమముఁ జాడఁ జూతు; భవదీయకులంబును నామనమ్ము ప్రియం
బారఁగ నానతీవె; యనఘాత్మ! తలంపఁగ నన్ను గావ నీ
భారముఁ గొంచినట్టి ముర దానవహర్తవొ నాకభర్తవో!

పురు—మహారాజా! నేను క్షత్రియకులసంభూతుఁడను. పేరు పురుషోత్తముం డందురు. నీసేవ చేయఁగోరి యిటు వచ్చితిని.

పృథ్వి—నిజముగ నీవు నాప్రాణత్రాణంబు గావించితివి. నీకు నేనేమి యొసఁగి యీఋణము తీర్చికొనఁగలను?

పురు—సార్వభౌమా! నన్నింతగా పొగడ నేల? ఈనాప్రాణము తో నీసేవకై యర్పించుకొని యున్నాఁడను నే నేమి చేయరాదు?

పృథ్వీ—గుణావనవంతుఁడా! నీవలనసందర్భనంబుచే నాకాయక్లేశంబు నివారింపఁబడినది. నీవు నాతోఁగూడ ఢిల్లీకి రావలయు నని నేను కోరవచ్చునా?

పురు—మీయభిమత మన్యథాకరింపఁగలనా?

పృథ్వి—(ఇటు నటు చూచి) దేవశర్మ యెచ్చట?

దేవ—(ప్రవేశించి) సార్వభౌమా! అంతఃపురమునం దిప్పుడు సంయుక్త లేదు. కొలంది దినములలో మేము భవద్దర్శనంబునకు విచ్చేయుదుము. అప్పుడ నీకు కళ్యాణసిద్ధి యగును.

పృథ్వీ—సంయుక్త యెందున్నది?

దేవ—నిరంతరము నీచే ధ్యానింపఁబడుచు నీకన్నుల యెదుటనే యున్నది. ఈరణవిప్లవమున నామె కేమయిన నపాయము వచ్చునేమో యని స్వయంవరాగతరాజలోకమునకు వెలిచి ప్రచ్ఛన్నవృత్తి నుంచితి. త్వరలోనే దర్శించెద. ఆమెయును రాఁగలదు. కళ్యాణ మగును. మరొండుగతి యోచింపకుండు.

పృథ్వీ—ధరణీదేవునియాజ్ఞ శిరసావహించెద.

(అని అందఱు నిష్క్రమించుచున్నారు.)

శ్రీరామచంద్ర.

సతీసంయుక్త.

తృతీయాంకము.

ప్రథమరంగము—సభాభవనము.

[విషాదముతో జయచంద్రుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

తానొకటి దలంచిన దైవమొకటి దలంచె. ఆహా! కాలగతి యెంతవిపరీతముగా నున్నది? చిన్నతనమునుండియు నెంతో ముద్దుమురిపెములతోఁ బెంచుకొనుచున్న నాగర్భవాసనయే నాకు శత్రువైనదిగదా! అధికవైభవమున రాజసూయ యాగమొనరించి వైరిదుర్వారగర్వనిర్వాపణంబు సేయసమకట్టిన నాకు తుద కాత్మజాస్వయంవరమునందా పరిభవము? సకల నృపాలసమక్షమునఁ దలవాంచుకొనవలసివచ్చినది! ఔరా! విధిప్రాతికూల్యము! స్వయంవరాగతానేకరాజలోకంబు భ్రమై నాకు సహాయ మొనరించినను నాకోరిక కొనసాగించుకొన నేరక యూరక వెడఁగునై చూచుచుండవలసినవాఁడనైతి. ఇఁక నాకక్కసమున మహాపురుషుఁ డద్దుపడకుండిన నేనిపాటికి చక్రవర్తినై యుందునుగదా! క్రమాగతముగ నాకు రావలసిన ఢిల్లీసింహాసనము తా నపహరించుటయె గాక తుదకు నాతనూజాతనుగూడ నపహరించినాఁడు! నాదురదృష్టము కాకపోయిన నార్యావర్తమున నసమానపరాక్రము లని ప్రఖ్యాతిఁ గాంచిన పృథ్వీరాజనుఁడు లోనగుమహావీరుల నుక్కడంచి

వైరిం జూపఁగ త్తినెత్తినసేనాని యీసామాన్య మానవునిక
నేల మడిసిపోవును? ఔరా! గర్వాంధుం డెంతటిదారుణ
మొనరించిపోయెను!

క. మటుమాయలాఁడు కూఁతుక
డటుకునఁ గొనిపోయె నకట! కడ వింతయు లే
కాఁపులను నొంది యూరక
నిలుకిటుఁబడ నేమిగలుగు కార్యంబింక౯.

నా కిప్పు డేమి చేయుటకును దోఁచకున్నది. ఏవిధమునసైన నానరా
ధముని సంతమొందించువఱకు నాహృదయము కుదురుగా నుండదు.
(ఆలోచించి) అట్లె యొనరింపవలయు. ఆదురాత్మునికంఠ నాళములనుండి
ప్రవహించురుధిరంబును గన్నులారఁగాంచి కృతార్థుండ నయ్యెద. అప్ప
ట్టున నెట్టియాపదలు కలిగినఁగలుగుఁగాక! అపకీర్తి ప్రాప్తమిననఁ బొడము
గాక! సేవకా!

సేవ—(ప్రవేశించి) చిత్తము. మహాప్రభూ!

జయ—మంత్రిని శీఘ్రముగఁ దోడికొని రమ్ము.

సేవ—చిత్తము. (నిష్క్రమించి మంత్రితో మరల ప్రవేశించు
చున్నాఁడు.)

మంత్రి—రాజచంద్రా! కలిమిలేములును, జయాపజయములును,
మానావమానములును కాలము ననుసరించి వచ్చుచు పోవుచు
నుండును. దానికై వగవఁ బనిలేదు.

ఉ. పోఁడిమి యేడి యిట్లు మదిఁ గుందెద వేల? మహాత్మ! దైవమే
జాడ వహించు వారల కసాధ్యము కల్గునె? వైరికోటి కే
నోడితి నంచు నమ్మలిక నెందుకు మోడలు బడ్డ వచ్చు బా
ష్పోడల వచ్చుఁ గాలగతి నొంది చరింపఁగ బోలుఁ నేరికిన్.

గీ. మంచికాలంబు తాఁ జను ॥ మెంచువఱకు
జనుఁ డొనర్చెడియత్నముల్ ॥ సాగనేర
వనఘ! కాలానుకూలత ॥ నరయనేలయు
చీకటులు పోయి వెన్నెలల్ ॥ రాకయున్నె?

జయ—ఈయవమానశల్యము నాహృదయము బాధించుచుండ నే నిట్లు [illegible] మొగము లెల్లు చూచుచు సురక్షితముగా నుండఁ గలను? క్షత్రియుండైనవాఁడు శత్రుని [illegible] మసహాయకుఁడై [illegible] గలఁడా? యిస్సి! యీనాబ్రతుకేల? పరాభవదవాగ్నిం బడియు నశింపక నాప్రాణములకు మరింత వేదనలం గూర్చుచున్నది. కదనమునందు నాతోడఁ బోరి [illegible] త్రివంబైన [illegible] [illegible] [illegible] బు నొంది స్వర్గంబున [illegible] కాంతలతో నుండెడి సౌఖ్యముగాఁ [illegible] గాని యీసేసిన [illegible] మా [illegible] నెపసని [illegible] [illegible] నన్ను [illegible] సేసి [illegible] [illegible] [illegible] మక్కువ లేకుండ [illegible] సుఖమును [illegible] యుండును.

మంత్రి—[illegible] కడి యునితమే. అయినను బలవద్వైరిని సాధించుట కొరకు [illegible] [illegible] కర్తవ్యము. రాజధర్మములును శత్రుసాధకమార్గములును విూరెఱుఁగనివి కావు. సమయము నరయుఁడు.

జయ—గీ. సమయమున కేమి? మనబల ॥ సమితి మనది
వానిబలసంతతులు చూడ ॥ వాని ఫగును
మనకు సాయ మొనర్చునా ॥ మంత్రనృపతు
లెప్పుడైనను జేయుమ ॥ రింత యేల?

ఇకఁ నావిరోధిబలము మన ముపేక్షనహించితి మేని, యెదురులేని

యాతని రాజ్య మహాభూరుహము వ్రేళ్ళుపాఱి యంతకంతకభివృద్ధినొం యతిశయించును గాని క్షీణ మెట్లగును? ఏది యెట్లయినను సరియె. నరాధముని సాధించువఱకు నాకంటికికూరు కన్నమాట రాదు. నోటి కొక్క-మెతు కైనను పోవదు. ఇఁక నిట్టిమాటలు నాకు వినఁబడవు.

మంత్రి—రాజచంద్రా! పుత్త్రికామోహంబును త్రెంపివైచితివా?

జయ—ఇపుడు కాదు. ఆనాఁడే లేదనుకొంటిని.

క. కనినయ్యాతుఁ గులమునకును
ననఁగ వినఁగ రానియట్టి యపకీర్తిని దె
చ్చినయీసంతతికంటెను
ననపత్యత మేలుగాదె యమలవిచారా!

ఛీ! ఛీ! ఇట్టిసంతాన ముండిన నేమి? యూడిన నేమి?

మంత్రి—దేవర యాగ్రహింపఁజనదు. పసితనమునుండియుఁ జాల గారాబముతోఁ బెంచిన యీబాలికామణిముద్దు నేలచెల్లింపఁ గూడదు?

జయ—ఆగారాబమే యిట్లు చేయించినది.

ఆ. వె. అకట! కన్నకూఁతు రని బాల యనెదవు
వినయశీల! యేల వెఱ్ఱి నీకు?
తనువునందె పుట్టి తాపంబుఁ బెంచెను
జ్వరమువోలె నన్నుఁ గరఁచుచుండ.

మంత్రి—పుత్త్రికారత్నమున కిట్టిస్వాతంత్ర్య మొసఁగినది దేవరయే కదా!

జయ—స్వాతంత్ర్యమని నాకు బలవద్విరోధి యైనపలుగాకినా వరించుట! అది నాకుపుత్త్రికయా!

చ. చెనఁటితనంబునన్ మదము చేఁ గనుఁగానక నాఁడు రాజ్యమున్
గొనుటయె గాక మాయెడలఁ గూళతనంబున నెగ్గుసేఁతకున్.

తృతీయాంకము.

మొనసిన పుర్వదాంధు నతి గర్వ మూర్ఖుని నగారత్నరాధముక్ వరిం
చినపలుగాకి, యావిగత శీలిక నాంకికు బుద్ధి యెట్లగుక్ ?

మంత్రి—మహారాజా! గతించినదానికై పగంబూని యామెమనంబు
పాగులఁ జేయనేల ?

జయ—(చెవులు మూసికొని) హరిహరీ! ఇట్టిమాట లేల యాడెదవు?
ఇవి నారసములవలె నాశ్రోత్రములం జొచ్చి నన్ను శోధించు
చున్నవి; ఆనిండుసభలో నన్నంతటియవమానము పాలు చేసి
చిన మాయారాక్షసి యప్పుడే సంకేతసేవు నామొకట నుండుటం
తలప్పించనేని యప్పుడే యుత్తరోత్తమక్షత్రియులు ఖండించివేయక
పోవుదునా? ఇప్పుడైన నేమి ?

చ. చతురంగంబులతోడ నెత్తి చని యాగోవాలునిక్ దుర్మ్మనో
ద్ధతునిక్ నాపగదీఱంగా నడిచి యుద్ధక్షేత్రమున గెలిచి యు
న్నతి నాభూమితలంబు పుచ్చుకొనదేక్ సంయుక్త తానప్పుడే
గతికిం బోవును చచ్చునో మరలునో కన్నారఁగా పిన్మెటన్ !

మంత్రీ! శత్రుజయోపాయ మేదైనఁ గలదేని చెప్పుము. లేదన్న
మాఱాడకు నాయొద్ద ప్రసంగింపకుము.

మంత్రి—రాజేంద్రా! సర్వహితమును గోరి చెప్పినని గాని యేలికకు
వ్యతిరేకముగ మాటలాడవలెనని కాదు. ఈయుద్ధమున మన
బలము లన్నియుఁ జాలభాగము నాశనము నొందినవి. కహార
కంఠీరవ ప్రసంగపనాది సేనాయోధులుగూడ మడసిరి. కొంచెపు
సేన చాల నలసియున్నది. కావునఁ బరిపంథివాహిని నెదిరింపఁ
దగిన చమూసమూహంబు చేర్చువఱకును తామోర్పుతోఁ
రేపోపిక పట్టవలయును.

జయ—మంత్రిపుంగవా! మనసామంత నృపాలకోటికంతకును దమ
తమ సేనాసమూహములతోఁ దరలి రా వేగము లేఖలనంపుము.

మంత్రి—మహారాజా! మొన్నటియుద్ధమునఁ బరాక్రమశాలురు రాకొమరులు చాలమంది యిచటనే హతులైరిగదా! ఇంక నెం ఉన్నారు? ఉన్నను వారును నీఘోరసమరంబునఁ జాలవఱకు బలమణఁ యలసి విసివి యుందురు.

జయ—ఎందఱు మొన్నటిసమరమునకు రాకుంట నున్నవారు గలరు వారందఱును నపరిమిత సేనాసంయుతులు. మనశత్రుప్రకట మాత్రి మింతకంటె నెక్కుడు బలముండెనా? జగమున మహ వీరులనఁ బ్రసిద్ధిఁ గాంచి సమస్తరాజలోకమునకుఁ గూడ మిగు ల భయోత్పాదకులై పృథ్వీరాజహతకుఁడు గాఁచినజయముల కెల్లనాధారభూతులైనహారావతీనాథుఁడగు పూజనుఁడును ఆతనిసోదరుఁడును, సోదరసూనుఁడును నిక్కడనె నిహతులైరి గదా! ఇంక నెందఱో యంతటిప్రఖ్యాతి వహించిన రాజకు మారులు పెక్కండ్రు వానిపక్షమువారు వీరశయనము నొం దిరి. ఇఁక వాతఁడొక సామాన్యనృపాలుఁడే కాని యధికుఁడు కాఁడు.

మంత్రి—మహాప్రభూ! చాలకాలమునుండి నీకొలువునం దుండుటచే నీహితము గోరి చెప్పుచున్నాఁడను గాని వేఱుకాదు. అతనికడ నొకపూజనుఁడు పోయిన నట్టిపూజను లింకను వేయిమంది. యున్నారు. ఆతనిసోదరులవంటివా రనేకులున్నారు. ఆతనిబావ మఱఁది మీవారుప్రభు వగుసమరసింహుఁ డొక్కఁడు చాలఁడా మనసేనల నేలకుఁ గోలకుఁ దెచ్చుటకు?

జయ—మంత్రిపుంగవా! అట్లయిన నొకయుక్తిఁ జెన్నుదము. లాహో రును బాలించుచున్న ఆఫగనిస్థానప్రభు వగుసుల్తాన్ "మహా మహమ్మదుఘోరీ" ఆర్యావర్తమున తమరాజ్యము పెంపొందిం పఁగోరి కుతుబుద్దీ నను సేనానాయకుని యాధిపత్యమున నొక

ప్రచండవాహిని, నీదేశమున కంపియున్నాఁడని మనము విని
గయున్నాముదా!

మంత్రి—ఔను. అట్టివిదేశీయులతో మన కెట్లు కలియును ?

జయ—కలియ కేమి? పూర్వము నిక్షేపనిమిత్తమై యాతని సహాయము మనము కోరినప్పు డాసుల్తాను వల్లెయని నాకు ప్రత్యుత్తర మం పలేదా ? మనమిప్పుడు వారితో మైత్రి నెరపి వారిసైన్యమును సహాయ మడిగి కొంత సేనను మీ వారి రాజ్యముపైకిఁ బంపి మిగిలిన సేనతో ఢిల్లీని ముట్టడింతము. అట్లయిన సమరసిం హుఁడు గాని, వానిమిత్రరాజులు గాని పృథ్వీరాజునకు సహా యము చేయుటకు రారు. రెక్కలులేని పక్షివలె నప్పుడీ పృథ్వీరాజహతకుఁడు మనకుఁ జిక్కునదును. సమరసింహుని చే సీవఱకనేకపర్యాయములు పరాభవింపఁబడినమహమ్మదీయు లిందున కంగీకరింపక పోరు. సమరసింహుని జంపి మీ వారును వారు గైకొనునట్లుల నొడంబడిక చేయవచ్చును.

మంత్రి—మహారాజా! ఇంతటి వెఱ్ఱియూహ లాలోచించుచుంటి రేమి? "స్వదేశ రాజుల కెప్పు డన్యోన్యవైరములు సాధింపుచునా? ఎప్పు డార్యావర్తమును మ్రింగివేయుదుమా ?" అని కనిపెట్టుకొని యున్న యాక్రూరరాక్షసులతో మైత్రి దలపెట్టుచుంటిరా ?

జయ—ఇందు మనకు సంభవించుచున్నది యేమి?

మంత్రి—అయ్యా! మొన్న మొన్నటిదాఁక తురకలన్న మండిపడు చున్న మీ కీక్రోధమూలమున నింతలోనె వారు మిత్రులైరా? క్రోధ ముచితానుచితములను దలంపనీయ దనుమాట సత్యము. మహమ్మదీయులు మనదేశమునకును మనమతమునకును గూడ బరమవిరోధులు గారా? ఎప్పుడో నూటయేఁబది సంవత్సరము లకు పూర్వ మీదేశముపై దండెత్తివచ్చి ఘజనీమహమ్మదు

గావించిన ఘోరకృత్యములవలన దేశ మెట్టిస్థితికి వచ్చియున్నదో చూచుటలేదా ? ప్రజలిప్పటికైన నాభయమును వీడఁగలిగిరా? లాహోరునందుండి యీదుర్నయులు గావించు దుండగములకు మేరయున్నదా? ఆచేష్టలు తలంచుకొనిన గుండెలు తల్లడిల్లు చున్నవే. ఆమ్లేచ్ఛులబారినుండి కాపాడుఁడని తత్పరిసరప్రజలు మనకు విన్నపములు వ్రాసికొననిదినము గలదా ?

సీ. కులకాంత గనఁబడ్డ । బలిమిమై పైఁబడి,
మానహానియొనర్చు । మలినగుణుయు
స్వమతంబు గ్రహియించు । మటంచును జనులను,
నిర్బంధపెట్టుచు । నీచగణము
బ్రాహ్మణు లగపడ్డ । బడఁద్రోసి నోటను,
గల్లుమాంసము గుక్కు । ఖలనయంబు
సాధ్వైన గోవధూ । శాబకగణమును,
నిధనంబుగావించు । నిర్దయాత్మ
గీ. లైనకటకుతురకలచే । నట్టిబాధ
లెందఱో పొందుచుండిరి । యొఱుఁగఁ బ్రభుండ్రు?
వారి నిట నిల్పదేమి? శా । శ్వతము గాఁగ
వలను నల పట్టెవారల । చెలిమి మనకు.

జయ.—వారెంత దుర్నయులయిన మనకేమి? మన రాజ్యములో కనుఁగు పెట్టకుండ చూచుకొనుటయే మనపని. మీవారున వారికొసంగితిమేని యిఁక వారిటు రారు.

మంత్రి.—రాజా! రణముఖంబున జయాపజయంబులు భగవదధీనంబులు. అదిగాక నీళ్ళలోని బత్తెకై ధన మిచ్చువారు గలరా? మనమును వారును గెలిచినచో రాజైయున్న మీవారును గుఱించి యిప్పుడు మన మేమియును మాటాడరాదు. వారందఱు కొప్ప

కొందురా? ఒకవేళ సమరసింహులు ద్రోహనేని యీయార్యావర్తమంతయు నిర్దయాత్ములగు నామ్లేచ్ఛులు స్వాధీనముచేసికొనుట నిక్కువము.

జయ—మన దేశమున మనమే యిట్టియాలోచనలలో మునింగినప్పుడు ఆఫ్ఘన్ దేశమునుండివచ్చినవారలకిక్కడ సహాయము చేయువారెవ్వరు? ఇంతలోనె యార్యావర్తము నాక్రమించుకొందురా? ఏమిట్లు బెదరించెదవు?

మంత్రి—మహారాజా! ఆగ్రహింపకుండు. ఏపని యొనర్చినప్పుడైన నందలి మంచిచెడ్డలను గూర్చి తర్కించుకొనవలయునుగదా! ఈ వఱకే మన యుభయసేనలు చాలవఱకు మడిసినవి. తిరుగ మన మిప్పట్టున మహాసమరము సేయునెడ నున్న సేనగూడ నష్టమై పోవుట నిశ్చయము. ఆసమయమున నొరులసహాయ మక్కఱలేకయే మనము పిలువకపోయినను వచ్చి యామ్లేచ్ఛులీ దేశము ననాయాసముగ నాక్రమించుకొందురు. ఇంక నిలిచిన నేమగునో యోచించుకొనుండు.

జయ—ఏవియో లేనిపోనిమాటలుచెప్పి కార్యము గెడ్పుచున్నావు.

శా. దేశం బేమయినన్ నృపుల్ కలహముల్ దీపించినన్ రాజ్యమే
నాశంబైనను కీర్తి పోయినను నిందల్ నెత్తిపై కెక్కినన్
కౌశల్యంబుననో మఱేగతిని పట్టెక్కన్ శల్యమైయున్న పృ
థ్వీశున్ గూల్పకయున్న నిద్రగనునే నీయాసయుం దీరదటన్!

మంత్రిసత్తమా! సుల్తానున కీవిషయముగూర్చి జాబువ్రాయవలయును. వారిం గూడఁ గట్టుకొని యీహుమాయూనిగర్వం బడంచెదంగాక! నీవు వేగముగ జాబును వ్రాసి తీసికొనిరమ్ము.

మంత్రి—చిత్తము.

(ఇరువురును నిష్క్రమించుచున్నారు)

ద్వితీయరంగము :—ఉద్యానవనము.

[మదనావస్థ నటించును పృథ్వీరాజు కమలాకరునితోఁ బ్రవేశించుచున్నాఁడు.]

పృథ్వీ—(విచారముతో) ఆహా! మిత్రమా! పూజ్యుఁడగు దేవశర్మ యేర్పఱిచిన గడువు అతిక్రమించిన కొలఁది నామదన బాధయు మితిమీఱుచున్నదిగదా! యుద్ధమునుండి వచ్చినది మొదలు కొని నాయవస్థ నీవు చూచుచునే యుంటివిగదా!

క. వినుకలిచేఁ గరఁగినమదిఁ
గనినంతనె చొచ్చి దృఢము గాఁ హత్తుకొనెన్
గనకాంగి; నాఁటఁగోలెను
కడుమోదప్పు తొలంగెఁ గోరికలు పెంపగుటన్.

కమ—(తనలో) గుర్వాజ్ఞానిబద్ధ నగునే నీయన కెట్లును ప్రత్యుత్తర మీయఁజాల కున్నాను. కన్నులయెదుటనే యిట్టియుత్కంఠ ననుభవించు నీమహారాజుం గాంచుచున్న నేను అనవరతసందర్శన మాత్రమున కాలావధికోర్చి చిక్కఁబట్టుకొనియున్న నామనస్థైర్యము నట్టే నిలుపఁగలుగుట దుస్సహముగదా! (ప్రకాశముగా) సార్వభౌమా! తదేకధ్యానముచే బరితపించుచు, దినదినము నీరీతి నీసుకుమారశరీరమును లావణ్యమాత్రావశేషముగాఁ జేయుచుంటిరేల?

పృథ్వీ—నెచ్చెలీ! నామాట కేమి? నన్నుఁగూర్చి యామోహనాంగి యెంతగాఁ బరితపించి శుష్కించుచున్నదోగదా?

క. జనకునంగీకారము
మనసిజ సంతాపగరిమ మద్విరహంబున్

దను ననయమ్ముఁ గలఁగింపఁగ
ననుమానము లేదు చిక్కె నని తలఁతు నెదన్

కను—(తన్నుఁ జూచుకొని తనలో) కాదా మఱి!

గీ. ఈమనోహరు సన్నిధి నిట్టులుండు
కతన నుప్పొంగి మేనియు బ్రతుకుఁ గాక
నట్లు గాకున్న నేఁటికే మగుదు నొక్కొ?
దర్పకుని చేఁ గఠినుఁడౌ తండ్రిచేత.

(ప్రకాశముగా) రాజా! తాము సెలవిచ్చినది సత్యమే. అయినను హృదయవల్లభుఁడు తనకై యెంతగా తపించుచున్నాఁడో గదా యనువిచార మామెకు మఱింత దుస్సహముగా నుండును.

పృథ్వి—ఆజగన్మోహనాంగిని మగల నే నెన్నఁడైన చూడఁగలనా? నాకట్టి యదృష్టమా?

కమ—మహారాజా! ఎంత గొప్పవారుండ నిట్లు తత్తఱపడుదురు తాము రాజ్యవ్యవహారముల యందు నిమగ్నులయి యుండకుఁడు. భగవంతుఁడు శీఘ్రకాలములోనే తమ యభీష్టమును నెఱవేర్పఁగలఁడు.

పృథ్వి—కమలాకరా! ఎట్లుండఁగలను?

క. ఆనాతిముఖముఁ గాంచిన
యీనయనము లితరములఁ బరికింపవు త
ద్ధ్యానానందము మఱిగిన
మానస మన్యార్థములకు మఱలదు సఖుఁడా!

కట్టా! ఆవన్నెలాఁడి నాయెట్టయెదుట నిలిచియుండ దరిఁజేరరాక నాకు కంతు సంతాపమును మఱింత పెంచుచున్నది! (అనివిరహబాధ నభినయించుచున్నాఁడు.)

కమ—(తనలో) నిజముగా నీయన యెట్టయెదుటనే యుండియు భావనాసంయుక్తనే యగుచున్నాను! ఇప్పు డేయుపాయమున

నీయుత్కంఠ నపనయింపఁగలను? (ప్రకాశముగా) దేవా! ఇట్లు చూడు.

పృథ్వీ—(అర్ధోక్తియందే) చెలీ! సంయుక్తా! (సాశంకముగా) కమ్మా కరా!

క. అకట! ప్రియాపరవశతన్
సకలంబును దానుగా మనంబునఁ దలఁపన్
ముకురాస్య నన్ను లోఁగొని
కకవికలం బెట్టఁ బిలువఁగాఁ బల్కొంటిన్.

విమోహపారవశ్యంబునఁ బలికిన నాపలుకులకు వేఱొకలాగు శంకింపకుము.

క్షమ—(తనలో) ఇది నిజమేయైనప్పుడు శంకింప నేల? (ప్రకాశముగా) రాజా! వియోగసంతప్తులగు కాముకీ కాముకులహృదయము లిట్లే పరిభ్రమించుచుండును. జగమెల్ల సంయుక్తామయంబుగాఁ జూచుచుండు నీకు నేను సంయుక్తవలెఁ దోఁచుట వింతగాదు.

పృథ్వీ—(నిరూపించి, నిట్టూర్పువిడిచి) అయ్యో! నీవు సంయుక్తవు గావా?

క్షమ—(తనలో) ఆహా! నాహృదయము వజ్రమైనది! (ప్రకాశముగా) ఇట్టిస్థితిలో నేను సంయుక్తను గానని చెప్పి మీకన్నుల నెట్లు నమ్మింపఁగలను?

పృథ్వీ—అవును! నిజముగా నమ్మింపలేవు.

క. ఆ యెలనాగవిలాసము,
ప్రాయము, రూపంబు, సొంపు పరికింపంగా
నీయందే ప్రతిబింబిత
మైయుండె నిజంబు పూరుషాకృతి దక్కన్.

సం—(తనలో) అబ్బా! దర్పహాతకుని యౌద్ధత్యము సహింప శక్యముగా కున్నది! (ప్రకాశముగా) మీయనుమానమునకు కారణము లేకపోలేదు. నేనును సంయుక్తయును ఇంచుమించుగా ఒకే పోలికగలవారము.

పృథ్వీ—(తనలో) ఇన్నిదినములనుండియు నిందువలననే గదా మదనబాధ ననుభవించుచున్నను నాకు కొంచె మూఱట కలుగుచున్నది. (ప్రకాశముగా) అబ్బా! ఈవియోగదుఃఖ మంతకంతకు దుస్సహాముగా నున్నది. మున్ను సంకులసమరంబున నీవు నాప్రాణములం గాపాడితివిగదా!

సం—ప్రాణమిత్రుండనగు నే నప్పు డొనరించిన కార్యము నొకగొప్పదానిఁగాఁ దలంపవలదు. అప్పుడు కాపాడఁబడినవి నాప్రాణములే యనుకొనుఁడు.

పృథ్వీ—(తనలో) ఏమి! యీతనిపలుకు లమృతప్రాయములుగా నున్నవి! (ప్రకాశముగా) చిత్తజోన్మాదంబున మఱల నాప్రాణములకు జీవితసంశయము కలుగుచున్నది. ఇప్పుడుకూడా నీవే నొకరక్షణోపాయ మాలోచింపవా?

సం—(తనలో) కఠినహృదయురాలనగు నే నీతని నెట్టియవస్థలోఁ జూచుచున్నాను? ప్రమాదముగదా! ఇప్పు డేయుపాయమున నీతని నూఱడింపఁగలను?

పృథ్వీ—నెచ్చెలీ! ఊరకుంటి వేమి?

సీ. చెఱువ నెమ్మోనితా ◊ పులఁదెచ్చి యలరింప,
మలయమారుతుని వేఁడి ◊ మఱగినాఁడ
పాలఁతిముద్దుపలు ◊ కుల విచ్చి యొలరింపఁ,
జిలుకలఁ బ్రార్థించి ◊ కలఁగినాఁడ

పూఁబోణి కులుకుఁజూ పులఁ జూపితనియింప,
హరిణసంతతిఁ గోరి యలసినాఁడ
కలికి నెన్నడలసొం పులఁ దెల్పి సొగయింప,
నంచలఁ గొనియాడి యడలినాఁడ
ఒడలు కంపించెఁ దడఁబడుచుండె నుడులు
కన్ను లఱమోడ్పువడెఁ దొట్రుఁ గాంచె నడలు
నెచ్చెలీ! యెట్లు బ్రోచెదో నేనెఱుంగ
జీవనంబుల నిడితి నీ చేతిలోన.

కమ—(తనలో) అయ్యో ! ఏమిబుద్ధి !

పృథ్వీ—కన్నులుమూసికొని హా! సంయుక్తా! నీరూపముం జూపవా! (అని మూర్ఛిల్లుచున్నాఁడు)

కమ—అయ్యో ! రాజు మూర్ఛిల్లినాఁడు. కటకటా! నేనెదుటనుండియు కొఱమాలినదాన నగుచున్నాను ! (అని తత్తరముతోఁ సమీపించి చేతితోఁ దట్టును.)

పృథ్వీ—(మూర్ఛ తెలిసి) హా! సంయుక్తా ! ఏమి యీస్పర్శసుఖము ! సుధారససేచనమైనదే !

కమ—(లేచి నిలువఁబడును)

పృథ్వీ—విరహదుఃఖ మనుభవింపలేక వెడలఁ జూచుచున్న నాప్రాణములను నిలుపఁజాలిన యమృతహస్తములతోఁ నన్ను స్పృశించినది మా సంయుక్త కాదా !

కమ—సంయుక్త యిప్పుడే వచ్చినదని యెట్లు చెప్పఁగలను?

పృథ్వీ—ఎప్పుడు వచ్చినది ?

కమ—ఎప్పుడును మీకన్నులయెదుటనే యున్నది.

పృథ్వీ—నాతో మాటలాడుచున్నదా ?

కమ—మీ రెఱుంగరా ?

పృథ్వి—ఎట్లు ?

కమ—ఎల్లపుడును మీహృదయమున నెలకొనియుండుటచే మీమా-
టలు సంయుక్తమాటలే కావా ?

పృథ్వి—అట్లయిన నామెరూపరేఖా విలాసంబుల నపహరించియున్న
నీవామె వగుదువా ?

కమ—మీ రట్లు తలంచుచుంటిరా !

పృథ్వి—అవును.

కమ—అట్లైన నీవిచారి మొదలకు? రాజశేఖరుండు పురాణపురు
షునివలె నన్నుఁ బరిగ్రహింపుఁడు !

పృథ్వి—నీ వాజగన్మోహనాకారముం దాల్చి యనుగ్రహింపుము.

కమ—అది యెట్లు?

పృథ్వి—నీ వా సంయుక్తం జూడలేదా?

కమ—చూడ కేమి ?

పృథ్వి—(అంజలిపట్టి)

సీ. ఇంతి ! నీకయి తపించి యించినవమ్మోనితాప
మారఁగ మేలు చూపకున్న
కలికి ! నీకయి మీఁదు గట్టినహస్తంబు
ఫలియింప వచ్చి చేపట్టకున్న
లేమ ! నీకయి మఱలించినచిత్తంబు
నొగులుదీర్పఁగ దయ నెఱపకున్న
కాంత ! నీకయి నిఱు కడఁ గన్నచూపులు
కూడిమాడఁగఁ బ్రేమఁ జూడకున్న
నెట్లు జీవింపఁగలవాఁడ నింకమీఁద
నన్ను బ్రతికింపఁ దలఁచితే నన్నుమిన్న !

ఇపుడె యొకసారి నీరూప కే మితనియందు
కానుపింపఁగఁ జేసి న కే స్గరుణనింపు.

దేవశర్మ వచ్చునందాఁక జీవింపఁజాలను. కమలాకరా! నీ వాసంయుక్తా రూపముం దాల్చి నావిచారము కొంత యుపశమింపఁజేసి యనుగ్రహింపవా ?

కమ—మహారాజా ! ఇది యెట్లు?

పృథ్వి—నీ వెఱుఁగవా ?

కమ—వేషము మార్చినంతనే నేను సంయుక్త నెట్లగుదును?

పృథ్వి—కాకున్నను, నేనట్లు భావించుకొని యూఱడిల్లెదను.

కమ—అట్లైన నన్నె సంయుక్తగా భావించుకొనరాదా ?

పృథ్వి—కమలాకరా ! ఊరక నన్నేల యాయాసపెట్టెదవు? నీమిత్రుని కోరికం దీర్చి రక్షింపుము !

కమ—సంయుక్తయుండినఁగదా మీసంతాపము శాంతించుట !

పృథ్వి—సంయుక్త లేనే లేదా ! హా ! (అని మూర్ఛిల్లుచున్నాఁడు.)

కమ—అయ్యో ! ఇప్పు డేమిచేయుటకును నాకుఁ దోఁచకున్నది. గురువర్యులు వచ్చువఱకును నే నాకమలాకరుఁడనే యని చెప్పుచు నా నిజస్వరూపముంజూపి యీయన కొక్కింతయూఱటఁ గలిగించెదను. ఇంతలో నాయదృష్టమున నుపాధ్యాయులు రాకుందురా ? (అని నిష్క్రమించి స్త్రీరూపముతో వచ్చి రాజును వీపుపై తట్టి కొంచె మెడముగా నిలిచియుండును.)

పృథ్వి—హా ! సంయుక్తా ! (అని లేచి సంయుక్తంజూచి, ఆనందముతో) ప్రాణేశ్వరీ ! (అని కౌఁగిలించుకొనఁ బోవును.)

సంయు—ఆఁ ! మహారాజా ! ఆగు మాగుము ! నేను కమలాకరుఁడనుగదా ?

పృథ్వీ—ప్రేయసి! వెన్నెల మోసముచేయఁ జూచెదవు? నాఁడు నిన్నుఁ
జూడలేదా? ఏల మఱుఁగు పెట్టెదవు? ఇన్నివిధంబులను బాధిం
పించుచున్న నన్నుఁ జూచుచుండియును నీకుజాలి కలుగదయ్యెనా?

సంయు—(తనలో) అబ్బా! ఎంతని దాఁచుకొందును? గుణసుందరియాసతికి
నెంతకాఠిన్యమును వహింపవలసివచ్చినది! (ప్రకాశముగా)
రాజా! నన్ను సంయుక్తారూపముం దాల్చి మఱచితివిగదా!

పృథ్వీ—ప్రాణేశ్వరీ! ఇంకను మాయలు చేయుచున్నావా! (అని
చేయిపట్టుకొనుచున్నాఁడు.)

సంయు—(వడఁకుచు) నాథా! ఏమనుటకును నాకు నోరాడకున్నది.

పృథ్వీ—హా! నేనెంతకాలమునకు ధన్యుఁడనైతిని!

మ. గొన బాచందనచారుచర్చ లనిలాంకురంబులఁ జిల్కు నో
వనజాతాయతనేత్రి! నీదయినసంస్పర్శంబుసోఁకఁ జొక్కి చూ
చినచోఁ? జక్కెరతోడ నయ్యమృతముక్తసేవింపఁగా నేటికిన్?
నను నాథా! యని పిల్చు నీపలుకు వింటం జాలదే? ప్రేయసీ!

(అని కౌఁగిలించుకొనఁబోవుచున్నాఁడు.)

సంయు—(చేయి వదలించుకొని దూరముగ తొలఁగి తల వంచుకొని
నిలువఁబడును.)

పృథ్వీ—ప్రేయసీ! ఇంకను దయరాదా?

సీ. మలయవాయువులసోఁకులకును వెన్నెల కాఁకలకుఁ
జిక్కి సొక్కక కలఁగుటయును
శుకపికంబులపల్కులకు దప్పునిమ్ముల కులకు
నుక్కడక్కిన కలంగుటయును
సకియరో! నినుగాంచు సమయమునఁ బొడమిన మోహమున వెంపుటకుఁ
జొప్పుదప్పిక కడలుటయును

సెకయూరుపులఁ బుచ్చు । టకు దినంబులు పొచ్చుటకు
సోలి వ్రాలిమ । డంగుటయును
ప్రాణనాయిక ! నీకన్ను । లారఁ గాంచు
ముచ్చటీడనన్ను జాగిలుగక । యుసురులెనయెు !
జలజలోచన ! నీగుండె । తలఁచి చూడఁ
బ్రస్తరమొ ! లోహమో ! వజ్ర । పంజరంబొ !
(అని గడ్డము పట్టుకొని బ్రతిమాలుచున్నాఁడు)
సంయు—(ముఖము మఱలించుకొని) ఆర్యా ! ఇంచుక తాళుము.
పృథ్వి—ప్రాణేశ్వరీ ! ఎట్లు తాళఁగలను ?
చ. నినుఁ గమలాకరుం డనుచు । నేఁ గనుచుం దినముల్ యుగంబులట్లనిశముఁ బుచ్చుచుంటి నక । టా ! మును; పిప్పుడు నిన్ను నిన్నుఁగాఁ
గనుఁగొనఁగా నిమేషము లె । కల్పములై చనకుండెఁ; నెట్లుగా
మనఁగలవాఁడనో తెలుపు । మా ! నినుఁ గౌఁగిటఁ జేర్పకుండినన్ ?
సంయు—(తనలో) అక్కటా ! నేనెంతపాపాత్మురాలను ! మనోహరుని కన్నుఁగప్పి యెంతమోసముచేయుచున్నాను ! నాయస్వతంత్రత నేమని నిందించుకొందును ! దయాళుండగు గురుండు నాహృదయంబెఱింగియు జాగుచేయుచున్నాఁడు. ఇప్పు డేమి చేయుదును ? (అని తల వంచికొనుచున్నది.)
పృథ్వి—(సమీపించి యంజలిపట్టి)
సీ. కొమ్మ ! నీముద్దుప । ల్కులు వెల్లార్పకుండిన
వడి నించువిల్లెత్తి । వంపకుండ
చెలి ! నీకటాక్షంబు । వెలిఁజిమ్మకుండిన
నెలఁదేటినారి మోర్వి । యుంపకుండ
నెలఁది ! నీచిఱునవ్వు । వెలయింపకుండినఁ
గుసుమశరమ్ములఁ । గ్రుమ్మకుండ

తన్వీ! నీయధరామృత మొసఁగకుండినఁ
జిగురాకు బోఁకునఁ జిమ్మకుండ
నుపవనంబును, విరహియు నొక్కచోట
దొరకియుండఁగఁ గనుఁగట్టి దోసకారి
పర్వకుఁడు నిర్దయుం డయి తగులుఁ గాని
యొకనిముసమైన మది నోర్చి యుండఁగలఁడె?

(అని కౌఁగిలించుకొనఁబోవుచున్నాఁడు.)

సంయు—(భయముతో) ఆర్యా! సాహసము తగదు. గురువర్యులు—

పృథ్వీ—(అర్ధోక్తియందే)

క. తరుణీమణిరో! మనగురు
వరుఁ గూర్చి యనుగ్రహింపఁ బుణ్యవరుం డే
గురుఁడై యుండఁగ నెవ్వరి
కొఱకు నిరీక్షించుచుంటి గోలతనమునన్?

(అని పాణిగ్రహణముం జేయుచున్నాఁడు.)

దేవ—(ప్రవేశించి) అయంముహూర్తస్సుముహూర్తోస్తు.

(ఇరువురును నిశ్చేష్టితు లగుచున్నారు.)

దేవ—మీ రింతవఱకు ధైర్యమువహించి యున్నందుల కానందమైనది. నేనును సమయమునకే వచ్చితిని. (ఇరువురును నమస్కరించుచున్నారు.)

దేవ—యువయోర్దాంపత్యో రన్యోన్యానురాగో వర్ధతాం. అనంతర కళ్యాణకృత్యంబుల నిర్వర్తింతమురండు.

(అని నిష్క్రమించుచున్నారు.)

తృతీయరంగము:—సభాభవనము.

[పృథ్వీరాజును మంత్రియును బ్రవేశించుచున్నారు.]

పృథ్వీ—మంత్రిసత్తమా! మనసమరసింహునికడనుండి వర్తమానము లేమయిన వచ్చినవా?

మంత్రి—నిన్నను, ఈదినమునను ఏమియును రాలేదు. మొన్నటిదిన మున థానేశ్వరముకడనున్న నారాయణగంగయొద్ద ఘోరీ బలముతోఁ బిరితివియని తీరంబున మన మీావాహుబలంబు లెదు ర్కొనెననిమాత్రము తెలిసినది.

పృథ్వీ—సమరసింహునకు సహాయముగ మనయొక్కడి సైన్యము నంప వలసియుండు నేమో?

మంత్రి—అవసరమేని పంపెదనని యీవఱకే వర్తమాన మంపితిని. ఎట్టిప్రత్యుత్తరమును వచ్చియుండలేదు. దీనినిబట్టి చూడఁగ మనకు దిగ్విజయము కలిగిన దనియే తోఁచుచున్నది.

ప్రతీహారి—(ప్రవేశించి) సార్వభౌమా! రణరంగమునుండి ప్రచండుఁ డువచ్చి యేలికదర్శనార్థమై ద్వారముకడ వేచియున్నాఁడు.

పృథ్వీ—శీఘ్రముగా నిటు తీసికొని రమ్ము.

(ప్రతీహారి నిష్క్రమించి ప్రచండునితో మఱలఁ బ్రవేశించుచున్నాఁడు.)

ప్రచం—జయము! జయము! సార్వభౌమా!

పృథ్వీ—సమరవార్తలేమి?

ప్రచం—మహామ్మదుఘోరీకిని మనకును జరుగుచున్న స్థానేశ్వరయుద్ధం బున దేవర జయము గాంచితిరి.

పృథ్వీ—(సంతోషముతో) సమరసింహుఁడు మాకు తోడైయుండ జయముల కేమికొదువ? మహాబుద్ధిశాలి మహామ్మదుఘోరీ పూర్ణ ముగా నోడింపఁబడెనా?

ప్రచం—సంపూర్ణముగా నోడింపఁబడియెను. మనసైన్యములోఁ రాదిన యోధులెవరికిని కాలిలో ముల్లైనఁ గ్రుచ్చుకొనలేదు. సార్వభౌమా! మహారాష్ట్ర, గుజరాత్ మొదలగు ప్రదేశములలో ననేకపర్యాయములు జరిగిన రణములం జూచితిని గాని యిట్టి ఘోరసంగర మెన్నఁడును జూచియుండలేదు. ముఖ్య కలంజర మహారాజుతోఁ గావించినయుద్ధమే యుద్ధము. మిగిలి నియుద్ధమే యుద్ధము.

పృథ్వీ—(హర్షముతో) ఏమి యంతఘోరమైనదా?

ప్రచం—బహుఘోరమును, భయంకరమును నగు సమరతంత్రప్రాగల్భ్య శక్తిసామర్థ్యములు నాయందు[illegible] యున్నది.

పృథ్వీ—అట్లయిన నాసంగ్రామోదంతము [illegible] మహాత్మా [illegible] పఁజేయుము.

ప్రచం—దేవా! యవధరింపు. [illegible] దేవర కన్యాకుబ్జమున కేగి యనంతరము సైన్యసహితముగ నట కేగుచుండ షహాబుద్దీన్ మహమ్మదుఘోరీ థానేశ్వరమున విడిసియున్నాఁ డనియుఁ జుట్టుప్రక్కల పట్టణములఁ గొల్లఁ గొట్టుచున్నాఁ డనియుఁ దెలిసి యతివేగముగ నామార్గము పట్టి నడిచితిమి.

పృథ్వీ—ఆ రాక్షసులవలనఁ బ్రజల కనేకబాధలు సంఘటిల్ల నోపు.

ప్రచం—ఆర్యావర్తమున నెప్పుడును బ్రజ లిట్టిబాధల నొందియుండరు మహమ్మదుఘోరీగూడ నిట్టి ఘోరకృత్యములు గావించి యుండఁడని జను లనుకొనుచుండిరి. థానేశ్వరమునకుఁ జుట్టు యోజనద్వయమధ్యస్థిత పట్టణంబు లెల్ల నిర్మానుష్యంబులుగాఁ జేయఁబడియె. ఎందుఁ జూచినను మృతకళేబరంబులు కుప్పతిప్ప

లుగాఁ గానఁబడుచుండెను. దిసలన్నియు రుధిరమయంబులై భయంకరముగా నుండెను.

పృథ్వి—పాప మాప్రజ లెంతిదుఃఖించియుందురో? తరువాత?

ప్రిచం—తరువాత నోదేవా! మ్లేచ్ఛభటసంగోహదావానలోద్ధసీకృత తత్తన్నగరవీథూనజనిత క్రోధాతిరేకంబున మహాసైన్యా బెవ్వఁడు శత్రుదర్శనం బయ్యెడునా?, యెప్పుడాఱ్యానరేణా మ్లేచ్ఛ మొనరింతుమా యని విజృంభించుచు సతిరయంబున నడువ సాగెను.

పృథ్వి—తరువాత?

ప్రిచం—పిమ్మట నోప్రభూ! మధ్యేమార్గంబున భయదప్రితులై గృహనవాసార్థమేగు జనుల కభయదానం బొసంగుచు థానేశ్వర పరిసరంబున కేగుసరికి తత్సమీప పట్టణములయం దల్లరులం గావించు నమ్మ్లేచ్ఛమూకకు మనసేన నెదుర్కొనియె.

పృథ్వి—తరువాత! తరువాత!

ప్రిచం—తరువాత నేమి చెప్పగలను దేవా! కనఁబడిన మహమ్మదీయ భటు నొక్కనినైన బ్రతుక నీకుండఁ బట్టుకొని బంధించి క్రమంబుగ హస్తపాదనాసావశ్రవణశిరఃఖండనంబులం జిత్రవధం గావించుచు బగఁదీర్చుకొనుచుండిరి.

మంత్రి—ఆ క్రూరాత్ములు తమ దారుణమునకు తగినఫలము వెంటనే యనుభవించిరి.

పృథ్వి—తరువాత! తరువాత!

ప్రిచం—అనంతర మోమహారాజా! ఘోరీ రణసన్నద్ధుఁడై నారాయణగంజికడ నుండె నని విని మహారాజతిత్వరితగమనంబున సైన్యంబును నడపించుకొనిపోయి శత్రుసేన కెదురుగ విడిసెను.

పృథ్వి—మహమ్మదీయ బలమెంతయున్నది ?

ప్రిచం—ఇరువది వేల తురుష్కులును [illegible] వేల [illegible] ఇరువది రెండు వేల యాఫ్గనులును గలరు.

పృథ్వి—అబ్బ ! యెంత సైన్యము ! తరువాత ! [illegible] !

ప్రిచం—పిమ్మట సంగరవిన్యాస [illegible] ఉభయ సేనలం బరికించి మహసైన్యము [illegible] దీర్ఘ సేనాధిపతి [illegible].

పృథ్వి—తరువాత ! తరువాత !

ప్రిచం—తరువాత నో దేవా ! [illegible] మహారాజపుత్రుని [illegible] మనుండును, నడిమిభాగమునను [illegible] డును, లోపలితట్టున సమగ్ర [illegible] రక్షణంబు గావించుచుండెను.

పృథ్వి—తరువాత ?

ప్రిచం—అనంతరమో రాజేంద్రా ! [illegible] చూచుచున్న యుభయబలంబులును [illegible] సరంబునం [illegible] హాకాహాకాది వాద్యధ్వనులవలనను, [illegible] యోగోద్భూత [illegible] నంబులవలనను, [illegible] గర్వాలాపంబులవలనను [illegible] దిక్కులును చెవుడుపడియె.

పృథ్వి—తరువాత ! తరువాత !

ప్రిచం—తరువాత నో దేవా ! ఇట్లు [illegible] విధానంబున నాయ [illegible] రాత్రింబు [illegible] యుభయబలంబులు ద్వాదశప్రహరములనుండి ఘోరంబుగ మరునాడు [illegible]

వఱకు కదనక్షోణి నెక్కఁచోఁ జేసి సమరంబు సేయఁబోడంగెను.

పృధ్వి—తరువాత !

ప్రచం—ఇట్లొక్కచోఁ జేరిన గజతురగపదాతి మహావాహినీపదసంఘట్టనోద్ధూతపరాగంబులవలనను, నాళీకాస్త్రజనిత ధూమసముదయంబులవలనను దశదిశలంధీభూతంబులై యుదిదివసనమయం బయ్యె, కోదండధనురకరాలాకృష్ట శరవాలస్ఫురస్థిత రత్ననిచయంబులు నక్కలు ధరింగి విరాజిల్లుచుండ నసూరాత్రినాఁ జూపట్టుచుం దోఁచుచుండెను.

పృధ్వి—(ఆశ్చర్యముతో) తరువాత! తరువాత!

ప్రచం—తరువాత నోస్వామీ! గజంబులును గజంబులును, తురగంబులును తురగంబులును, కాల్బలంబును కాల్బలంబును నొక్కుమ్మడి పైఁబడి యొక్కుమ్మడి నొక్క టికయ్యంబు సేయం దొడంగెను. ఇట్లు భయంకరంబుగ సమరం బొనరించుచుండ నిముసమాత్రంబున రణరంగం బంకిలం బయ్యె. ఆసమయమున పగిలిన కుంభస్థలంబులును, ఖండంబులైన తుండంబులును, చీలిన కర్ణంబులును, చిదురుపలైన దంతంబులును, తెగిన వాలంబులును, త్రెళ్ళిపలాంగూలంబులును, కూలినశరీరంబులును, విఱుగంబడిన ఖురంబులును, చినిఁగిన డొక్కలును, చెక్కంబడిన ఱెక్కలును, పడిన దేహంబులు, భంగంబులైన యంగంబులునై చెడిన గజతురగసమూహంబును, తునిసిన శిరంబులును, నుత్తములైన కరంబులును నొగిలిన మర్మంబులును, నొవ్వంబడిన చర్మంబులునై, చెప్పడినపదాతిజననికాయంబును, తత్సమయసంజనితరక్తధారాప్రవాహంబులం బడి కొట్టుకొని పోవుచుండ భూతప్రేతపిశాచవిహారస్థానంబైన యాపొలికలను భయావహంబై కనుపట్టె.

పృథ్వీ—తరువాత! తరువాత!

ప్రచం—రాజచంద్రా! ఇంతవఱకు నన్యోన్యజయకాంక్షం ఘోరముగఁ బోరుచున్న యీ యుభయసేనలలో మహమ్మదీయవాహిని యిప్పుడు కొంత వెనుదీయఁజొచ్చె.

పృథ్వీ—(గర్వముతో) తరువాత! తరువాత!

ప్రచం—తరువాత నోదేవా! సమరసింహాస్యుఁడేది యగు సమరసింహుఁడు తనకు వెలుపలితట్టున నున్న విక్రమసింహుని సేనలో రహస్యముగఁ గవనతో నెట్టుముట్టి పరిపంథిసేనకు వెనుకతట్టునఁ దాఁకుటకై పంపెను.

పృథ్వీ—(సంతోషముతో) తరువాత! తరువాత!

ప్రచం—తరువాత నో ప్రభూ! ఆ యుగ్రతాత్రి సమయమునఁ శత్రుసైన్యము సమరసింహునితోఁ బోరుచుండ విక్రమసింహుఁడు వెనుకనుండి కవిసి యుక్కెక్కి ప్రగానకై నగుచు నేలవ్రాల్చుచు నిమిషమాత్రములో నాయుధనేటు శత్రుస్రుల ప్రాలికలనికి బలిగొనఁగ.

పృథ్వీ—తరువాత! తరువాత!

ప్రచం—పిమ్మట నోదేవా! శత్రుసేనలో కలకలం బావిర్భవించి యొక్కమాఱుగ సాదులు వెనుదిరుగ నప్పుడు కొంత శంకాకులితస్వాంతులై చూచుచున్న మన సైనికులతో సమరసింహమహారాజు గంభీరస్వరంబున నిట్లనియె, "ఓహో! ఆర్యయోధులారా! ఈక్రూరరాక్షసుల ఖండించుటలో నింతయు శంకింపకుఁడు. ఈనిర్దయు లొనరించిన దారుణకృత్యముల నింతలోనె మఱచితిరా? గో స్త్రీ శిశువధామహాపాతకులైన వీరి నెట్లు శిక్షించినను పాపంబు లేదు. లెండు! వైరుల ఖండఖండము

ములుగ ఖండింపుఁడు ! దేశముం గాపాడుఁడు ! ఏలిక ఋణ. ముం దీర్పుఁడు. " అని సేనలను హెచ్చరించెను.

పృథ్వి—తరువాత !

ప్రిచం—అనంతర మోదేవా ! అట్టి మ్లేచ్ఛదారుణాక్రోశోద్బోధక వాక్యంబుల శత్రువాహిని కీవలావలనున్న మనబలంబులు విని రోషపూరిత స్వాంతంబుల భీమగజంబులు ఘోరమర్దనముల చిద్రుపలు సేయుచుండి వడి నెక్కు మ్మంగ శత్రుసేనల నుఱుమా డుచుండ భీతచిత్తులై చేయునది లేక యవనులు విఱిగిపాఱఁ జొచ్చిరి.

పృథ్వి—తరువాత ! తరువాత !

ప్రిచం—పిమ్మట నోప్రభూ ! పరిపంథిచమూసాగరంబున సైనికజలం బివ్విధంబున నింకిపోవ కూరరయోధ గ్రాహంబులబ్రతుకు బయటం బడియె.

పృథ్వి—తరువాత !

ప్రిచం—తరువాత నోమహారాజా ! చెదరిపోయిన సైన్యములం బురి కొల్పుచుఁ, గుతుబుద్దీనును, గోరీయును ముందు మిగిలి రణము సేయుచుండఁగ, వాఁకలిగొన్న సింగంపుకొదమలు మత్తమాతంగ దర్శనంబున హుంకరించి గర్జించుచుఁ బైఁబడు పోలిక, కర్ణుండు కుతుబుద్దీనుని, సమరసింహుండు తురుష్కప్రభుని డీకొనిరి.

పృథ్వి—తరువాత ! తరువాత !

ప్రిచం—తరువాత నోప్రభూ ! అటుల డీకొనినయోధు లిరువురు నన్యోన్య క్రోధాతిరేకంబున మిన్నుమన్ను లరయక వైరివధత్వ రాయమాణమానసులై భీభత్సంబగు రణంబు సేయుచుండ, సమరసింహుండు గసిమసంగి మనబలంబుల నోసరించుకొని

ముందునకు నడచి యీతురుష్కాధము నిప్పుడ మట్టుపెట్టెదం
గాక యని శత్రుసేనారణ్యంబు దహియింపం దొడంగెను.

పృథ్వీ—తరువాత !

ప్రచం—తరువాత నో దేవా! సమరసింహుం డట్లెదుట నున్న సేననం
తను గడతేర్చి శత్రుపీడాజనితక్రోధావేశంబున నయనంబు
లరుణకాంతి వహింప, భ్రూలతలు ముడివడ, నోడు గఱచుచు,
"ఓరీ! నరాధమా! కవాటవిహీనగృహాంగణంబుగ జొరంబడు
శ్వానంబుచాడ్పున యోధవరు లెవ్వరును లేనితఱి, నిరపరాధ
ప్రజానిరోధం బొనరించిన మహాపాతకంబునకుం దగినఫలం
బిప్పుడ యనుభవించెదు గాక! దేశద్రోహియగు జయచంద్రు
నితోం జేరి నిక్షేపం బపహరింపం దలంచినపుడును లాహోరు
నాత్మవశముచేసి ఘోరునకు పాఱిపోయినపుడును, నీయార్యా
వర్త రాజపుత్రుల బలపౌరుషంబులు చవిచూచియు సిగ్గులేక
మరల మాక్రోధాగ్నికి శలభంబుపోలిక నేల యరుదెంచితివి?
నేఁటితో నార్యావర్తమును, ఘోరును, నిర్మహమ్మదీయ
మగును గాక!" అని కఠోరముగా వాక్రుచ్చెను.

పృథ్వీ—(సంతోషముతో) సెబాస్. బాగుగ వాక్రుచ్చినాఁడు. తరు
వాత తరువాత!

ప్రచం—తరువాత నో నృపాలచంద్రా! ఆమాటలకుం గినిసి ఘోరీ,
"ఓరీ! వృథావాగ్డాంబరా! అసంబద్ధప్రలాపా! మహ
మ్మదీయ వంశోత్పన్నుం డరివిదళనకార్యంబు, ఆయుధంబుచేం
గాని వాతజాతాంబుదకణంబుచే నెప్పుడు నొనర్పండు." అని
పలికి తనసైన్యమును బురికొల్పుచు ముందునకు వచ్చెను.

పృథ్వీ—తరువాత! తరువాత!

ప్రచం—తరువాత నో దేవా! పట్టరానిక్రోధంబున సమరసింహమహా

రాజు "ఓరీ! క్రూరచండాలా! అరివిధ్వంసం బొనరించునది యాయాధమో, అంబుజకణమో యిదిగో నిప్పుడే చూతువు గాని" యని పలుకుచు తనకడనున్న నాళీకాస్త్రం బాతనిపై వేసెను.

పృథ్వి—తరువాత! తరువాత!

ప్రచం—అనంతర మోరాజచంద్రా! తదస్త్రంబు శిరంబున గాఢంబుగ నాట గీపెట్టుచున్న గజంబుతోఁగూడ నాతఁడట్టె నేలం గూలెను. పరిపంథిబలంబుల "చచ్చె, చచ్చె" నను నాహాకారంబులును, మనబలంబుల "జయము జయ" మను నట్టహాసంబులును నొక్కుమ్మడి వెడలె. కర్ణవిస్ఫోరణ మొనరించు కుతు బద్దీయుచు మిగిలిన భటులను ప్రభురక్షణాయత్తచిత్తంబులం నావంకకుం బోయిరి.

పృథ్వి—తరువాత! తరువాత!

ప్రచం—పిమ్మట నోమహాప్రభూ! ఒకింత సేపున కటుచుట్టువారున బలంబుల మఱల నెదుర్కొన నేగి, యయ్యస్త్రం బరివిజయ సాధకంబుగామి యెఱింగి సమరసింహమహారాజు వెండియు రణంబునకై మనసేనలం బురికొల్పెను.

పృథ్వి—తరువాత! తరువాత!

ప్రచం—అట్లత్యుత్సాహంబుతో మహమ్మదీయ సైన్యంబును నిరవశేషంబు గావించి చూచునప్పటికి "తదధీశు లెచ్చటను గానఁబడరైరి. తత్సమీపవిపినంబులు శోధింప వారు కనఁబడలేదు గాని దేవా! మఱియొకవిశేష మెఱుఁగఁబడియె.

పృథ్వి—(ఆత్రముతో) అదియేమి?

ప్రచం—మహాప్రభూ! దేవరకు గర్భశత్రువగు జయచంద్రుఁడు ఘోరీసహాయముఁ గోరి వ్రాసినయుత్తర మొకటి దొరకినది.

తృతీయాంకము.

దానిఁ దమ కన్నోజ మహామహారాజు నాచే నిచ్చి పంపి వారు ససైన్యులై జయభేరీతోడఁ జిత్తూరునకు ప్రయాణమై యేగిరి (అని జాబు నిచ్చుచున్నాఁడు.)

పృథ్వి—మంత్రివరా! దాని నందుకొని చదువుము.

మంత్రి—(పుచ్చుకొని చదువుచున్నాఁడు.)

“ హజరత్ షహాబుద్దీన్ మహమ్మద్ ఘోరీగారికి—

అయ్యా!

ఆర్యావర్తనమునకు మేటిహిందువనని గర్వించుచున్నట్టి సంచరించుచున్న పృథ్వీరాజు నణంచవలె ననెడియుద్దేశముతోఁ గొంతసైన్యమ నిటఁ జేర్చి యంతన కనువగుయత్నము చేయుచున్నారని వినుటచే తయు సంతసించితిని. చిత్తూరుప్రభువగు సమరసింహుని సాహాయ్యమున్నంతవఱకు సామాన్యులు కాతఁడు జేయుఁడనుట యెల్లరకును దెలిసినదియే. పృథ్వీరాజు నాకు బలవద్వైరి యని మీకు దీవఱకే తెలియుండును. నాగారాబుపట్టిని హరియించుట చేనుగా నాకతఁ డెన్నిగ నెగ్గు చేసినప్పటివలనఁ దొంటికంటె సైరింపరానివాఁడయ్యె. మన కిప్పుడును బ్రయత్నము లొక్కటియె గాన నుభయులమును జేసా కార్య మతిసులభముగ నగు నని నాకుఁ దోఁచెడిని. సమరసింహుడు పృథ్వీరాజునకు సహాయము రాకుండునట్లుగా చెలికొముకితట్టుకఁ గాకొని యుండవలయును. వారిద్దరు గలిసికొనినను మనయిరువురు సేననోంపజాలరని నానమ్మకము. మీతలంపును బ్రత్యుత్తరమూలమున వ్యక్తీకరింపఁ గోరెద. సమక్షమున దక్కిన విషయములు మాట్లాడునవచ్చును. మీయభిప్రాయమునకు వ్యతిరేకించువాఁడను గాను.

ఇట్లు

జయచంద్రమహారాజు.

పృథ్వీ—ఏమీ! ఈజయచంద్రుని దౌష్ట్యము! ఈతని నేమిచేసినఁ
బాప మున్నది? ఔరా! దేశద్రోహీ! యెంతపని తలపెట్టి
తివిరా? సంయుక్త నెంచి ప్రాణములతో మన నిచ్చినాదులకా
యీద్రోహచింత? కానిమ్ము. మంత్రి! మనమిప్పుడేమి చేయ
వలసియుండును?

మంత్రి—ఏమి చేయుట కేమున్నది? ఆత డిప్పు డేమి చేయఁగలఁడు?

పృథ్వీ—ఆర్యావర్తమున నిలువ నీడలేక పాఱిపోవుచున్న ఘోరీ
యితని కేమిసహాయ మొనరింపగలఁడు? అయినను నితనిఁగూర్చి
యుపేక్షింపరాదు. ఈవిషయమాలోచించుటకు మాసమర
సింహు నొకసారి యిటకు రమ్మని వార్త నంపుము.

మంత్రి—చిత్తము. జయచంద్రునికడకుఁగూడ నొకదూత నంపుట
యుచిత మని నాయభిప్రాయము. ఏమి సెలవు?

పృథ్వీ—ఎందులకు?

మంత్రి—మిత్రభావము వహింపు మని బోధించుటకు.

పృథ్వీ—మంత్రివరా! యెంతవెఱ్ఱివాఁడవు? అతం డంతసద్వృత్తి
గలవాఁ డైన నిట్టియుపద్రవము లేల సంభవించును?

మంత్రి—అతఁడు వినకున్న పోనిండు. మనపై నేమి ముంపదు.

పృథ్వీ—అట్లే చేయుదము. ఈప్రచారునకుఁదగినబహుమాన మొసఁగి
పంపుఁడు. మనవిజయవార్తఁ బ్రకటింపుఁడు.

(అని నిష్క్రమించుచున్నారు.)

చతుర్థరంగము—స్థానేశ్వరపరిసరారణ్యము.

[మహాబుద్దీన్ మహమ్మదుగోరీయును, కుతుబుద్దీనుఁడును ప్రవేశించుచున్నారు.]

మహా—ఆహా! మన కిప్పు డెంతటియవస్థ పట్టినది! ఇఁక మనము ఆఫ్ఘనిస్థానమునకుఁ బోవుటయేనా గతి? ఎప్పుడో ఘజనీ సంపాదించిన లాహోరునుగూడఁ బోగొట్టుకొంటిమి.

కుతు—ఇంతవఱకు మన మార్యావర్తమున నిలువఁగలమను నాస కనఁబడుట లేదు. అయిన నింతటితో మన మధైర్య మొందఁ బనిలేదు.

మహా—ఆర్యావర్తమున మహమ్మదీయపాలనము స్థిరపఱుపవలె నను మనమనోరథము లన్నియు నిష్ఫలము లైపోయెనా? పాపము! నిష్కారణము ఖుస్రుమల్లికును వధించి లాహోరును లాగికొని తుద కది తుచ్ఛులగు నీయార్యుల చేతఁ బెట్టవలసి వచ్చినది.

కుతు—ఔను. ఆఫ్ఘనిస్థానమున పలికపూర్వులగు అల్లాయుద్దీన్ వారిచేఁ దఱుమఁబడి యిటఁజేరి కాలము గడపుచు ఘజనీకీర్తిని నిలువఁబెట్టినవానిం జంపి తుద కాఫ్ఘనిస్థానమున కంతకును నపకీర్తిఁ దెచ్చినవార మైనారము.

మహా—ఆరాజపుత్రుఁడు పలికినవీరవాక్యములఁ దలంచుకొనిన నాహృదయము దహించుకొని పోవుచున్నది. ఎన్నిపాట్లు పడినను నాతనిఁ గడతేర్చి నా పగ తీర్చుకొందునుగాక.

కుతు—మన మిప్పుడు ఘోరునకుఁ బోయి తగినయత్నములతో నిఁకొకసారి వత్తము.

మహా—వచ్చుటయే కాదు. ఎదుర నిలిచె నేని క్షత్రియుఁ డన్నవానినెల్ల రూపుమాపవలయును. ఆర్యావర్తమునఁ బౌరు

మన్నశబ్దమును నాశనముచేయవలయును. చరిత్రకారులు, షహాబుద్దీన్ మహమ్మద్ ఘోరీ ఆర్యావర్తము నాక్రమించి ఢిల్లీసింహాసన మధిరోహించె నని చరిత్రలలో లిఖింపవలయును. అటుగాకున్న ససైన్యముగా రణరంగమున వీరమరణంబు నైనఁ బొందవలయును. ఇంక మనకిదియే కర్తవ్యము.

కుతు—ఏలిక దలంచుకొనిన నీపని యెంత?

షహా—(క్రోధముతో) ఔరా! రాజపుత్రుల బలపౌరుషములఁట! శౌర్యాగ్ని యఁట! ఆదంభప్రలాపులనాలుక ఖండఖండములుగఁ జేయువఱకు నాక్రోధమునకు శాంతి యెక్కడ? కానిమ్ము. ఇప్పు డెందులకు. సేనానీ! ఈదేశమున రాజులయంతఃకలహము లెట్లున్నవి?

కుతు—అవియును నంతకంత కభివృద్ధి నొందుచున్నవి. కన్యాకుబ్జనగరాధీశ్వరుండగు జయచంద్రునకును పృథ్వీరాజునకును గల వైర మంతకంతకు హెచ్చుచున్నదని తెలియుచున్నది.

[ఒకపురుషుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

పురు—(తనలో) సేనకుఁ జేలికఋణమును దీర్చుటకు సమయ మిది యేగదా! (ముందు చూచి) ఇదిగో! వీ రెవ్వరో మహమ్మదీయులవలెఁ గన్పట్టుచున్నారు. సుల్తానిక్కడ నుండనోపు. అక్కడి కేగెదనుగాక. (నడచుచు పరీక్షించిచూచి) ఇతని లక్షణములను జూడ సుల్తానువలెనే కన్పట్టుచున్నాఁడు. (ప్రక్కకుచూచి) ఇదిగో! ఆతని సేనాని కుతుబుద్దీనుఁడు సందేహము లేదు. సమీపించెదను. (సమీపించి) సలామ్ దేషో మహారాజ్.

షహా—నీ వెవ్వఁడవు?

పురు—అయ్యా! నేను కన్యాకుబ్జనగరనివాసుఁడను. ఆమహారాజు మీకిమ్మని నాచేనొకయుత్తర మంపినాఁడు.

షహ—(సంభ్రమముతో) ఏదీ యుత్తరము?

పుర—అదియే నేను మా [illegible]

ఆయుత్తరము దైవగతిచే శత్రు [illegible]

షహ—ఏశత్రువులచేత?

పుర—మీవారుప్రభు [illegible]

షహ—నీవెటుల వచ్చితివి?

పుర—నన్ను వధింపవలెనని [illegible]

పోయి యడవులం [illegible]

జేరఁగంటిని. లేకున్న [illegible]

దర్శించియుందును. ప్రభు [illegible]

యుందును.

షహ—ఔరా! దురాత్ము [illegible]

వ్రాసెనోగదా! [illegible]

పుర—అందలివిషయము [illegible]

ములనుమాత్రియు [illegible]

షహ—ఏమని?

పుర—పృథ్వీరాజును జయిం [illegible]

ప్రచండవాహి [illegible]

సింహుని [illegible]

కును పృథ్వీరాజును [illegible]

నిష్పక్షపాత దేవర [illegible]

వచ్చెదననియు, ఉభయుల [illegible]

వేఱ యొక్కసారి [illegible]

జయింపవచ్చుననియు, [illegible]

షహ—అరరే! యింవార్త [illegible]

నిక్కడనే మట్టుపెట్టి యుందుముగదా! (సేనానివంకఁ జూచి) మన మిప్పు డేమిచేయుదము ?

కుతు—కర్తవ్య మొకజాబుమూలమున తెలియఁజేయుదము. శీఘ్రముగ మనదేశమునుండి యిప్పుడే మనసేనల నెల్ల రప్పించవలయును. ఇంతకంటె మనకు సమయము దొరకదు.

మహా—మంచిది. అట్లే చేయుదము. ఆలోచించి తగినయుత్తరము వ్రాసి యాతనిచే ననుపుదము.

కుతు—మనము మనసేనయున్న ప్రదేశమునకుఁ బోవుదము. అక్కడనే తక్కినయోధులతో యోచింతము.

మహా—సరియె. పురుషవర్యా! నీవును మాతోరమ్ము. ప్రత్యుత్తరంబును వ్రాయించి యిచ్చెదము.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

శ్రీరామచంద్ర.

సతీసంయుక్త.

చతుర్థాంకము.

ప్రథమరంగము—జయచంద్రునిసభాభవనము

[జయచంద్రుఁడు, అనలవరుఁడు, పురహితుఁడు, మంత్రి ప్రవేశము.]

జయ—మంత్రీ! మనవార్తాహారి యింకను రాలే దేమి?

మంత్రి—ఎందుచేతనో యింకను రాలేదు. మ్లేచ్ఛులకును, సమరసింహునకును, రణము జరుగుచుండె నని యొకవార్తఁ విన వచ్చినది. అందుమూలమున సమయము కొఱకు వేచియుండును. వాని కాలస్య మయ్యె నేమో?

[ప్రతీహారి ప్రవేశించి]

మహాప్రభూ! సుల్తానుకడ కేఁగినభటుఁడు వచ్చి ద్వారముకడ వేచి యున్నాఁడు.

జయ—శీఘ్రముగఁ గొనిరమ్ము.

ప్రతీ—చిత్తము. (అని నిష్క్రమించి భటునితోఁ బ్రవేశించును.)

భటు—మహారాజా వందనము. (ఉత్తరము నిచ్చుచున్నాఁడు.)

జయ—ఆలస్య మయ్యె నేమి? మంత్రీ! చదువుము.

మంత్రి—(ఉత్తరము విప్పి చదువుట నభినయించి) "జయచంద్రమహారాజుగారికి—మహాబుద్దీను మహమ్మదుఘోరీ వ్రాయువిన్నపము. ఆర్యా! తాము శత్రుజయోపాయములం దెల్పుచు నా కొకయుత్తరము వ్రాసితి రనియు, నది మార్గమధ్యమున

సమరసింహునిచేఁ బడెననియు, వారిం దప్పించుకొని వచ్చితి ననియు నెఱింగించుచు నీభటుం డందలివిషయములను క్లుప్తముగఁ గడం దెలిపినాఁడు. ఈభటుఁడు వచ్చునఱకే మాకిట ఘోరరణము జరిగి యంటె తుదకు మాకొకింతుక పరాజయము సంఘటిల్లినది. అయినను, ఇంతటితో మే మధైర్యమును జెందలేదు. తిరుగ నాఘగ్గరస్థానము నుండి యపరిమితసైన్యముతో నెత్తి రాఁదలంచితిమి. మఱల నీపానిపయుద్ధ మెచ్చట నెప్పుడుజరుగునో మొదలయినవిషయములు మీకెఱింగించెదను. తాముగూడ నప్పటికి ససైన్యముగా విచ్చేసితిరేని మనము శాత్రవుల మట్టుపెట్టఁగలము. మన మిరువురమును గలసితిమేని మనల జయించువీరుఁడుండఁడు. ఇవే అనేకసలాములు.

ఇట్లు ఘోరీ.

జయ—(కోపముతో) చూచితిరా! శత్రువుల కౌర్యము! నాయుత్తరము నపహరించిరఁట! ఎంతఘోరము! మంత్రీ! ఇంక నేదియో వారితో మైత్రిం దలపెట్టుచుంటిని.

అనల—ఆర్యావర్తమున కెల్ల మేటిపేరఁగను తానే యని గర్వాంధుఁడయి మిన్ను మన్నుఁ గానక సంచరించు సమరసింహుఁ డేమి చేయ సాహసింపఁడు?

పుర—ఈసారి యన్నియు నణఁకును గదా!

జయ—(సామంతులవంకఁ దిరిగి) మనకు షహబుద్దీన్ మహమ్మదు ఘోరీ సహాయము లభించినది.

గీ. మీర లిప్పుడు పూన్కితో మెలఁగవలయు
సమయ మెడలిన శత్రువు సాధ్యుఁ డగునె?
పగర సాధింపఁ దగిన యుపాయ మిపుడు
మనకు లభియించె రాజకుమారులారా!

అనల——రాజచంద్రా!, తా మీవిషయమును మఱల నేలుగ నడుగుట నక్కఱలేదు.

ఉ. ఎప్పుడు వేళ యానను రణంబున [illegible] నద్భుతము పృథ్వీరాజ నీ
మెప్పు డడంతు మాచును నిరీక్ష గనుచున్నఁగ నీకెలాగ మా
కిప్పటికిన్ లభించె విదు మిగిను ప్రాణము [illegible] ? నా
క పృథ్వీసుఁడా! మనఁగి నర్మా [illegible].

మంత్రి——దేవా! ఈవిషయమును నానేక పర్యాయములు [illegible] ప్రసంగించి చేవరకు వినుచు [illegible] యున్నాను. [illegible] నన్నిక నోకసారికూడ నాప్రార్థన [illegible] వినుడు.

జయ——శత్రుపక్షమున సహాయులను వారించు [illegible] వినియెదను. వారిని [illegible] చెప్పు [illegible] నాకు వినఁబడెను.

మంత్రి——రాజచంద్రా! పుట్టినప్పటినుండియు, నీయున్నతి కోరుచు నీకై ప్రాణములైన నర్పింపసిద్ధముగానున్న నేను సర్వదా హితము చెప్పుచుంటినిగాని వేఱుకాదు.

ఉ. మానవనాథ! నాహితపు మాటలు నీకు విషంబులయ్యెఁ గా
లానుసరంబుగాఁ దెలియ నాడుటకాని విరోధపక్షమే
నూనివచింపలేదు భవదోదనముం దినుచుంట నింతగాఁ
బూనివచింపఁగా వలసెఁ బోలను మ్లేచ్ఛులపొం దొకప్పుడున్,

[ప్రతీహారి ప్రవేశించి]

మహాప్రభూ! ఢిల్లీ నగరాధీశుండగు పృథ్వీరాజుకడనుండి ప్రసన్న చంద్రుఁడువచ్చి ద్వారముకడ వేచియున్నాఁడు.

జయ——పృథ్వీరాజుదగ్గరనుండియా? ఏమివింత! త్వరితముగాఁ గొనిరమ్ము!

ప్రతీ——(నిష్క్రమించి ప్రసన్నచంద్రునితో మఱల ప్రవేశము.)

జయ—ప్రసన్నచంద్రా! కూర్చుండుము. చక్రవర్తిగారినివిడిచి యేమి యిటుల దయచేసితివి ?

ప్రస—ఆయనయానతిచే దేవరకడకు వచ్చితిని.

జయ—ఆయన మాకడకంపెనా ? మాకడకు ?

ప్రస—చిత్తము. తమకడకేపంపెను.

జయ—ఏమిదింత! ఎందులకు ?

ప్రస—తమతోఁ గొన్నివిషయముల ముచ్చటింపఁగోరి—

జయ—ఏమివిషయములు ?

ప్రస—రాజకార్యవిషయములు.

జయ—ఓహో! రాయభారముం గొనివచ్చితివా ?

ప్రస—ఔను. అందుకొఱకే వచ్చితిని.

జయ—రాయభారమేమని ? కన్యాకుబ్జమునువిడిచి యడవులవెంట నేఁగుమనియా ?

ప్రస—రాజచంద్రా! అట్టి యమంగళకరసనాక్యము లేల వాక్రుచ్చెదవు. మా మహారాజు మీతో మైత్రియొనరింపఁగోరి నన్నుమీయొద్ద కనిపినాఁడు.

జయ—ఏమి? మీసార్వభౌమునికి మాపై నింతయనుగ్రహముపుట్టినది.

ప్రస—అగ్రహానుగ్రహముల కేమిగాని రాజేంద్రా! ఆఁబోతులు డీకొన లేఁగలపాదములు విఱిగినట్లు మహారాజులు మీరిరువురుం బోరాడుచుండఁ ప్రజలిప్పు డెన్నఁడెఱుంగని యిడుమలంబడుచున్నారు.

అనల—ఈపెటి మీరాజున కెఱింగింప లేకపోయితివా ?

ప్రస—ఆయుద్దేశ ముభయులకునుండవలెనుగాని, యొక్కరికున్న నెట్లుకొనసాగును.

జయ——మీఁదుమిక్కిలి కయ్యమునకుఁ గాలుద్రువ్వినది మేమేయని చెప్పుచుంటివా ?

ప్రిన——ఈవైరమునకుఁ గారణము మీయనుగారు, మారాణిగారును ప్రజల దురదృష్టమే కారణము.

జయ——అట్లేలయగును? మాకు రాఁదగినరాజ్యమునుహరించి మాపైఁ గయ్యమునకుఁ గాలుద్రువ్విన మీరాజే కారణుఁడు. శత్రువు మీఁదిమీఁదికిం ద్రొక్కుకొనివచ్చుచుండ క్షత్రియుండైనవాఁ డెవ్వఁడు నూరకుండఁజాలఁడు గదా!

ప్రిన——భూవరా! ఢిల్లీ రాజ్యము తోమరవంశమునఁ గడపటిప్రభువగు అనంగపాలునిచే నతనికీయబడినదియే గదా! అందతఁడు హరించిన దేమున్నది.

సీ. అశ్వమేధంబున కంతరాయంబుగా
హయమును హరియించి యడఁచినప్పుడు
సామవాక్యముల నశ్వము నొప్పగింపక
పోరాట మాడంగఁ బోరినప్పుడు
రణమున నోడియు రాజసూయమున నా
తని నవమానింపఁ దలఁచినప్పుడు
అతని శిలావిగ్రహము చేసి సభలోనఁ
బరిహాస మొనరించి కెరలినప్పుడు
గీ. తలఁచిచూచిన నెట్టివారలకునైనఁ
దెలియదే నీకడనె తప్పు గలదటంచు ?
ఇవ్విధి దురంబునకుఁ గాలు ద్రువ్వుచుండ
నుత్తమక్షత్రియుండోర్చి యుండఁగలఁడె ?

మహారాజా! ఇవి యన్నియుం బ్రసంగవశంబున నుడువవలసి వచ్చెను. కడచిన దానిని మఱల మఱలఁ దలంచుకొనుట మఱింతకోపకారణమే

యగుచుండును. అయినదేమో అయినది. గతకాలసేతుబంధనము ప్రయోజనములేనిది. ఇకనైనను ద్వేషమును ద్రోసిపుచ్చి మిత్రభావమును వహించుటమీకును, వారికిని, దేశమునకునుగూడ శ్రేయస్కరము. మహారాజుగారి సందేశముకూడ నిదియే.

అనల—మహారాజా! నిన్న మొన్న సింగారాజుశక్తిని హరించి సకల సైన్యమును నాశనముచేసి కారాగారనివాసమొనరించినాఁడు ప్రాణావశిష్టునిగాఁ జేసిపోయినవానితో మైత్రిప్రసంగమేల?

మంత్రి—అవియన్నియు మరల నేలత్రవ్వెదరు? ఈప్రసన్నుండను నుడివినట్లు మైత్రి గలిగియుండుట మీకును, లోకమునకుంగూడ మేలు గలిగించును.

జయ—(కోపముతో) ఆపలువ గాయములఁ గలిగించిన శత్రువుల మఱచెదమన్న మఱపునకు వచ్చునా? ఇట్లు పలుకుచుండ వినఁగొలఁది నాశరీరమునందలి రక్తమంతకంతకు వేఁడియెక్కి నాహృదయమును దహించివేయుచున్నది.

ప్రస—నృపాలచంద్రా! సకలరాజలోకసమూహమున సీతనయయే యాతని వరించెను. కాని యాతఁడానాఁడు రాక్షసవిధిని గైకొనలేదుగదా! ఇంచుక నిష్పక్షపాతబుద్ధితో విమర్శించిన నాతని యెడఁగాని, యామెయెడఁగాని నింతైన దోషముగాన్పింపదు. ఆమెకట్టి స్వాతంత్ర్యము మన పూర్వాచారముగ మీరొసంగినది కాదా? పూర్వవైరమును వీడితేని మీకిరువురకు నిర్మూలముగాఁ ద్రోసిపుచ్చెదమనినను సాధ్యముకాని దృఢసంబంధమేర్పడినది. మహారాజా! పుత్రికావాత్సల్యమును మనసుననిడి యొకింత యాలోచించుకొనిన నీయాగ్రహమంతయు నిర్మూలమైపోగలదు. నీముద్దుతనయ నీతో విన్నవింపుమనిన వాక్యములను వినుము.

సీ. ఎవఁడేని గాంగాబ్ధముననుత్తి పెంచిన
తనుజాతుపై దయఁ దలఁపుమయ్య!
సగర్భమునఁ బుట్టి నీకు బుద్ధులు చెప్ప
నేర్చు సోదరులకు మన్నింపుమయ్య!
ఢిల్లీశ్వరుం డిక్కు డల్లుఁడయ్యెను గానఁ
బాంధవీ సఖ్యంబుఁ బడయుమయ్య!
ఇరుప్రక్కలిఁ దలం హింసించుచుండురయేని
తురకలకును సందు దొరకునయ్య!
గీ. వైరము పరస్పరంబును వలదయ్య!
ఆర్యభూమిజనుల నేత లార్యుఁడయ్య!
చెడుగు పగవారికిఁ జెప్పి చేయకయ్య!
కరుణఁ జూపుఁడు మీదే నమస్కారమయ్య!

ఢిల్లీ రాజ్యము నీగారాబుపట్టికి నరణముగ నిచ్చిన నియమమున్నది. లేక అతఁడు నీకా రాజ్యమంతయు నిచ్చివేసిన నిచ్చివేయవచ్చును. ఎన్నివిధములఁ జూచినను వైరకారణ మింతేనియును లేదు.

జయ — ఏమీ! ఈకులట లేనిమాటలు! రాజ్యము నాకొడిచ్చువాఁడవు, నేను పుచ్చుకొనువాఁడనునా?

మ. బలవద్వైరి మతంగసింహులు, రణప్రౌఢక్రియాపటుల్, అ
త్యలఘుప్రాభవ ధైర్యశౌర్యవిభవోపాయుల్, జగద్వ్యాప్తకీ
ర్తులు సంగ్రామజితాఖిలారి బలయోధుల్, రాష్ట్రకూటోద్భవుల్
తత్కులజుల్ క్షాత్రముదాలియుండ దహనాకోశకుల్ ప్రతాపించినన్?

పుర — అక్రమముగా భుజాబలదర్పముచే నపహరించిన ఢిల్లీ రాజ్యమును ఇప్పుడు సంయుక్త కరణా మిచ్చితి ననుకొనుట పొంగొట్టుకొనిన ధనము నపహరించినవానికి దానమిచ్చితి ననుకొనుట వంటిదే. సిగ్గు! సిగ్గు!

మంత్రి—ద్వేషభావమును త్యజించి మైత్రి కలిగి యుండవలెనను తలంపుకలవానికిది మంచిదిగాఁ గాన్పించునుగాని, లేనివానికన్నియును వెఱ్ఱిగానే తోఁచుచుండును.

అనల—చిన్నతనమునుండియు నీతనియన్నము దినుచు నీకడఁ బెరిగి, సమయము వచ్చినప్పు డెప్పుడును శత్రుపక్షమున నే మాటలాడుచుఁ గయ్యమున్న నెఱుకఁజేయు శింశికిపూర్వ వగునీకుఁ దక్కఁ దక్కిన యందఱికి నిది వెఱ్ఱిగానే కాన్పించుచుండును.

మంత్రి—ఔను. కేవలాసూయాపరవశులగు మీవంటివారికిని, మీవంటివారిబోధనలు వేదవచనములుగా వినువారికిని ఎంత మంచి విషయము లైనను చెడ్డవిగానే కాన్పించును.

ప్రస—రాజేంద్రా! నీకడఁ జేరి నీపక్షమున మాటలాడుచున్నారని వీరిమాటలు విశ్వసింపకుము. వీ రందఱును పృథ్వీరాజుచే నోడింపఁబడి యెట్లయిన నీసహాయమునఁ బగఁదీర్చుకొనఁ జూచుచున్నారు. ఇది యంతయు బాగుగ నెఱుఁగుదుము. ఇదిగాక మన దేశమునకుఁ బరమవిరోధులగు మ్లేచ్ఛులతోఁ మైత్రి నొనరింపఁ జూచుచున్నావఁట! సర్వధర్మములు నాశింపఁగలవారట్టి దుష్కార్యంబు నొనరింపుట కేవలమనుచితము. ఆర్యావర్తమున నిలువ నీడదొరకనప్పుడే తురుష్కులు చేయు దుండగములకు మేరలేదు. అట్టిచో నీవు వారికిఁ దోడైన నింక నార్యావర్తము గతి వేఱ యడుగవలెనా? పృథ్వీరాజును జయింపఁగోరి నీవా వేళ వారిసహాయమును గోరుచున్నను, వారియుద్దేశము మాత్రమది కాదు. అన్యోన్యకలహమున నొకపక్షము నాశమొందినపిదప రెండవపక్షము నవలీలఁ జయించి యార్యావర్తమున మహమ్మదీయరాజ్యమును స్థిరపఱుపఁదలంచుచున్నారు. కాన, నీవైనఁ దయచేవారు వచ్చుటలేదు. నామాటనమ్ముము. ఆక్రూరాత్ము

చతుర్థాంకము.

మొక విశ్వాసఘాతకుడు. మహారాణీగారు నీయొద్దనున్న

మాని పలికిన వాక్యములు వినుము.

జయ—(హేళనముగా) చక్రవర్తిగా రేమనిరి?

ప్రస—అయ్యా! ఇవి చక్రవర్తి వాక్యములు—

"సీ. మనకు బంధుత్వ మగ్నిసుగాన నింకనైన
వైరభావంబును వదలుకొనుము!
తెలుగునాడి తనవంతు తగవు లాడకయుండ
వేగంబ సంధి గావించుకొనుము!
తరతరంబులనుండి తరలివచ్చుచునున్న
నీగౌరవంబును నిలుపుకొనుము!
మనదేశమున [illegible] యైన [illegible]
[illegible] కొనుము!
గీ. [illegible] !
[illegible] !
[illegible] !
[illegible]"

అనల—(నిర్లక్ష్యముగా) [illegible]
[illegible]
[illegible]

జయ—ఇట్టి యుపాయముల చేతను ఇట్టి [illegible]
[illegible]
[illegible]

ప్ర—[illegible]
[illegible] కలిగినదా? [illegible]

[illegible] !

అవల—లేకున్న నిజముగా సత్వగుణమనియే తలంచితివా ?

ప్రిస—మహారాజా ! ఈతురుష్కుల బలశౌర్యములు మారాజీవల కెఱుంగనివికావు. నిన్నగాక మొన్న నలువదివేల సైన్యములతో నెత్తివచ్చిన ఘోరీ సమరసింహునిచే నోడింపఁబడి పిక్కబలము చూపెనని యెఱింగి రేని మీరిట్టిమాట లనియుండరు. మీరును మీసామంతరాజులును అట్టిఘోరీలు వేయిమందియు నెత్తివచ్చిన నొక్క సమరసింహుని యెదిరించి నిలువఁగలరు. ఆతని పరాక్రమ మిప్పుడునేను వేఱుగ నుడువనక్కఱలేదు. ఈమహమ్మదుఘోరీని ససైన్యముగ నాఘగన్స్థానమునకుఁ బాఱఁదోలినపుడును, నిక్షేపహరణార్థము మీరు తఱిమివచ్చి పరాభవింపఁబడినప్పుడును, ఆతనిపరాక్రమమును మీరెఱిగియున్నారు. మహాభారతయుద్ధమునఁ గౌరవచమూంవారాశి నింకించిన క్రాంతేయుపోలికఁ బరిపంథిసైన్యముల నుక్కడంచుటంలో నాతనిం బోలినవాఁడీభువియం దొక్కరుఁడును గానరాఁడు. మారాజుకొఱకు ప్రాణములనైన సర్పింపసిద్ధముగనున్నయిట్టిసమరసింహు లెందఱో కలరు. మీకును మీసహాయుఁడగు ఘోరీకిని భయపడి నన్నుఁబంపెనని యనుకొనకుము. దేశోపద్రవమునకు జంకియే యతఁడిట్లు మైత్రి దలంచుచున్నాఁడు.

జయ—నీ విట్టివర్ణనములఁ జేసినంతమాత్రమున నేను బెదరువాఁడను గాను. ఇట్టియుద్ధము లనేకము తెలుఁగుదును. జగద్వీరు లని ప్రఖ్యాతి గాంచిన పృథ్వీరాజనుఁడుఁ అతనిసోదరుఁడు, అతనిసోదర పుత్రుఁడు, ఎవరిచే మడిసిరో యెఱింగితివా ? ఆవీరుల నుక్కడించిన వీరాగ్రేసరుఁడే యీ యనలవరుఁడు. మారాజుకొక్కఁడే మేటివీరుఁ డని తలంపవలదు. గర్వాంధుం డగునాతఁడు తారతమ్యజ్ఞానవిహీనుఁడై కన్నుగానక యున్నవాఁడు గనుకనే యింత

వచ్చినది. మాకడఁగూడ నట్టివీరుల నేకు లున్నారు. ఇఁక నాతు
చ్ఛుని, ఆమూర్ఖుని, ఆనరాధమునింగూర్చి మాటలాడకుము.

ప్రిస—ఒక్క ప్రజానుఁడు పోయె నని యాతనిని బలహీనుఁడని యన
రాదు. అట్టిప్రజనులు వేనవే లున్నారు. రాజసూయాధ్వరాం
తమున వచ్చి సకలసామంతరాజులు నీకుఁ దోడ్పైయుండ ననా
యాసముగ నోడించి విజయముం గొనినచక్రవర్తి బల మొంగి
యుండియు నేల నిందించెదవు? అతఁడు నీవలె నన్యాయము
నకుఁ గడంగ లేదు. దేశమును విదేశీయులపర మొనర్పఁ
దలఁప లేదు. క్షత్రియజాతి కంతకును బరమశత్రువులగు తురు
ష్కుల నాశ్రయింప లేదు. నీకును, ఈయనలవర పురహరులు
కును శౌర్య మున్నచో విజాతీయులగు తురకల శరణనేల?

పుర—ఇతఁడు యుక్తాయుక్తపరిజ్ఞానశూన్యుఁడై మాట లాడుచున్నాఁ
డు. ఇఁక నీతని నుపేక్షింప రాదు.

జయ—(విసుగుతో) చెప్పవలసిన వింక నేమియున్న గలవా?

ప్రిస—మా మహారాజు కడపటివాక్యము లివి.

జయ—తగుమ నని దూరమై వచ్చినపుడు కవితూపఁ గొనిమ్ము.

అనల—పాదములపై వ్రాలి ప్రార్థింపు మనెనా యేమి?

పుర—చక్రవర్తియే యిట్లు చేసినచో నింక నేమున్నది!

ప్రిస—ఇది మహారాజుగారిచే నొసఁగఁబడిన దేశము:—

"సీ. సోమనాథపురఘోర! యుద్ధరంగమును జూచ,
బంగాళీ మై చన్న! పాటలీపుత్ర!
గుజరాతీరణమునఁ గూర్మి నిచ్చితివి,
మరణంబు గాంచిన! మందబుద్ధి!
రాజస్థానమహాధ్వర! రాజ్యమూర్ఖ మునింగి,
తూర్పుదెసలఁ గిట్టిన! పరభవనాసి!

అస్మదీయప్రతా పాగ్నికి భయ మంది,
తురకకు శరణన్న పిఱికిపంద !
గీ. సిగ్గుపడి యూరకుండక చెలఁగి మఱల
నేమని రణంబు సేయంగ నెంచి తీవు?
వెడఁగుజయచంద్ర ! కడగఁడ్లఁ బడక యుండ
యుద్ధములు మాని కుడిచి కూర్చుండరాదె?

మఱియు,

సీ. కదనభేరీధ్వను ల్మదిఁ గలంపక మున్న,
గజఘీంకృతులు పెంపు గనక మున్న
చతురంగబలము లుద్ధతిని జూపక మున్న,
పట్నంబు ముట్టడిం పకయ మున్న
ఇరువాగులును పోరి కురువడింపక మున్న,
కదనంబు భయదంబు గాక మున్న
సమరసింహుఁడు వారి సమరుచూడక మున్న,
బంధుమిత్రులు తెగి పడక మున్న
గీ. బలము లన్నియు నొగిలి చావకయ మున్న
బడుగువలె నీవు నాకంటఁ బడక మున్న
అకట ! నీతల నేల వ్రాలకయ మున్న
అస్మదీయప్రియోక్తుల నరసికొనుము."

జయ——(క్రోధముతో మండిపడుచు) ఏమేమి! అనాత్ముని ప్రలాపములు. వైరివీరారణ్యదావానలుం డగుజయచంద్రు నవ్వనిగాఁ దలంచెను! ఇట్లు కాఱు లఱచిన నీవు రాయబారివిగావున బ్రతికిపోయితివి పొమ్ము. మీరాజుతో నిట్లనుము!

మహాస్రగ్ధర.

ప్రతిపక్షక్షోణిపాల ప్రమదవిదళనప్రౌఢగాఢప్రతాపా

ర్జితకన్యాకుబ్జుని చక్కఁగ వెనకఁగలరే ప్రస్ఫీతసంగ్రామరంగా
హతపృథ్వీరాజసింహారేయుతవిభవుఁడనై యేఁగి కాంచు ఢిల్లిన్
వితతాస్మత్ప్రబాహావిభవము మెఱయన్ జేసి సంగ్రామకేళిన్
ఇది ముమ్మాటికిం దప్ప దని చెప్పెము ! పొమ్ము !

(అందఱును నిష్క్రమించుచున్నారు.)

ద్వితీయరంగము—సౌధము.

(సంయుక్తాపృథ్వీరాజులు ప్రవేశించుచున్నారు.]

పృథ్వీ—కలఁతవడి మేలుకాంచినది మొదలు నాహృదయము దడదడ కొట్టుకొనుచున్నది.

సంయు—ప్రాణేశ్వరున కంతటి భీతిని గలిగించిన యాస్వప్నవృత్తాంతము విన నామనస తత్తరపడుచున్నది.

పృథ్వీ—నిద్రాదేవత సన్నాహవహించి యుండ, నాస్వప్నమున రంభను బోలు నొక కాంతాలలామ హఠాత్తుగ నాహస్తములను బట్టుకొని, యటనున్నసీతతో నకారణకలహమునకుఁ గడంగెను. మీరిరువు రిట్టుల కలియఁబడి కయ్యమాడుచుండఁ బెద్దదయ్యమువంటి భయంకరమగు నొకగొప్పయేనుఁగు మిక్కిలి కోపోద్రేకముతో నన్నుఁ గవిసెను. అంతలో నాకు నిద్రాభంగమయినది. కన్నులు విచ్చి చూచునప్పటికి రంభయును నేనుఁగు దయ్యమును లేదు. నామేన సాంతయును గలవరపడినది. నే నంతట నొడలు తెలియకే గద్గదస్వరముతో "అంబ ! అంబ !" యని యఱచితిని. భగవంతుఁ డేమి చేయనున్నాఁడో కదా

సంయు—ఆర్యపుత్రునకుఁ గీర్తియును జయమును గలుగునుగాక ! నాథా ! ఈస్వప్నమున మీరొందు నెక్కుడుపరితాపమునకు

లెవరు? మిమ్ములను మీఱినసుఖానుభోగు లెవ్వరు? మరణము.
మనుజునకే గాక దేవతలకుఁ గూడఁ దప్పనిది. జీర్ణాంబరములను
త్యజించుట కెవ్వరిచ్ఛయింపరు? క్షత్రియుక్తమగు మరణము
శాశ్వతజీవనమే కదా! దేహమునుగూర్చి యోచింపఁ బనిలేదు.
మీరు సదా శాశ్వతపదవి నభిలషింపుదురుగాక! మీకరవాలము
శత్రుచ్ఛేదనము చేయుగాక! నేనందునుమీకర్థాంగినగుదునుగాక!

పృథ్వీ—హృదయేశ్వరీ! బాగుగాఁ దెలిపితివి. నీవాగమృతముచే నామనస్సంతాప మొకింత తీఱినది. ఏది యెట్లయినను మనగురువర్యుని రావించి దుస్స్వప్నపరిహారార్థము శాంతి యొనరింప వలసి యున్నది.

సంయు—అదియును నవశ్యాచరణీయమే.

పృథ్వీ—సేనకా! ఈస్వప్నవృత్తాంతముం దెలిపి గురువర్యుని, చాందుభట్టును నిటఁ దోడుకొని రమ్ము.

సేవ—చిత్తము. (అని నిష్క్రమించి గురునితోడను, చాందుభట్టుతోడను మరలఁ బ్రవేశించుచున్నారు.)

పృథ్వీ, సంయు—పూజ్యులారా! నమస్కారము. ఈపీఠముల నలంకరింపుఁడు.

గురు, చాందు—(కూర్చుండి) శుభంభవతు.

పృథ్వీ—గురువర్యా! స్వప్నవృత్తాంతమును వింటిరా?

గురు—ఆఁ తెలిసినది. ఈదుస్స్వప్నమునకు శాంతి గావింపవలసి యున్నది.

పృథ్వీ—ఆపరిహారము లేవియో సెలవొసంగుఁడు?

గురు—సూర్యచంద్రులకు వేయికడవల క్షీరముల నుపహార మీయు

వలయును. గ్రహశాంతి నొనర్పవలయును. దేవతాప్రీత్యర్థము
బలులను సమర్పింపవలయును.

సంయు—(తనలో) అరిష్టములు నశించునుగాక! నాథునకు శుభ
బగుఁగాక !

చాందు—అరిష్టములు తొలఁగుఁగాక! మేలు కలుఁగుఁగాక! (తనలో)
ఈస్వప్నవిధిం దలంచిన నన్యథా తోఁచుచున్నది. గజమూత్రపా
నము మృత్యుసూచకము. రంభాదర్శనమునకు ఫలము సిద్ధస్వర్గ
ముకాదుగద! అకటా! ఏమి కానున్నదో!

పృథ్వీ—గురువర్యా! మీరేగి యిందులకు వలయుశాంతులఁగావింపుఁడు.

గురు—అట్లే యొనర్చెదను. (అని నిష్క్రమించుచున్నాఁడు.)

పృథ్వీ—ఈస్వప్నసందర్భములనుబట్టి చూచిన వేఱుగఁదోఁచుచున్నది.

[తనలో]

గీ. స్వాంతమందు నీస్వప్నవృత్తాంత మకట
నెట్టులు రణంబు దప్పని దీ యటంచు
దోఁచుచున్నది పోనిమ్ము దైవకృతము
నఖిలమునకు మన సొప్పదే మునుకు నన్నా.

(ప్రకాశముగ) జయచంద్రునికడ కేగిన రాయబారి యరుగుదెంచెనా.

[రాయబారి ప్రవేశించుచున్నాఁడు.]

రాయ—రాజాధిరాజా! నమస్కారము.

పృథ్వీ—ప్రసన్నచంద్రా! నీ వేగినకార్య మేమాయెను? ఆసనము
నలంకరింపుము.

ప్రసన్న—(కూర్చుండి) సార్వభౌమా! నేఁగన్నతెఱఁగంతయు జయచం
ద్రునికడ మనసత్ప్రయత్నములు కొనసాగునా?

క. ఆయవనిపునెడ సామో
పాయము, దానంబు, భేద కృత్యము, దండ

పాయంబు వెలయఁ గ్రమముగ
నాయోపినగతిని నెరపి నాఁడ నధీశా.

కాని ప్రయోజన మింతయు లేదయ్యె. తుద కాతఁడు తనమనోనిశ్చయ మీవిధముగాఁ దెలిపెను.

మహాస్రగ్ధరావృత్తము.

ప్రతిపక్షక్షోణిపాల ప్రమదవిదళన ప్రౌఢగాఢప్రతాపా
ర్జితకన్యాప్రార్థనార్థ జనకగలరెపి స్ఫీతసంగ్రామరంగా
హతపృథ్వీరాజసింహ యతవిభుఁడనై యాఁగి కైకొంచుఁ జెల్లిన్
వితతాస్మత్తీవ్రబాహా విభవముమెరయన్ వీరసంగ్రామకేళిన్.

సంయు—ఆతఁ డట్టిదుస్స్వభావుఁడని మొదటనే తెలిసినదిగదా!

పృథ్వి—(కోపముతో) ఏమేమీ? జయచంద్రుఁ డిట్లు వచించెఁగా?
అగునగు నాతఁడిట్లనఁ జెల్లు.

గీ. ఖలునితోడనేమి గావచ్చు? నని యూర
కున్న జనుల కిడుమ లొదవకున్నె
చిలునఁ గాంచి యేమి చేయ కుపేక్షింపఁ
జెలఁగి ప్రాణిహింస చేయుఁగాదె?

కానిమ్ము.

[ప్రతీహారి ప్రవేశించి]

ప్రతీ—మహాప్రభూ! సమరసింహమహారాజుగారు వచ్చుచున్నారు.

పృథ్వి—(తనలో) కర్తవ్య మిప్పుడు నిశ్చయింతముగాక! (ప్రకాశముగా, మంచిది రావచ్చును. నీవుపోయి మంత్రిసామంతనృపాలురను దోడుకొని రమ్ము.

ప్రతీ—చిత్తము. (అని నిష్క్రమించును.)

(సమరసింహుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

పృథ్వి—(లేచి) బావా! దయచేసి యీసింహాసనము నలంకరింపుము.

(మంత్రిసామంతులు ప్రవేశించుచున్నారు.)

పృథ్వీ—నృపాలచంద్రులారా! ఈపీఠముల నధిష్ఠించుడు. మనమంపిన రాయబారితో జయచంద్రుఁడు వచించినవాక్యమును వింటిరా? ఆదురాత్ముఁడు రణరంగమున మనల నోర్చి జయలక్ష్మితో ఢిల్లీ రాజ్యలక్ష్మిం దన ప్రతాపంబునం గైకొనునఁట! ఈదేశద్రోహి మహమ్మదీయులతో సఖ్యమును జేసికొని మనపై నెత్తిరాఁ దలంచుచున్నాఁడఁట! కర్తవ్య మిప్పుడాలోచించి నిశ్చయింప వలయును.

సామ—

శా. ఔరౌరా! తల కెక్కెనే కనులు క న్నాకుబ్జభూజానికిన్?
శూరారింధనదావపావకుని న క్షుద్రప్రతాపోదయున్
ధీరోదాత్తు నుదాత్తవిక్రముఁ బృ థ్వీరాజచూడామణిన్
దారతృణ్మాధరమున్ బోటులుకరణిన్ దాకంగ నూహించెనే?

ఛీ! ఛీ! దురాత్మా!

శా. అక్షీణోగ్రబలప్రతాపముల జ న్యక్షోణి కేతెంచి హా
ర్యక్షాకారత జేచ్చి శత్రుగజసం హారంబుఁ గావించుచో
నక్షాత్రంబు వహించి "హే సమరసిం హా! రక్ష! మా" యంచుఁ దీ
వ్రక్షోభంబునఁ దూలుసేనఁ గనులా రం గాంచ నున్నారురా!

రాజేంద్రా! కానిమ్ము. మన కాలోచన యేల?

గీ. దేశసంరక్షణార్థ మాత్మీయశక్తి
మ్లేచ్ఛులను వెన్నహీయభూ మీధవులను
ఘోరసంగ్రామమహాతశిర స్కులను జేయు
టంతెకర్తవ్య మెయ్యది యిలను మనకు?

పృథ్వీ—(సహర్షముగా)

గీ. సమరసింహుఁడ వీవు తోడ్పడ మరి యుండ
ప్రతిఘటించుట యెంత? సంగ్రామ మెంత?
శత్రులన నెంత? నీవిలా సమునఁ గాదె
పృథ్వీరాజు "జతార్" యన బిరుదుఁగనుట!

ఢిల్లీ, మహోబా, కలంజరు, గుజరాతి, ఆఫ్గను, నాగూరు, ప్రూటను, స్థానేశ్వరము మొదలగు ననేకయుద్ధములలో నీవొనర్చిన మహోపకారముల కేనేమిప్రత్యుపకార మొనర్పఁగలను? నేఁడీసుమాత్రమేను చక్రవర్తిని. నాకీర్తికంతకును మూలకారణుఁడ వీవకాక మఱి యెవ్వరు?

చ. నలువదియాఱు యుద్ధముల నవ్యపరాక్రమమూర్తి! వైరులన్
గెలిచి ప్రతాపశాలి వని కీర్తివహించితి వీర నాజయం
బులకును గీర్తికిన్ సకల భూభరణప్రతిభాప్రశస్తికిన్
దలఁపఁగ నీవె మూలము జ తప్రతివీర! పృథామనోహరా!

మనమిప్పుడు చేయవలసినకార్య మేదియో శత్రువుల నెదుర్కొనుటకు మార్గములేవియో బాగుగ నాలోచించి నిశ్చయింపవలయును. (సామంతులవంకఁదిరిగి) నృపచంద్రులారా! మీరు ఇదివఱకనేక పర్యాయము లిట్టియుద్ధముల సహాయమొనర్చి ప్రఖ్యాతివహించినవారు.

సమ — రాజచంద్రా! మనసామంతభూపాలు రెల్లరును మహోత్సాహంబున రణంబున కెదురుచూచుచున్నారు. వారిలో నొక్కొక్క రాజయచంద్రుని ససైన్యముగ నోడింపఁగల సమర్థులు. చూడుఁడు :—

మ. అరివారంబు కలంగిపాఱ సమర వ్యాపార మేపార నీ
ధరణీకాంతుఁడు మున్ను ఢిల్లిపురయుద్ధంబందు సంరంభసం
భరితానంత బలప్రతాపగరిమన్ వైరిప్రకాండంబు ను
ద్ధురలీలన్ జమువీటికంపిన జయోద్యోగుండు భోగుండిలన్

ఈ వీరాగ్రేసరునివలననేగదా! మన మంతసంపూర్ణజయంబు గాంచఁ గలిగితిమి!

చ. అలగజరాతి సంగరము నందు విరోధిబల ముఖోడ్డ ను
జ్జ్వలగతిఁ జేర్చి శాతశర పంక్తిఁ దదీయశిరః ప్రతీత మా
జులమణికాంతులన్ దనదు శోధనపాదసరోజసాలికన్
వెలయఁగ నివాళిగాఁ గొనిన వీరుఁ డుదారగుణాప్రసన్నిటన్.

ఈయోధపుంగవు మూలముననె మనకుఁ గీర్తి నెగడినది.

ఉ. కెరలి మహోబయుద్ధమునఁ గీడ్పడియున్న మదీయసేసలన్
దరిసి ప్రతాపవాక్యముల ధైర్యము నొదవఁ జేసి, పొంగుచున్
బొరలెడి శత్రుసాగరము పోడిమి పెంపఁగ నాయకాగ్రణియై
యరిమి జయంబు గాంచినమహావీరుఁడితండు శూరుఁడెల్లెడన్.

పృథ్వి—నృపాలచంద్రులారా! మీరెల్లరు నుభయంనపతిస్థులు. సమర తంత్రపారీణులు. ఇప్పట్టున మన మేమిచేయవలయునో పూర్ణముగ యోచించి కర్తవ్యము నిశ్చయింపుఁడు.

సమర—రాజచంద్రా! మొన్నటి స్థానేశ్వర యుద్ధములో నిరాశులై స్వస్థానమున కేగుచున్న యామ్లేచ్ఛులు మఱల నీ జయచంద్రుని మూలమున నిట్టియత్నములకుఁ గడంగిరి. మన మెన్నివిధములఁ జెప్పిన నీరాజు తనమూర్ఖతను విడనాడ లేదు కావున నిఁక నాలస్యమొనర్పక మహమ్మదీయవాహిని చిత్తూరునకుఁ గాని ఢిల్లీకిఁగాని రాకపూర్వమే మార్గమధ్యమున నెదుర్కొనుట మంచిదిగాఁ దోఁచుచున్నది. జరిగిన నీయుద్ధముగూడ మఱల స్థానేశ్వరమువద్దనే జరుగఁ గలదు.

సా॥ ప్ర—సార్వభౌమా! సర్వవిధముల నదియే యుచితము.

సా॥ ద్వి—రాజేంద్రా! నాకును నట్లే క్షేమకరమని తోఁచుచున్నది.

సా॥ తృ—మహారాజచంద్రా! ఇందున కింత యాలోచన మెందు

లను? ఈమహాప్రదవము మానకే గాక. దేశమునకంతకును వచ్చి
నది. మనమిప్పు డేమాత్రము పేక్షించినను మనమును, మన
ప్రజలు నేగాక యార్యావర్తమంతయు నాగురాత్మునివలన పల్లు
విధములగు బాధలు పడవలసివచ్చును. ఇంకనాలసింప సందియము
లేదు. మేమన్నిటికిని గట్టిగ సిద్ధముగా నుంటిమి. కంఠ
మునం బ్రాణము లున్నంతవఱకును గంగనుగారు వెనుదీయు
వారముకాము. వేయేల? మా ప్రాణములతో సిద్ధము.

మంత్రి—అట్లయిన మనము సమయానుసారముగా నా విషయమై విపరీతి
నడచుట కర్తవ్యము.

పృథ్వీ—(సవితర్కముగా)

సీ. మనమాటవెల్ల నా ప్రతిగూర్చి యాడెడి
శంఖంబు బట్టిన చందమున్నొ
ననిపిన రాయబారిని చూచి నాకవ
మానమని పల్కు మీరు మను నుల్ల సమ్మా!
తానని సేయు మా మానమంచుగా
ఠారో యలకుం బ్రోం ... గా
తల్లిమిత్తము చుట్టు నున్న రాజులుగాన
విడలి చనుటు! పత్రి యేనారు బంపి

గీ. ఇంటిదీపం బటంచు మును ద్దిద్దెగం జూచు
మోసములు గాల కుంపునే మోఁపు నిగిలి
యెట్లు వోయిన నల్లౌనా? యే యెయుంగ రాజ
పుత్రిధర్మంబు ప్రకృతి గానెనస్సహాయముగాదె?

(సంయుక్తవైపునకుం దిరిగి) ప్రియా! ఈవిషయమున నీయభిప్రాయ
మేమి?

సంయు—ఆర్యపుత్రా! సామాన్యముగా సంగాం నా ... లేసుగు

వారలెవ్వారు? వనితలను గృహాణపాటనము కొఱకైనవారని లో-
కము తలంచును. వారు సత్యము నుడివినను విశ్వసింపవా రుం-
డరు. అయినను స్త్రీవిరహితమైన విశ్వ మెట్లుండగలదు? మేము
శక్తిస్వరూపిణులము. శివతేజోధారిణులము సూర్యాదులము
లోకసృష్టి పవిత్రాపవిత్ర భావనములు; పుణ్యపాపవిలయములు;
జ్ఞానాజ్ఞానపవనములు; కేవల గ్రంథశోధనచే గ్రహింపనిగ్రహిం-
చుచున్న దైవజ్ఞులకైనను స్త్రీహృదయము దురవగాహము. ఇది
యీనాటిమాటకాదు. సర్వధా పరీక్ష్యతానుభవమే. సతీస్వభా-
వమును సంపూర్ణముగా సాధించి విప్రపీఠము దెవ్వరును లేరు. అట్లు
కావుననే పురుషులు తమమూర్ఖత్వమును మఱుఁగుపఱచుచు
మమ్ము మూఢురాండ్రనుగఁ బరిగణింతురు. అయినను పురుషుల
సుఖదుఃఖములలో స్త్రీలు సహాయభూతులై యున్నారు. సమస్త
లోకమునకు కేంద్రస్థానము మేమే ... గృహస్త
పాపలోని హేతువు సరుభాగములము ... ముములము.
ఖిన్నతంచు విహారించు ... గలరు పిడే
మీరెట్లు గ్రహించగలరు? నాథా! మీ ... కట్టి మనోవ్యథ
కలుగుటకుఁగారణ మేమనగలను. లోకైకమోహిని యబలా-
రత్నము లంబకిన జనకుని ... ముద్దుముచ్చట-
లు జరుపుచుండెనా ... అని యుద్దేశ్యము నాకు
లభించినదికాదు. ఇట్టి భాగ్యవిహీనురాలను జేసినట్టిదే దేవర
మనోవైకల్యమునకుఁ గారణము. ... ప్రతిక్ర-
ను, శత్రుజయోపాయాన్వేషణ ... , నేటిక యంత
ర్యాయము గలపర చెట్టు ... , ... యొప్పఁ
మును సర్వధా భావింపకుఁడు. నేనాత్మ తనయునై నందుల కే
నాకు విచారము ... , ... నాకను

మంతయుఁ జింత లేదు. ఇట్లనుట లోకనింద్యము కాదని తలంప రాదు. నన్నుఁగని, పెంచి, పెద్దదానిని జేసి కనుగారాబముతోఁ జూచుకొనుచుండిన జననీజనకులయెడ ద్వేషభావమువహించుటకు నేనంత మూఢురాలనుగాను. అతనియెడ నాకుండవలసిన భక్తివిశ్వాసములింకను నామనమును వీడిపోలేదు. కాని పరస్పర విరుద్ధములగు నట్టి రెండు సత్కార్యములు నాచరింపవలసిన పట్ల నుల్లంఘింపరాని స్వామ్యమునకు ఏమార్గము ధర్మ్యమో నేను నామార్గమునే నిశ్చయముగా నవలంబించితిని. నేనవలంబించిన సత్కార్యమును నెరవేర్చుకొనునట్టి ప్రయత్నములు సంభవమైనను వానినన్నిటి నవలంబించుచు యత్నించుటలో నామనస్స్థైర్యమును వెనుకంజవేయదు. జయచంద్రునియెడ నెరపవలసిన బంధుభావము నెకొందన లేకుండ ద్రోహమును జరిపినాడు. అతని యవివేకమును మార్చుట కేరికిశక్యము? మన చేతనైనప్రయత్నము లన్నియుఁ జేసి విఫలత నొందితిమి. ఏది యెట్లు కానున్నదో యట్లు కాకమానదు. ఇక నేనుదేశమును బట్టుకొనక యీ సామంతనృపాల సహాయముతో దేశరక్షణకై సిద్ధముగా నుండవలయును. శత్రుజయోపాయమునకై యంతగా నాలోచింపఁ బనిలేదు.

సమర—(తనలో) ఈసాధ్వి యెంత యుక్తాయుక్తముగాఁ బ్రత్యుత్తర మొసంగినది.

పృథ్వి—సతీతిలకమా! నీవాక్యములవలన నాసంశయము లన్నియు దీఱిపోయినవి. నీకుఁగల న్యాయబుద్ధికిని, సమయోచిత జ్ఞానమునకును, ధైర్యమునకును మిగుల సంతసించితిని. అవశ్యము శత్రువులం జయించి దేశరక్షణము సేయుదుఁగాక! దూరచతురుల నింక విశేషముగఁ బనిఁగొనవలసియున్నది.

[చారుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

చారు—సార్వభౌమా! జయచంద్రమహారాజు ససైన్యుఁడై కాళిందీ నదీతీరమున విడిసియున్నాఁడు. అఫ్గనిస్థానమునుండి రాఁబోవు మహమ్మదీయ వాహినిలోఁ జేరఁబోవుచున్నాఁడఁట.

సమర—రాజచంద్రా! కార్యము తప్పినచ్చుచున్నది. మనము వేగిరింపవలయును.

పృథ్వి—ఔను. (సామంతులవంకఁ దిరిగి) మీ రందఱును మీమీప్ర యత్నముల నుండుఁడు. మంత్రిరత్నమా! మనసైన్యముల శీఘ్రముగ నాయత్తపఱుప సేనాని కెఱుంగఁ జేయుము

సంయు—(తనలో) నానాథునకు జయ మగుఁగాక! ఒకసారి మాతం డ్రికడకుం బోయి యాతనిబుద్ధి మరల్పఁ గూఁతునా? ఆతఁడు వినునా! పోనిమ్ము! నావిధాయక కృత్యము నెఱవేర్తుఁగాక.

(అందఱును నిష్క్రమించుచున్నారు.)

తృతీయరంగము—కాళిందీనదీతీరము.

[జయచంద్రుఁడు కూర్చుండియుండఁగా సంయుక్త ప్రవేశించుచున్నది.]

సంయు—తండ్రీ! ఇట నొంటరిగఁ గూర్చుండి యేమి యాలోచించు చుంటివి?

జయ—(మాఱు మొగము పెట్టుచున్నాఁడు.)

సంయు—జనకా! నాయపరాధము సైరించి యనుగ్రహింపుము. నా కిపుడు నీ మొగముం జూడ మిక్కిలి భయము కలుగుచున్నది. అబలనగు నాయెడ నింతయాగ్రహము నీకుఁదగునా తండ్రీ! పుట్టి నప్పటినుండియు నన్నెంతో గారాబముతోఁ బెంచి ప్రాణసమా నముగాఁ జూచుకొనుచు నే నగపడనిదిన మొకయుగముగాఁ

గడపు నీకిపుడు నామొగముఁ జూచుటకుఁ గూడ నిష్టము లేకపోయెనా? నాపైఁగల ప్రేమ యంతయు నీమనసునఁ జెడిపోయినదా! అమ్మా! లోకములో నెవ్వరైనఁ దమముద్దుబిడ్డలపైఁ గత్తికట్టినవారు గలరా? తండ్రీ! నీ వింతటినిర్దయుండ వౌదువని నే నెన్నఁడుఁ దలంపలేదు. తొమ్మిదిమాసములు మోచి నన్నుఁ గని యెంతయో కష్టపడి పెంచిన నాజననిఁగూడ నాపైని దయ లేకపోయెనా? ఆనాఁడైనను నన్నుఁ గూర్చి నీకడ విన్నవించి నీయాగ్రహమును మాన్పఁ దలఁపోయలేదా? నాయనా! నాపై నింతక్రోధము వహించుటకు నీయెడ నేను గావించి నమహాపరాధ మెయ్యది?

జయ——ఛీ! ఛీ! దురాత్మురాలా! సిగ్గులేక నాయెదుటి కేల వచ్చితివి? స్త్రీనాభిసారికంబోలి నాకిష్టము లేని యొకనీచాధమునిఁ జేపట్టి నిండుకొలువులోఁ నన్నింతటి యవమానమునుపాలు చేయుటకంటె నపరాధ మెయ్యది? విశ్వాసఘాతినియగు నీమొగముఁ జూడ మహాపాతకము. నాయెదుటినుండి పొమ్ము.

సంయు——తండ్రీ! నిష్కారణ మిట్లు నన్నేల దూషించెదవు? ఈయపరాధము నాయొక్కతలనే కలిగెనా? ఎందఱు క్షత్త్రియకన్యలు తమయిష్టమువచ్చినవానిని భర్తగాఁ జేపట్టలేదు. మనోగతుని విడిచి యన్యుని చేపట్టుట మహాపాతకము కాదా! రుక్మిణి, సావిత్రి, దమయంతి మొదలగుసాధ్వీమణులవర్తనములు నీ వెఱుంగనివా! అదిగాక చిన్ననాఁ డేను రెండుబొమ్మలను చేతఁగొని నీకడకువచ్చి 'తండ్రీ! ఈబొమ్మకు నీబొమ్మను పెండ్లిచేయుమనా?' అని యడుగ చిఱునగవుతో ముద్దుఁబెట్టుకొని ముంగురులు దువ్వుచు "అమ్మా! మనయింట్లో కన్యక యిష్టముగదా! ఈబొమ్మ నచ్చుగ లేకపోయినానా" అని యన్న

లేదా! నాయనా! ఆమాట లిప్పుడు నాకట్టి మిక్కిలి యరుగు పోయెనా! తండ్రీ! నీ వెప్పుడైన నాకోర్కె- చెల్లింపకుం నుంటివా! ప్రపంచజ్ఞానము లేక సౌఖ్యమున్న నేనెఱుఁగమో యెఱుంగనిపసితనములో నాసంతోషమే నీసంతోషముగా నెంచిన వాఁడవుగదా! జ్ఞానమెఱిఁగి యిహపర సౌఖ్యములకొఱకై కాసపడిన నాకోరికను చెల్లింప నీకు దయపుట్టకపోయెనా! హీనాభిసారికంబోలె నీచాధము నొకనిని జేపట్టితినా? తండ్రీ! నేను వరించినది సకలసద్గుణవిరాజితుండగు పృథ్వీరాజును గదా? సార్వభౌముం డల్లుఁడయ్యె నని సంతసించుటను మాని యిట్టి నిట్లు దలపోయుట న్యాయమగునా! పరికించిచూడ నీ కాగ్రహముపుట్టించుటకుఁ దగినదుర్గుణము లేవియు నాతనికడఁ గానరావు. తండ్రీ! నన్నుఁగూర్చి చిన్నతనమున మిగుల మక్కువతోఁ బలికినపలుకు లన్నియు మఱచిపోయితివా! ఒక నాఁడిప్పు మనకవి రచించినశకుంతలాపరిణయమును జరుపుచుం డగని మాసభలో మనసంయుక్తకుఁగూడ నామెయట్టిసుగుణ గణి నట్టి మకరాలపతి నొడఁగూర్పవలయునని యనియుంటివిగదా! మఱియు నామె నత్తవారింటి కంపుసందర్భమున రచించినభాగమును విని కన్నులు నీరుగ్రమ్మఁ దుడుచుకొనుచు నొడిలోనున్న నన్నుఁజూచి "అమ్మా! ఆకథను వినినంతనే నా కింతవిచారముగా నున్నది. నిన్నత్తవారింటి కంపునప్పుడేమగుదునో గదా!" యని యనలేదా! తండ్రీ! నెన్నవంటి యామన సిప్పుడు ఱాయి యయిపోయెనా! తోడికాంత లందఱు పుట్టినిండ్ల కేగుచు, వచ్చుచు గౌరవము లందుచుండఁ జూచి నామనసు తరుగుకొనిపోవదా తండ్రీ! మీవంటిమహారాజులకుఁ బుట్టినయట్టి జననీజనకులు ముద్దుముచ్చటలు జరు

పుచుండ మనోహరునిఁ గలసి సుఖించుచుండుటకు నోచుకొనకపోతినా! హా! దైవమా! నిర్భాగ్యురాల నగునాకీదీర్ఘాయు వేలయొసంగితివి? తల్లీ! నేను పతిత ననుకొంటివా? తండ్రీ! నాపై ననుగ్రహము పుట్టదా? నన్ను మన్నింపవా?

జయ.— ఛీ!! క్రూరురాలా! వంశమున కంతకు నపకీర్తి దెచ్చినవీ వున్న నేమి? యుండిన నేమి?

సంయు.— తండ్రీ! ఇదివఱకే కృశించియున్న నన్ను నీవాక్యశూలములచే మఱింత నొప్పించుచున్నావు. నే నెన్నివిధముల నతిదీనత్వమో వేడికొనినను నీమనసు కరుగుట లేదు. ఇదియంతయుఁ బూర్వటి నాజన్మఫలముగాని వేఱు కాదు. నాయదృష్ట మిట్లుండ నిన్ననవలసిన దేమున్నది? నావిషయమును గూర్చి నాకంతగా విచారము లేదుగాని నాజన్మదేశమునుగూర్చి నాకుఁ దలఁపునకు వచ్చినపుడే నాకు చింత కలుగుచున్నది. కాలవశమున ఢిల్లీరాజ్యనిమిత్తమున సంకుచితమొంది, రాజసూయావమానమూలమున మహోన్నతమై ప్రజ్వరిల్లిన మీవైరము వలన దేశమున కెంతయో యరిష్టము సంభవించినది. మహమ్మదీయులమూలమున నిదివఱకే కష్టము లందుచున్న యీదేశప్రజలకు మీవైరము మఱింత యనర్థదాయక మైనది. ఈనడుమ నాయుపద్రవము లన్నియు క్రమముగా వడఁగుచున్నవని సంతసింపుచుండ నింతలో మరల నీవావిదేశీయులకు సహాయమే తెంచెదవని వినినప్పటినుండియు నాకు మరల మిక్కిలి విచారము కలుగుచున్నది. ఆక్రూరులు మనదేశమున కొనర్చెడిబాధలన్నియు నింతలోనే మఱపునకు వచ్చినవా?

సీ. హా! తండ్రీ! గడచిన | యాఱునెల లాంగ్లేయులు,
నాక్రమించుకొనె ఢి | ల్లి పట్టణంబు యును
అతని సైనికులు దమ | రాజ్యనష్టుల మన,
పట్టణంబులఁ గొల్లఁ | గొట్టుటయును
గోవ్రజ సబాలల | గోలుగోలుమనఁగ,
దమకత్తి కోఁతకేసి | తరలుటయును
పుస్తకభండార | ముల నగ్గిఁ దగిలించి,
నీఱుగ బూడిద | చేయుటయును

గీ. మఱచితివటయ్యా! మది నిట్టి | కలుషపగతు
నేఁటిమిత్రులటంచు నీ | వెంచితయ్యా!
కన్నబిడ్డలఁబోలు నీ | యున్న ప్రజల
కట్టిబన్నంబులను పెట్టి | కొట్టితయ్యా!

సీ. బలవంతముగఁ గొంగుఁ | బట్టి మానవతీ కోట్ల,
హా! నాథ! యనియేడ్చు | మానవతులు
పాలుద్రాగెడిచిన్ని | పాపల నదలించి,
ఖండింప వాపోవు | చుండు తల్లు
లన్న! తాలఁగుమే | నాఁ దగుదానను ముట్టు,
కని పదంబుల వ్రాలు | నలసగమన
లక్కటా! యెంతటి | దిక్కుమాలినవార,
మైతిమో యని యేడ్చి | యడలు ననద

గీ. లెంద ఱొందఱో మానదేశ | మందుఁ దుదకు
గుండగొయ్యలచేఁ బడి | కొట్టుకొనఁగ
నూరకే చూచుచుండ నె | ట్లోర్చితయ్యా!
అకట! నీగుండె నీఱుగా | దయ్యెనయ్యా!

సీ. బ్రహ్మసూత్రము లాగి • పారవేసి మొగాన,
నుమిసి పోరా బ్రహ్మ • కూసనువారు
శిలువంతమున నెత్తి • పడఁ ద్రోసి నవ్వు నమ్మం,
పసముఁ గుర్తి కెల్లు • దాగ్రుడునను వారు
మొలగివమున దలకొంగు • బోవ్రుచు [illegible],
ర్జనము కత్తితో • నూర్చి • పారలువారు
శిల్లజుట్టులు తల • వెచ్చు [illegible],
కీయుచు ఇంగులు [illegible] • చెంచువారు

గీ. వైన ద్రోహాలదాడికి • వగచి వగచి
భూమి దేవత [illegible] • పోవుచుండి
ఏమి చెప్ప ! నార్యావర్త • మిట్టి నాఁడె
చేతులను మొప్పగింపఁ జూ • చెననె? తండ్రి !

ఈ ప్రజల నందఱ నివలనుండు గన్నతల్లి [illegible] కాదా? గొప్పది నేఁ డీకటికవాండ్ర చేతులలోఁ బెట్టి నొచ్చినట్లా? నా పైని దయ లేకపోయిన మానె; దేశమునందైన దయ లేదా? ఆ స్త్రీలు వెను వెంటఁ దగిలి వచ్చుచుండ "అమ్మా! అమ్మా!" యని యరచుచున్న పసిపాపలను నావాండ్ర కత్తులకు ఖండించినప్పుడైన నీ మనసునకు జాలి పుట్టదు లేదా? "హా! జయచంద్ర! నీ ప్రజల నీ రాత్రులలోఁ జేరి మానమానప్రాణముల నాశన మొనర్చుచుండిరా? ఆర్యావర్త మరాజక మైపోయినదా?" యనురోదనధ్వను లెల్లె [illegible] వినిపించుచున్నవి తండ్రీ! ఒకప్రక్కఁ [illegible] ప్రక్కలఁ గోలుగోలున, వేఱొక యెడఁ దమకాంతుల కొఱకును గోలుగోలున నేడ్చుచు నర్ధరాత్రమున నడుమఁ గాళ్ళు రాక ముండ్లబాధ నొందుచుఁ బ్రాణములయందలితీపి వీడువలేక గహనముల వెంట నేగు కాంతారత్నములఁ జూచియైనను నీమనసు తరుగుటలేదా? నాయనా! ఎందఱో పురుషులు పుత్త్రశోకమును భరింపలేక

కాంతావియోగమును సహింపఁగాలేక ప్రాణత్యాగము గావించుకొనువాని గతి వినుటలేదా? "ఈజయచంద్రుని మూలమున మన కీర్తిప్రాభవ ఘటిల్లె" నని యేడ్చుచుఁ బుణ్యాంగనలు చాలమంది మ్రగ్గిపోవుచున్న చితులయొక్క చిటపెటధ్వనులు నీమనస్సును ఛేదించుట లేదా తండ్రీ! అట్టిమహాపాతకులతోఁ జెల్మి యొనరింపఁ దలంపుగొంటివేమి? అసురుల నిటనిల్పి మనదేశమునకు శాశ్వతమైనయవమానమును చేయఁబూనితివా? బహుకాలమునుండి మతరాక్షసయవనపిశాచముల బాధలకు లోనుగాకుండ సుఖముగా నున్న యీయార్యావర్తము నొక్కసారి గంగలోఁ ద్రోసివేయుదువా? తండ్రీ! ఇంతకాలమువలన నిప్పుడుకూడ సరేకదా కలకాల మపకీర్తిపాలయ్యెదవా? ఇప్పటికైనను బాగుగ నాలోచించి నన్ననుగ్రహించి నీతో సఖ్యము గోరుచున్న చక్రవర్తిని మన్నింపుము. ఆసురులను జయించుటకై చక్రవర్తికి సాహాయ్య మొనరకున్న మానె మహమ్మదీయులతోఁ జెలిమి నొనరింపకుము. నామొరాలించి దేశమును రక్షింపఁ జూడుము. అట్లుగాక చక్రవర్తిని పగసాధింపవలెనన్న సామంతనృపాలురతో నీవే పోరాడి జయముఁ గొనుము. అంతియకాని, విదేశీయులతో విమతస్థులతో సఖ్య మొనరించి దేశమున కనర్థముఁ దెచ్చి పెట్టకుము. ఆ కృతఘ్నాత్ము లిప్పుడు నీతోఁ గపటస్నేహ మొనరించుచున్నారుగాని యవసరము దీరినవెనుక నిన్నుఁ గూడ తేర్చక మానరు. తండ్రీ! జయచంద్రుని మూలమున నీయార్యావర్తము రూపుమాసె ననునపకీర్తి భూమి యుగాంతకాలముండునట్లు చేయకుము. లేనిపోనివిషయములు మనసునఁ బెట్టుకొనకుము. నాతప్పిదమును మన్నించి కరుణింపుము. (అని నమస్కరించుచున్నది.)

జయ—(కాలితోఁ దన్ని) ఛీ! ఛీ! తుచ్ఛురాలా! ఆఁడుదానవని యూరకున్నకొలఁది నోటికివచ్చిన ట్లెల్లఁ బ్రేలుచు నాకు బుద్ధులు గఱప నేర్చితివిగా? నీయుక్తి నేనెఱుంగుదుము. నా

మొగము నూడకుము. ఏమ్మా. పరమనీచుని పతిగావరించి యే మొగము పెట్టుకొని నా మొగమున జూడవచ్చితివి?

(అని పోవుచున్నాఁడు).

సంయు—(లేచికోపోద్ధతముగా) ఛీ! ఛీ! దురాత్ముఁడా! దేశద్రోహీ! నీతో మాటలాడుట మహాపాతకము. కన్నతండ్రి వగుదువని యింతవఱ కన్నివిధముల హితములఁ బలికితిని గాని లేకున్న నింతటి యకార్య మొనర్చుచున్న నీవంటి కృతఘ్నునితో నింతింత ముక్కలుగా నఱికివేయకుందునా? ఛీ! ఛీ! పాపాత్మా! తరతరంబులనుండి పవిత్రముగా వహించిన కన్యాకుబ్జ (నగర) రాజ్యమహావృక్షమునకు చెదపురుగుపోలె జన్మించితివిగదరా! సకలసద్గుణఖనియగు నా నాథుని, ప్రతిదిన మవాచ్యములు లాడినందునకుఁ ద్రొక్కిపెట్టి నీనాలుక ఖండఖండములుగాఁ గోసినను బాపము గలదా? దేశద్రోహమహాపాతకుండ వగునీవంటి క్రూరాధమునకుఁ దనయనైనందులకే నా కెంతయు విచారముగా నున్నది. ఏపాపమునననో నీవంటివానికి జన్మించితినో గాని వేయుకాదు. కానిమ్ము. ఈయకార్యములకు ఫలము శీఘ్రకాలములోనే యనుభవింతువుగాక! (అని నిష్క్రమించుచున్నది.)

శ్రీరామచంద్ర.

సతీసంయుక్త.

పంచమాంకము.

ప్రథమరంగము.

[ఒకచారుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మహమ్మదీయవాహిని నేలయీనినగతి నెచ్చటఁ జూచినఁదానయై మా బలంబు నాక్రమించుచున్నది. సమరసింహమహారాజు మహమ్మదీయ వాహినితోడను, పృథ్వీరాజసార్వభౌముఁడు జయచంద్రచమూసము హంబుతోడను దలపడి భీకరంబుగ రెండుదినంబులనుండి పోరాడుచు న్నారు. ఇప్పటికి రెండుబలంబులును బిఱుతివియని బీరంబులఁ దుల్యగతి పోరాడుచున్నవి. దైవ మేమి చేయనున్నఁడో ? మాసార్వభౌముఁడు, నన్నుఁ జేరఁజీరి "వినయనతా ! నగరరక్షణార్థమై కొలఁది సేనతోఁ మహాబుద్ధిచుంచి వచ్చితిమి. నాలుగైదుదినంబులనుండి యోగినీపురవర్త మానములు తెలియుటలేదు. నామనస మేలొకో యాందోళనము నొందు చున్నది. త్వరితగతి నీవేగి యచ్చోటిశుభవర్తమానముల నారసి రమ్మ" అని యాజ్ఞాపించి యున్నాఁడు. నేను వేవేగ పురమునకుంబోయి కుశల మరసి తిరిగి నేఁడె ప్రయాణమై స్థానేశ్వరంబున కేగవలసియున్నది. ఇదిగో! పురము సమీపించితిని. (పరిక్రమించి) ఇది యేమి? పట్టణమం తయు నల్లకల్లోలముగా నున్నట్లు లున్నదే! (ప్రక్కకుఁ దిరిగి) యేమి ! ఆకాశమంతయు ధూమసంకలితమై గానవచ్చుచున్నది! ఓహో! ఆధ్వను లేమి? నాళీకముల శబ్దములవలెఁ దోఁచుచున్నవే? కొంపమునిఁగినది.

దురాత్ములగు శాత్రవ క్షత్రియోత్కటులు పన్ని రాజు లేనితఱి దొంగచాటునవచ్చి పట్టణము ముట్టడించి యుండవలెనుగదా! శీఘ్రముగఁ బోయియరయుదుఁగాక. (అని చుట్టుకొని నడచుచు) అదిగో గుఱ్ఱుకొనివచ్చున దెవ్వరు? మిత్రుఁడు కాలవేగుఁడు కాఁడా!

కాలవేగుఁడు—(ప్రవేశించి) మిత్రమా! వినయవర్ధనా! ఎచ్చటనుండి నీ రాక! యుద్ధభూమినుండియే కదా! మనవారికందఱకును కుశలముకదా! (అని నడచుచున్నాఁడు)

విన—(ఆఁపి) అంతయు క్షేమమే గాని నీ వెక్కడికి పరుగెత్తుచుంటివి? పట్టణము వైరులు ముట్టడించినట్లు తోఁచుచున్నదే?

కాల—ముట్టడి యొక్కటియేనా? కొంపమునిఁగినది. మందూరు రాజును, ఖరీమను మహమ్మదీయ యోధశ్రేష్ఠుఁడును చాలబలముతో నర్ధరాత్రి కోట ముట్టడించిరి.

విన—(ఆత్రముతోఁ) మన సేనాని మహాబుద్ధి లేఁడా?

కాల—లేకేమి. మహాబుద్ధియు జాగరూకతతోఁ దనపరిమిత సేనతోఁ దాఁకి కోటస్వాధీనముగాకుండఁ బోరుచు మహమ్మదీయ సేనానాయకుని తీవ్రనారాచముం బఱపి చంపినాఁడు.

విన—మేలు. మేలు!

కాల—తరువాత మందూరుపతి పురహరుఁడు కసిమసంగి రోషంబున మనసేనానిపైఁ గవిసి యాతని మూర్ఛ నొందించి కోటమొదటిద్వారంబు ప్రవేశించెను. ఈలోపల సంయుక్తాదేవి యీవార్తం దెలిసికొని యంతఃపురరక్షణార్థమై రెండవ మహిషాసురమర్దనివలె సమరసన్నాహంబుతో వచ్చి మనసేనలం బురికొల్పుచుఁ బురహరునితోఁ బోరుచున్నది. "ఈవర్తమానముం దెలిపి మఱికొంతసేనం దెచ్చుటకై నీవు పొమ్ము" అని (సమరసింహు

మహారాజుగారిభార్య) పృథాదేవి నాకనుజ్ఞ నిచ్చినది. నేను త్వరితముగఁ బోవలయును.

విన—అయ్యో! పురహరుఁ డెంతదారుణ మొనరించెను? నానువుము. (అని నిష్క్రమించుచున్నారు.)

ద్వితీయరంగము.

[శయ్యపైఁ బరుండిన సంయుక్తయు, పృథాదేవియు, సేనాని మహాబుద్ధియుఁ బ్రవేశించుచున్నారు.]

మహా—అయ్యో! నేను మూర్ఛలో మునింగియున్నవేళ నొకమహాయోధాగ్రేసరునికంటె నెక్కుడు బీరంబున్న నుపహారహాతకు నిత్తోఁ దలపడి తద్దీయమాయామాయుద్ధంబున ససిఘాతంబునొంది వైరిం బరిమార్చియు మామరదృష్టవశంబున నట్లుపడుటం గాంచుచుంటివా! తల్లీ!

పృథ—వధూనికా! మమ్ము విడిచి పోయెదవా?

గీ. జయముఁ గొనివచ్చుప్రియునిద గ్గరనముఁ గోరి
భర్తృపాదోదకముల జీ వనముల నిలుపు
చుండియును దేశరక్షణో ద్యోగమునకుఁ
బాలుపడి కాలగతిఁ గూలఁ బడితె తల్లి!

మహా—అబలవయ్యును రణమున సంపూర్ణ జయమునుగాంచి యా సంతస మింతైన ననుభవింపకుండఁగనే యెట్టివేదనల ననుభవించుచుంటివి? అయ్యో! ఇఁక మాకుదిక్కెవరు తల్లీ!

సీ. కృతయుగంబున శాంక రీదేవి మహిషదా
నవుతోడఁ గయ్యంబొ నర్చుటయును
త్రేతాయుగంబున సీతామహాదేవి
శతకంఠునితోఁ బోరు సలుపుటయును

జ్యాపురంబునను స । త్యాదేవి నరకపై
తేయుఁగ సమరంబు । సేయుటయును
కలియుగంబునఁ దురు । ష్కులం దెదిరి యట్లని
గావించు సతి లేక । పోవుటయును
గీ. దలఁచి కాంభోజు మాతల్లి । ధైర్యమునను
దేశసంరక్షణార్థ మీ । వేగను గోరి
జయము గాంచియు నీదివ్య । చరితగూడ
నొక్కకథఁ జేసి పోవుచు । నుంటివమ్మ!

పృథ—వేదన కొంచెము ఉపశాంతిగ నున్నదా!

సంయు—ఇంకెక్కడియుపశాంతి! సేనానీ! మహాబుద్ధీ!

మహా—అమ్మా! ఏమి సెలవు?

సంయు—నాకు కాలము సమీపించినది. నా నాయన కొకయుత్తరము వ్రాయ నూహ కలిగినది. తూలికయుఁ బత్త్రమును దెత్తువా?

మహా—అమ్మా! అధైర్యపడకుము. భగవంతుఁడు నీకు చిరాయు వొసంగుఁగాక!

సంయు—అయిన నిప్పుడేమి? ఎట్లును లేఖ వ్రాయవలసియే యున్నది.

మహా—అమ్మా! అట్లే తెచ్చెదను.

పృథ—గీ. జనకుతోడుత, బాంధవ । సమితితోడ
వైరము వహించి రాజన్య । వరు వరించి
యైనఁ దత్సౌఖ్య మింతయు । నందకుండఁ
గటగటా! పోవుచుంటివె । కాలవశత.

మహా—(పైచెప్పినరీతి చేయుచున్నాఁడు.)

సంయు—(మెల్లఁగ గూరుచుండి వ్రాయుట నభినయించుచున్నది.)

మహా—(తనలో) అబ్బ! యీసాధ్వి సార్వభౌమునియం దెంతటి యనురాగముగలదిగానున్నది! మరణబాధ ననుభవించుచుండియు నెట్టియుత్తరమును వ్రాయుచున్నదో!

సంయు—(మడచి) సేనాని! ఈలేఖను నాభాగినేయునకిమ్ము. మఱియు నానాథునితో నిక్కడ జరిగిన వృత్తాంతము నివేదింపుము. నామరణమునకై యాతని మిక్కిలిగా విచారింపవలదనుము. అతఁడే దేని సాహసకృత్య మొనరింపకుండఁ గాపాడవలయునని నామాటగా మాసోదరుఁడగు సమరసింహమహారాణాతోఁ జెలుపుము. స్వర్గమున కాశీవిశారదుఁడేగదా మాకు బాసటయైన వాఁడు. (పృథదిక్కుఁదిరిగి) వత్సూనికా! ఈవిషయమై నీవు విచారింపక నీసోదరసంరక్షణార్థమై నీప్రాణవల్లభునకు నీమాటగాఁగూడ వార్తనంపవా?

పృథ—(కన్నుల నీరునించుచు) తల్లీ! భయపడకుము. ధైర్యము వహింపుము.

సంయు—అట్లే! నీప్రియునకు నేను చెప్పినట్లుగా వార్తనంపవా?

పృథ—అట్లే చేయుదును.

సంయు—మహాబుద్ధీ! దేశసంరక్షణమునకై పూనినకార్యంబు కొనసాగింప బోధింపుము. భగవంతుఁ డియల్పకాలమునుమాత్రమే యాతనిసేవ నాకు లభింపఁజేసినాఁడు. నేనిఁక మిక్కిలిగా మాటలాడలేను. ఆయాస మెక్కువ యగుచున్నది. (చేతులు జోడించుకొని) పరలోకమునకుఁ బోవుచు నేఁజేసిన నాయీతుది నమస్కారము నాకుమాఱుగ నామనోహరున కర్పింపుము.

పృథ—(కన్నీళ్ళు విడుచుచున్నది.)

మహా—(గద్గదస్వరముతో) అమ్మా! నే నీవార్త యాతని కెట్లు విన్నవింపఁగలను? విని యాతఁ డింకను జీవములతో మనఁగలఁడా!

సంయు—దైవయత్నమునకు మన మేమి చేయఁగలము? విధికృతమ

నిలింపనగునా?

పృథ—(దుఃఖించుచు) హా! ఢిల్లీరాజ్యలక్ష్మి! "వసూనికా!" అని నిన్ను నోరారఁబిలుచుట కిదియే తుదిదినమా! ఇఁక నాకట్టి భాగ్యము కలుగనీయవా? నీవున్న యత్యల్పకాలములోనె నన్ను నీప్రాణముకంటె నెక్కుడుగఁ జూచుకొనుచు,

సీ. తొలుమొగ్గఁ బొడిగెను పూలమల్లిక యటంచుఁ
      జిలుకకుఁ దొలుమాటలు నిలిపెననుచుఁ
  జిన్నికోకిలమావి చిగురందికొనె నంచు,
      బొమ్మపొదరిలికి వియ్యమ్ములనుచు
  నెమలికి నృత్యంబు నేర్పెదిన మంచు
      బోటి! నీపుట్టిన పండుగటంచు
  నినుఁ గాయలే నొక్క దినమునందొ పొమ్మంచు
      నప్పుడే చనియెద వా! యటంచు
  నెన్ని దినములు నే పుట్టినింట నున్నఁ
  దనివి నొందక దిన మొక్క చనవు చేసి
  వదిన! యత్తింటికిని బోయి వత్తువనిన
  జాలిఁగొలిపెదు; విడనాడి చనెదవమ్మ!

సంయు—(చేయెత్తియోదార్చుచు)వసూనికా! దుఃఖింపకుము. విచారించిన ప్రయోజనం బేమి? ఇఁకను నేను చెప్పవలసినమాటలున్నవి. దుఃఖ మడంచుకొని నా తుదివాక్యముల నాలింపుము. నా కెట్లును మరణము నిశ్చయము. కంఠముకడ నుండి హృదయకోశమువఱకును గలనాళము లన్నియు తెగియున్న నేను జీవించుట కల్ల. అయినను నా కేమియు నస్వాస్థ్యము లేదు. నా మనసిప్పుడు మిక్కిలి నిర్మలముగా నున్నది. ఈదేహ మెప్పుడైనను మరణము తప్పనిదే గదా! స్వచ్ఛందమగు రణమరణము నందుచున్నదానను. నానాథుఁ డున్నంతవఱకు నాదేశమున.

కేమియుఁ గొఱంత సంభవింపనేరదు. నా సామ్రాజ్యమును, నా దీన మునకును నేఁడు గాపదయు రానుండఁగను, నాఁడు జన్మజన్మముల కామహాత్ముని పాదసేవఁ గోరి లభింపఁ జేయుటకును భగవంతుని ప్రార్థించుచుఁ బ్రాణములను విడిచెదను. ఎట్టి దుష్కృత్యముల నాచ రించినను నాతండ్రిపైఁ గలప్రేమ నామనంబునం దింకను వీడి పోలేదు. నాతండ్రితో నామాటలుగా నిట్లని విన్నవింపుము. “తండ్రీ! నీమూలమునఁ గదా నే నిట్టియకాలమరణము నొందవలసివచ్చినది. అందునకై నా కేమాత్రమును విచారము లేదు. కాని నావలె నకాలమరణము నొందుచున్న నా సోదర సోదరీమణులంగూర్చి నే నెంతయు విలపించుచున్నదానను. నీ విదివఱకొనరించినవానింగూర్చి నా కేమియు క్రోధము లేదు. (ఆయాసము నభినయించుచు) ఇఁకనైనను నీ వొనరించుచున్న కార్యములనుగూర్చి బాగుగ విమర్శించుకొని న్యాయమార్గము ననుసరింపుము. నాయపరాధములను మన్నింపుము. నాకై విచారింపకుండ నాజనని నోదార్పుము. దుష్టప్రవర్తకులగు మ్లేచ్ఛులనమ్మి మోసపోకుము. ఆక్రూరులగు మ్లేచ్ఛుల కెన్నఁ డును నీ దేశమున నిలువనీడమైన నీయనని యొట్టుఁబెట్టుకొనుము. దేశము దేశమని పరితపించుచు నాప్రాణములు పోవుచున్నవి.”

అమ్మా! పృథా! నాకాయాస మెక్కువ యగుచున్నది.

పృథ—తల్లీ! వధూనికా! నీప్రాణపదమైన నాసోదరుని పృథ్వీరాజ సార్వభౌముని విడిచి యెట్లేగుచున్నావు? నావంకఁ జూడవా? నేనేమని చెప్పను.

సంయు—(చూచుచు నూరకుండును.)

మహా—గీ. నిఖిలకళఁ బ్రవీణత కె నెగడఁ జేసి
తుదకు వాగ్బంధనము సేయు కె దుష్టుభంగి

జగతి భోగంబు లనుభవింపక పంగనాసంగి
యాయువు హరియించె నకట! యేమందు విధిని.

సంయు—నా కంఠకాంత కాయాస మెక్కువయగుచున్నది. నాకింపు గాలి వచ్చుటలేదు. విశాలాంగారంబులోనికిఁ గొనిపోవుఁడు.

పృథ—హా! తల్లీ! సద్గుణసంయుక్తా! మమ్ముల విడిచి పోవుచుంటివా! ఇఁక మా కెవ్వరుదిక్కు? నాసోదరునితో నేనేమని చెప్పుదును!

[మూర్ఛపడును.]

తృతీయరంగము—పటకుటీరము.

[విచారగ్రస్తుఁడగు పృథ్వీరాజు విజ్ఞానశీలునితోఁ బ్రవేశించుచున్నాఁడు.]

పృథ్వీ—మంత్రీ! సమరసింహుఁ డత్యుత్సాహియై రిపునివారణంబు గావించుచున్నాఁడు. నేనిదివఱకె జయసాధనసైన్యబలంబు నేలకుఁ గోలకుఁ దెచ్చితిని. అయినను శత్రువులు బీరంబుగలిగియున్నారు. అరిబలంబులు విశేషించి పోరాడుచున్నను జయంబు మనయధీనం బగుననియే తోఁచుచున్నది. అయినను నేఁడేమోకాని నాహృదయము చెయిసొట్టి కలఁచినట్లు మిక్కిలి యాందోళనము నొందుచున్నది. నాలుగు దినంబులనుండి యోగినీపురవార్త లేవియుం దెలియుటలేదు.

విజ్ఞా—ప్రభువరా! ప్రియావియోగ సంతప్తహృదయులైయున్న తమ రీదినమున వార్త రాకపోవుటచే నట్లు భయమందుచుంటిరేగాని వేఱుకాదు. ప్రియతమమగు వస్తు వెడగలిగియున్నప్పుడిట్లు వికలత నొందుచుండుట మనంబునకు స్వాభావికము.

పృథ్వీ—విజ్ఞానశీలా! ఎడమకన్నదరుట, మనసున నాందోళనము జనించుట మొదలగు నశుభసూచనము లన్నియుంజూడ నేదోయొక

కీడు మూడనున్నటుల తోచుచున్నది. పైకి చెప్పలేకుంటిని
గాని నామనోవ్యాకులత భరింపశక్యముగాకున్నది.

భటు—(ప్రవేశించి) దేవా! మన సేనాని మహాబుద్ధి ద్వారముకడ వేచియున్నాఁడు.

పృథ్వీ—(అదరిపడి) శీఘ్రముగఁ బ్రవేశపెట్టుము.

[భటుఁడు వెడలి మహాబుద్ధి ప్రవేశించుచున్నాఁడు.]

పృథ్వీ—సేనానీ! కూర్చుండుము. అందఱును సుఖముగ నున్నారా?

మహా—(గద్గదస్వరముతో) మహాప్రభూ! మనవి చేసెదను.

పృథ్వీ—(తొందరతో) ఏమి యట్లు మాటాడుచున్నావు?

మహా—(వడఁకుతో) దేవిగారి యుత్తర మిదిగో!

పృథ్వీ—తొట్రుపడుచుంటి వేమి? నా ప్రాణపదమున కేయాపదయు వాటిల్లలేదుగద!

మహా—హఠాత్తుగ శత్రువులు ఢిల్లీపై విడిసియ వారితో జరిగినమహా రణరంగమున దేవిగారిభుజముపై నొక బలమైనదెబ్బ తగిలినది.

పృథ్వీ—(భయముతో) సేనానీ! అంతటివిపత్తు సంభవించినప్పుడు నాకేల వార్త నంపకపోయితివి.

మహా—కాలవేగునిం బంపితిని. ఏలొకో రాఁడయ్యెను.

మంత్రి—అతనిని శత్రువులు త్రోవలోఁ జంపియుందురు.

పృథ్వీ—హా ప్రియా! నామూలమున నీ కెట్టియాయాసము కలిగినది.

మహా—(కన్నీరు నించుచుఁ దలవంచుకొనుచున్నాఁడు)

పృథ్వీ—సేనానీ! దేవి జీవించియున్నదా? మఱల నాకంటఁ బడునా? మాటాడవేమి? హా! కుసుమకోమలీ! హా! నాబహిఃప్రాణమా! హా! నామోహంపు మొలకా!

[అని మూర్ఛిల్లుచున్నాఁడు.]

కొజ్ఞా—హా! ఎట్టియుపద్రవము తటస్థించినది?

పృథ్వి—(లేచి) హా సంయుక్తా! ఎట్టి విపత్సముద్రమునం బడితివి? ఏమి మహాబుద్ధీ! దేవి యుదంతము తెలిసెనా? మాటాడవేమి?

మహా—మహాప్రభూ! సర్వము నీయుత్తరము:—(కన్నీటితో నుత్తరమును జూపించుచున్నాఁడు.)

పృథ్వి—(వణఁకుచు నుత్తరముం దీసికొని విప్పుట నభినయించి) అకటా! ఈనా ప్రియురాలి లేఖ జూచెదనన నాపాపపు కన్నులెట్లు నిరోధించుచున్నది? మంత్రీ! నీవైన నీయుత్తరముం జదువుము. (అని యిచ్చుచున్నాఁడు.)

మంత్రి—(పుచ్చుకొని చదువుట నభినయించుచున్నాఁడు.)

"ప్రాణేశ్వరా! దురదృష్టవంతురాలనగు నాకు భవదీయచరణసేవ యొనర్చు భాగ్యము నేటితోఁ——"

పృథ్వి—(అర్ధోక్తియందే) తీఱిపోయినదా? (దుఃఖముతో) ఏమి సేనానీ చెప్పవా?

మహా—(గద్గదస్వరముతో) స్వామీ! కాలవశమున——(దుఃఖముతోఁ దలవంచుకొనుచున్నాఁడు.)

పృథ్వి—హా ప్రియా! సుగుణరాశీ! నన్ను విడిచిపోయితివా? ఇఁక నేనెట్లు బ్రతుకఁగలను? సతీతిలకమా! నీకది ధర్మమగునా? నేను గూడ రావలదా? అక్కటా! నీయట్టి సాధ్వీమణి విడనాడిపోవ నింకను బ్రాణములతో నిలువఁగలనా? (మూర్ఛిల్లుచున్నాఁడు.)

విజ్ఞా—(సేదదేర్చి) రాజచంద్రా! ఊఱడిల్లు మానసము! ఎంత విలపించిన నేమిప్రయోజనము? ఆసాధ్వీమణి సందేశము కడవఱకు నాలకింపుము? (చదువుట నభినయించి) "తమయాజ్ఞానుసారముగా నగరరక్షణ భారమును వహించి నేనుండ హఠాత్తుగా శత్రువులు కోటను ముట్టడివైచిరి. నేనును ఆరణరంగమున

గడు జాగరూకతతో సంచరించితివిగాని నాకుఁ గాలము చెల్లి పోవుటచే నిట్టి యవస్థ సంభవమయ్యెను"

పృథ్వి—హా! జీవితేశ్వరీ! నీకప్పుడే నూఱేండ్లును చెల్లిపోయినవా? నానిర్భాగ్యతయో నిన్నిట్లల్పాయుష్మంతురాలిగాఁ జేసెనుగాని నీకు బ్రతుకుటకుఁ గాలము లేదా? హా! దైవమా! యెంతదు రవస్థ తెచ్చిపెట్టితివి? ఈ వార్త నాచెవులం బడకుండ నన్నుం గొనిపోయిన బాగుండునుగదా!

మంత్రి—రాజేంద్రా! నీనోటనట్టి దీనాలాపంబుల రానీయకుము. (చదువుట నభినయించి) "శత్రువులవలన నాయెడమభుజముపై గాఢమైన శక్తిదెబ్బ యొకటితగిలి యందువలనఁ గంఠముకడ నుండి హృదయకోశము వఱకునుగల రక్తనాళములన్నియుం దెగిపోయినవి. ఎముకలన్నియును భిన్నభిన్నములైనవి".

పృథ్వి—మంత్రీ! ఇఁక నేను వినలేను. ఇట్టివాక్యములు వినుచుండియు నింకను బ్రాణములతోనున్న నావంటికఠినహృదయుఁ డెక్కడ నుండఁబోఁడు. భగవంతుఁడు నాహృదయమును ఱాతితోనో ఇనుముతోనో నిర్మించియుండనోపు. హా! సుకుమారగాత్రీ! హా! రాథూరువంశ పాథోధికమలా! హా! భర్తృప్రాణధాత్రీ! కన్యాకుబ్జమున సమరతలమునఁబడి శత్రునిచేఁ జావనున్నప్పుడు పితృమోహమువీడి నాప్రాణదానమును గావించినధన్యురాలవు. అట్టినిను శత్రుమధ్యమునం దారుణాసిపాలగుచుండ నేమియుం జేయనేరని కృతఘ్నుఁడను. మహాపాతకుఁడను. ఇఁక నాదుఃఖమునకు దరియెక్కడ. హా! ప్రాణేశ్వరీ! అప్పుడెంతటిబాధ నొందితివోగదా! మంత్రీ! నాహృదయము ఱాయిచేసికొంటిని. నాప్రాణేశ్వరి కడపటివాక్యములు తుదివఱకుం జదువుము.

విజ్ఞా—(చదువుట నభినయించి) "నాథా! నా నిమిత్తము తమ రెంతమాత్రము చింతనొందవలదు. ప్రాణేశ్వరా! తమకెపుడు నెప్పటికైనను మరణము తప్పనిదే. అందును ప్రశస్తమును స్వర్గప్రదమగు రణమరణము నందుచున్నాను. నా మరణమును గూర్చి నాకేమియు విచారము లేదుగాని దేశమును గూర్చి మాత్రము నాయందు గడు విచారము కలుగుచున్నది. నా మిత్తమును తా రేమియును మనోవ్యథ నందక ధైర్యమువహించి యిప్పుడు గలుగనున్న మహోపద్రవమునుండి మన దేశమును గాపాడుఁడు. మన ప్రజల మానప్రాణములం గాపాడుటయే నా తుదిమనోరథము. నేనిందు జయమే సంపాదించితిని. ఆయాస మధిక మగుచుండుటచే నింతకంటె వ్రాయజాలను. తమ కెల్ల మేలగు దోసుపడ నాసహోదరుఁడగు సమరసింహుఁడే చాలి యున్నాఁడు. క్రోధము విడిచి తమకడకు వచ్చెనేని నాతండ్రి నాదరింపుఁడు. భగవంతుఁడు మనమిరువురము మరలఁ గలిసికొను భాగ్యము నొసంగినాఁడు కాఁడు. తాము రణాంగణమునకుం బోవునపుడు చూచుకొన్నదియే కడసారి. నాతుదినమస్కారము గైకొనుఁడు. నా కనుజ్ఞ యొసంగుఁడు. భగవంతుఁడు సర్వదా మిమ్ముఁ గాపాడుఁగాక!
సంయుక్త"

పృథ్వి—హా! జీవితేశ్వరీ! హా! ఢిల్లీపురరాజ్యలక్ష్మీ! హా ప్రియా! హా! నాభాగ్యరాశీ!

సీ. అస్తమించితె? పృథ్వీరాజ జీవనీదరి
నవ్యతర సౌఖ్యకారణైక నందలక్ష్మి!
అస్తమించితె? పృథ్వీరాజైక జాచతేంద
లాలితానంతగుణధైర్యైక లక్ష్మి! నేఁడు.

(అని మూర్ఛిల్లుచున్నాఁడు.)

విజ్ఞా—(దుఃఖముతో) మహారాజ్ఞీ! తల్లీ! మమ్ము విడచి పోయితివా?

పృథ్వీ—(లేచి దుఃఖముతో)

గీ. అడిగితే నన్నుఁ బాసి మో క్షంబు నొసఁగి;
నిన్ను విడనాడి నే నెట్లు నిలువఁ గలను?
నేను విడి వచ్చుచుంటి నీ తోన యిపుడు
నిలువ మొక్కింత సేపు నిన్ గలిసికొందు.

సీ. చెక్కిటను గరంబు చెమరింపఁ గంపించు
కరముతోడను నిల కంబుదీర్చి
మదిలోన దిగులు పాటుదయింప నెల్లనా
నాస్యంబుతోనె నన్నులకరించి
చూపు విన్నఁదనంబు దోఁప నంతర్బాష్ప
ములతోనె నాసుబుద్ధులను గఱపి
అలఁతి యూరుపు లుప్ప తిలుచూడ నొడితొట్రుపాటుతోఁ దోఁచక పలుకరించి

గీ. విజయినగు మని దీవించి వెడలునపుడు
నా మహాృదయంబు ఝల్లుర నంగ నకట!
నన్ను నిలువెల్లఁ జూచితి కన్నులార
నదియె కడసారి చూపయ్యె నా మృగాక్షి!

హా! జీవితేశ్వరీ! రణమునకు వచ్చుచు నగరమున నుండుమని నీకొసంగినయనుజ్ఞయే పరలోకమున కనుజ్ఞగా నెంచుకొంటివా? ఇది నీకున్యాయమా? "మఱల నిరుపురము శీఘ్రముగఁ గలసికొందముగాక" అని యనియుండలేదా! ఆమాట మఱచిపోయితివా? "నిన్నువిడిచిన నిమిషమొక యుగముగాఁ గనుపడు" ననుదానవు. ఇపుడు నన్నువీడిపోవ నీమనసెటులొప్పినది? హా నన్నుదులాంగీ! వ్రాయవలసినయంశము లన్ని

యును వ్రాసి చెప్పవలసిన వన్నియును జెప్పి యేగిపోయితివా? హా! నీవంటి సతీతిలకము మిగుల గుణవంతురాలిని లోకాంతరమునకుం బోవుచుండ దగ్గఱ నుండుటకైన భాగ్యము లేకపోయెను. దేశరక్షణభారమును నాపైఁ బెట్టి నీ వేఁగితివా? నేనింకను సుఖముగ బ్రతికియుందునని యే తలంచితివా? ఇదే సుఖపుబ్రతుకు? ఇదే సుఖలోకము? అయ్యో! నా ప్రాణధాత్రీ! నా జీవధనమా? నా మనోహారిణీ! నా యర్ధాంగి! నీవు లేని యీలోకము నా కేల?

సీ. నెలఁత నీమోముకన్నె । నెఱవులు గాంచఁగ లేని
కనుతల దేనికిఁ । గానవయేల ?
లలన! నీకుచమునఁ । బలుకు గానఁగ లేని
చోభనుంపలుకున । శోభ యేల ?
చానరో! నీనుదు । టేను గాంచఁగ లేని
మధ్యాహ్నప్రభా । మానమేల ?
ఇంతి నీబిగికౌఁగి । లింత గానఁగ లేని
యంగరాజ్యరమాను । షంగమేల ?
గీ. నాతి! నీసత్కటాక్ష । కాంతు లేని
కువలయాభరణంబు గ । న్నొనుట యేల ?
కాంత నీదర్శనంబింత । గాంచ లేని
ప్రాణమది యేల ? యీతను । త్రాణ మేల ?

హా! దైవమా! జీవచ్ఛవమైన యర్ధశరీరము నన్నీలోకమున నుంచి యేల యలయించెదవు? శీఘ్రముగ నన్నుం గొనిపోయి నా యర్ధాంగికడం జేర్పుము. ఓ పంచభూతములారా! ఓ సూర్యాది దేవతలారా! నన్నా సాధ్వీమణికడఁ జేర్పుఁడు. ఓ ప్రాణేశ్వరీ! నీనాథుఁడిటు లంగలార్చుచుండ విని యూరకుందువా? నాయందు దయలేదా? ఎప్పుడైన నన్నింత యలక్ష్యముగఁ జూచితివా? నాపై

గల ప్రేమయంతయు నేమైపోయినది ? నన్ను దుఃఖాంబుధిం బడం ద్రోసి నీతండ్రిపగం దీర్చుకొనుచుంటివా ? నన్నుం జేపట్టుటకుం గష్టపడి యన్ని దినములైనను బ్రతుకుటకు నోంచుకొనక పోయితివా ? హా సౌందర్యరాశీ ! ఇంక నాకెన్నండు బడసెదనా ! మహాబుద్ధీ ! ఆ మృతశరీరమునైనం జూచి నా ప్రాణములు నిలువవు. ఒకసారి యిక్కడకుం జూపుదువు కద ? (అని ఏడ్చుచున్నాండు.)

మహా—స్వామీ ! ఇంక నెక్కడి సంయోగము ! నా యంగమంతయును శత్రుమయమయెగదా !

పృథ్వీ—హా దైవమా ! ఇట్టులు నన్నుం జేసితివా ? నే నీదుఃఖమును సహించి యింక నెట్లు బ్రతుకంగలను ? హా సంయుక్తా ! ఇదిగో ! నేనును వచ్చుచున్నాను.

(అని కత్తితోం బొడుచుకొనంబోయి మూర్ఛిల్లును.)

విజ్ఞా—(చేయిపట్టుకొని రాజును సేదదేర్చి) రాజచంద్రా ! ఆత్మహత్య మహాపాతకము. నీవంటివా రిట్లు చేయుట తగునా ? నీ విప్పు డిట్లొనరించిన నీ శత్రువు లకాలమరణంబువాతం బడుదురో యొకించుక యాలోచింపుము. మహమ్మదీయులు పెచ్చుపెరిగి మన దేశమును సముద్రములోం ద్రోయనెంచుచున్నారు. ధైర్యమును వహించి కాపాడకున్న నింకం బ్రజల కేమిగతి ?

పృథ్వీ—విజ్ఞానశీలా ! నా జీవధనము లేని నాకీలోకముతోం బనియేమి?

గీ. శక్తి యెడసియున్న ✻ సర్వజ్ఞుండును, సిరి
యొసరిలినపూట ✻ పురుషోత్తముండు,
సరసవాణి లేని ✻ చతురాస్యుండును వోలె
నేను ప్రియను బాసి ✻ నిలువంగలనె ?

నాకీప్రజలతోం బ్రసక్తియేమి? ఈభోగవిభవంబులతోం బనియేమి ? ఆ ముగ్ధం దలంచికొనిన దుఃఖము పొరలిపొరలి వచ్చుచున్నది.

సీ. ప్రజలను గాపాడు శ్రీ భారంబు వహియింపఁ
గలుగు సంతసం బాగు కాంత యెవతె?
సన్మార్గదూరుఁడౌ జనకుని విడనాడి
పతిభక్తి సేయుచు పడతి యెవతె?
సమరమున బలుపడిఁ జెఱ బంధిసేయఁగ
తెచ్చి చెఱసేసిన చెలువ యెవతె?
దేశంబుకొఱకునై దేహంబునైనను
సరకుసేయని పుణ్యసాధ్వి యెవతె?
గీ. అట్టినాజీవధనము, నా మోహంపు బొమ్మ,
సుగుణరాశి, దయాశీల సుస్వభావ,
అస్మదీయబహిఃప్రాణ మగుట నన్నుఁ
బాసిపోవంగ నే నెట్లు బ్రతుకువాఁడ.

[తెరలో]

హా సమరసింహా! రణరంగశూరుఁడవగు నన్ను మహమ్మదు సేనాసాగరంబున మునింగిపోయితివా? ఇఁక మా రాజు నోదార్చువా రెవ్వరు?

పృథ్వీ—(ఆలకించి దుఃఖముతో) ఆఁ! ఆఁ! ఏమి? చిత్తూరురాజ సింహము కూలిపోయెనా? హా! (అని మూర్ఛిల్లుచున్నాఁడు.)

మహా—వెఱవకుఁడు. వెఱవకుఁడు. ఇదె మీ సేనాని మహాబుద్ధి వచ్చుచున్నాఁడు. (అని నిష్క్రమించును.)

విజ్ఞా—అక్కటా! దేవుఁ డెట్టి నిర్దయుండగుచున్నాఁడు? ఆర్యావర్తమునకుఁ జెడుకాలము సమీపించినది కాఁబోలును. కాకున్న నీయుపద్రవము లేమి! ఆపదలన్నియు నొక్కసారి వచ్చి పట్టుకొనుచున్నవే. వైరివారణాకంఠీరవుం డగు సమరసింహుఁడే మరణించెనా? ఇఁక మా రాజు నెట్లూఱడింపఁగలను?

పృథ్వీ—(లేచి దుఃఖముతో) హా! ఢిల్లీరాజ్యప్రతిష్ఠాపనోపాయవిశారదా! హా! మదర్థ పరిత్యక్తజీవధనా!

గీ. ప్రాణపదమైననాసతి । స్వర్గమునకు
నరుగుచుండంగ సోదరి । ననుపుకొలుపు
నకట! నాదక్షిణభుజంబ । వైననీవు
అమరలోకంబుఁ జేరెదే? । సమరసింహ!

హా! దైవమా! పిడుగుపడినవానికిం గొఱవి చూపినట్లు నాకాపదలపై నాపదలం దెచ్చిపెట్టుచున్నావు. హా! ప్రతాపాధిష్ఠితచిత్తూరుసింహాసనా! హా! కోదండకళాప్రవీణా! హా! ప్రతాపవిజితమార్తాండా! హా! సమరతంత్రస్వతంత్రా! హా! షట్చత్వారింశద్రణరంగ ప్రతాడిత వైరివీరా! పరాక్రమోపార్జితనాగూరునిక్షేపా! హా! సుగుణశీలా! హా! సమరసింహా! దక్షిణభుజంబవగు నీవును, అర్ధశరీరిణియగు సంయుక్తయు నన్ను విడనాడి పోవుచుండ నాకీలోకముతోఁ బనియేమి? ఇఁక నేనెట్లునిలువఁగలను?

గీ. పెక్కురణముల మిక్కిలి । పెంపుగాంచి
చెలఁగుపగతుర నొంచిన । జెట్టి నీకు
పలువకిగ్గాడితురకల । బారినేఁడు
వసుధ విడనాడి పోవంగ । వలసెనయ్యా!

కలంజరయుద్ధంబున పరమార్థదేవుని బరిమార్చినప్పుడును, నాగూరు నిక్షేపమెత్తించినప్పుడును, ఢిల్లీరాజ్యసంస్థాపనార్థమై జయచంద్రునిం బాఱందోలినప్పుడును, గుజరాతివిభునిం గూల్చినప్పుడును చూపిననీపరాక్రమం బిప్పట్టున నేమయ్యెనోయి! మొన్నటిమహాయుద్ధమున ముష్కరతురుష్కసేనానివహంబులం బారిసమరిననీపరాక్రమము జగద్విదితముగదా! ఆనాఁటిదైన మిప్పుడేమయ్యెను? సమరసింహుండవగునీకుఁ దుదకు రణమరణ్యమే శరణ్యమయ్యెనా? అయ్యో! దైవమా!

నన్ను సహాయునిం జేసితివా? అక్కటా! దైవము ప్రతికూలించిన తెరువున్న నేనిఁక నేమి చేయఁగలను? హా పృథ్వీ! నీకిఁక దిక్కెవ్వఁడు? నిన్నెవ్వరోదార్పఁ గలరు? విధిప్రాతికూల్యంబున నన్నే నిర్మూలించుకొను కాలము వచ్చినప్పుడు నిన్నేమని యూఱడింపఁగలను. హా! సమరసింహా! సమరసింహా! హా! ప్రాణేశ్వరీ! సంయుక్తా! హా! హతవిధీ!
(అని మూర్ఛిల్లుచున్నాఁడు.)

విజ్ఞా—హా! కాలమా! నీ వెట్టిమార్పులఁ జేయుచున్నావు? కల్పవృక్షమువలెఁ గలకలలాడుచుండు నీచక్రవర్తి యిప్పుడు వట్టిమోడువలె నున్నాఁడు! ఇఁక మాకెవ్వఁడు దిక్కు! (సమీపించి సేవచేసి) సార్వభౌమా! ఏల విచారింపవలెను? విధివిధాన మవిలంఘ్యముగదా! కాకున్న నలుబదిమాఱు యుద్ధంబుల నప్రతిహతప్రతాప మార్తాండుఁడై యెదిరించి విజయంబుగొనిన సమరసింహునకే చిన్నిపోరాటము తీఱనిదయ్యెనా? ఇట్టి సమయములనేగదా తమవంటివారు ధైర్యము వహింపవలసినది. ఏది యెట్లుగానున్నదో యట్లుకాక మానదు. ధైర్యము వహించి ముందుగతి నాలోచింపుఁడు.

పృథ్వీ—అయ్యో! యింకేటిగతి? చిన్నతనమునుండియు నాకుం దోడునీడయై యెల్లవిధంబుల నామేలునకై తనజీవధనమును ధారవోసిన యుదారశీలుండగు సమరసింహునికై విచారింపనా? నన్ను మనసారఁ గామించి, జనకునాగ్రహమునకుం గుఱి యయ్యు నెల్లబంధువుల విడనాడి యబలయయ్యు నానిమిత్తమై పెక్కుకడగండ్లం బడి రణరంగమున వీరమరణంబు నొందిన ప్రాణేశ్వరియగు సంయుక్తకై దుఃఖింపనా? నాయం దభిమానంబునం జేసి నాజయంబు గోరి సహాయులై రణరంగమున మడమ తిరుగకుండ నిలిచి పోరాడి వీరస్వర్గముం జూఱగొనిన ప్రభు

భక్తిపరాయణులగు సామంతభూపాలురం గూర్చి చింతింపనా? దురాత్ములగు తురకలయుల్లురులంబడి తల్లడిల్లుచున్న బిడ్డలం బోని ప్రజలకై వగవనా? తరతరంబులనుండి యుత్తమక్షత్రియ వీరులచేఁ బరిపాలింపఁబడుచున్న యార్యావర్తముం గూర్చి పరితపింపనా? హా! ఢిల్లీ రాజ్యలక్ష్మీ! నాయర్ధాంగిలక్ష్మితోఁగూడ నీవును నన్ను విడుచుచుంటివా? హా! సమరసింహా!

గీ. ప్రబలచిత్తూరు రాజ్యభారంబు గనియుఁ
గంటికిని ఱెప్పవోలెనకఁ గాఁచుకొనుచు
నుండు నీవొంటిగా నేగుచుండఁ దగునె
నేను వచ్చెద నొక్కింత నిలువు మయ్య!

(అని పొడుచుకొనఁబోవుచున్నాఁడు.)

(తెరలో) సార్వభౌమా! రక్షింపుము! రక్షింపుము! హా! దైవమా! సమరసింహులుం డమరలోకంబున కేగినం బొంగి మహమ్మదీయవాహిని మమ్ము ముంచివేయుచున్నది. రక్షింపుము! రక్షింపుము!

పృథ్వి—(ఆలకించి) అదరిపడి క్రోధముతో) ఆ! ఏమిది? సైనికులారా! భయపడకుఁడు. భయపడకుఁడు! ఆర్తత్రాణపరాయణుఁడగు పృథ్వీరాజు జీవములతో నుండఁగా మీకును శత్రువులవలన భయము కలుగుచున్నదా! ఓరోరి! దేశద్రోహులారా!

శా. ఓపాపాత్మకులార! దేశహరణోద్యోగానుసంధానచిం
తాపారంగతు రామరాజులకు నంతర్వైరముల్ గూర్చుచున్
గాపట్యంబున వచ్చి తాఁకెదరె? మీగర్వంబు చల్లారఁగా
నోపున్ నేఁడమహమ్మదీయమును జేయుఁ సార్వభౌముం డిదే!

దురాత్ములారా! కాచికొనుఁడు.

చతుర్థరంగము — అరణ్యము.

[విచారముతో నిరువురు పురుషులు ప్రవేశించుచున్నారు.]

ప్రథమ — హా! దైవమా! ఆర్యావర్తమున కీనాఁడు నెఱుఁగని యెట్టి యిక్కట్టులం దెచ్చిపెట్టితివి? పాపపుణ్యవిచారదూరగులై ప్రాణిహింస యనిన వెనుదీయని నిర్దయులగు నీతురకలచేఁ బరిపాలింపఁబడునా యిఁక సింహవిక్రమునగు భరతఖండము! పృథ్వీరాజ సార్వభౌమా! కన్నబిడ్డలవలెఁ బెంచుచు మమ్ముల నీ రాక్షసుల పాలికి నొప్పగించి పోయితివా! అయ్యో! ఇఁక మాకు దిక్కెవ్వరు?

ద్వితీ — అక్కటకటా! పరమదయాళుండగు చక్రవర్తి యీయవస్థఁ దలంచినను, సాధ్వీమతల్లియై దేశము దేశ మనుచుఁ బ్రాణములను విడిచిన సంయుక్తాదేవిం దలంచినను నా కడుపు చెరువగుచున్నది. ఇఁక దేశము పాటులఁ జెప్పెడి దేమి? ఇఁక నార్యులకు బ్రతుకు తెరు వెక్కడ? అన్నన్నా! భగవంతుఁ డిప్పట్టున నెంతటి నిర్దయుఁ డైనాఁడు. ఇఁక నీమహారణ్యములం దిరుగాడుచు నిట్టి యాపదల పాల్పడ విధి విధించి యుండనోపు. అప్పురా! ప్రపంచ మెంతటితోఁ జీఁకటులలో మునిఁగి పోయినది? ఈ దుఃఖము నెట్లనుభవింపఁగలము?

గీ. మనుజుఁ డోపిన రీతిని మసలకయుండఁ
గష్టసుఖముల నీరీతిఁ గట్టిపెట్టి
యేడుపులఁ బెట్టి నవ్వించి యింతలోనె
తడఁబడుచుచుండు విధి చెయ్యి దాఁటఁ దరమె.

(తెరలో) అయ్యో! ఇవి ముండ్లడొంకలు. ఇటు రమ్ము.

[అప్పుడు ఇరువురు ముసలివారపతులు ప్రవేశించుచున్నారు.]

దాప—హా! జయచంద్రసూతకా! నీమూలముననేగదా యిట్టి ఘోరవిపినములలో నీయర్ధరాత్రములం గాలిలోం గాళ్ళపాలై యున్న మేముగూడ నిట్లుకష్టములనుభవించుచుం దిరుగాడవలసివచ్చినది! నీకీదుర్బుద్ధి యేలపుట్టవలయును? క్రూరదైత్యులం దెచ్చి మాగొంతుకోలేల కోయించుచుంటివి? హా! పుత్రా! మాయప్పగిడెపువు వనుకొంటిమిగా! జయచంద్రకల్పిత రణాదవాగ్నికింధనమై పోయితివా నాయనా!

ద్వితీ—వీరెవ్వరో పాపమూ క్రూరవైరుల దాడికోర్వక తనయునింగూడం గోల్పడి వృద్ధులయ్యును నిట్లు తీయడవులంబట్టుచున్నారో! కనుంగొందము.

ప్రథ—(సమీపించి)అయ్యా! మీరెవ్వరు?

వృద్ధుడు—(తలయెత్తి భయముతో) రక్షింపుడు. రక్షింపుడు. మేము వృద్ధులము.

ద్వితీ—మీకేమియు భయము లేదు. మీరెవ్వరు? ఇట్లేల వచ్చితిరి?

వృద్ధు—అయ్యా! మేము కన్యాకుబ్జనివాసులము. మాప్రభువగు జయచంద్రుం డసూయాపరవశుండై భావికష్టంబులరయక కావించిన యకృత్యములకు ఫలముగా నాతని రాజ్యంబు మహమ్మదీయులచే నపహరింపంబడినది. ఆతండును నిలువనీడ లేక తనచేసిన యకృత్యంబులకుం దగినఫలంబనుభవించుచు నెందో యేగెను. చిత్తూరుదక్క ఢిల్లీ మొదలు సమస్తమును కన్యాకుబ్జసహితముగ నాక్రూరులచే నాక్రమింపంబడినవి. ఆముష్కరులు గన్యాకుబ్జముప్రవేశించి కోటనాక్రమించి పట్టణంబుకొల్లంగొని దారుణముగం బ్రజల బాధపెట్టం దొడంగిరి. నాయనలారా! ఆప్రజలపాట్లునేనేమని చెప్పుదును. ఆఘోరకర్ముల యకృత

ములు నిన్నెవరు చెప్పఁగలవారు? ఆ దుష్ట బుద్ధి కోపమున చావక మిగి
లిన సిపాయిలను [illegible] తమ్ము గనిపెట్టుచుండ
[illegible] జయచంద్రుని [illegible] మాయే
[illegible] గోర్వలేక యుద్ధము వదలి పారిపోయి
కొన వచ్చితిమి. [illegible]! [illegible] మాగతి
యిట్లు పరిణమించె.

పృథ—అయ్యా! మీరు చింతించిన నేమి ప్రయోజనము. ఈగతి దేశ
మునకంతకును బట్టినది. [illegible] గదా!

వృద్ధు—నాయనలారా! మీరును మావలెనె దుఃఖములపాలై యడ
వులం దిరుగుచున్నారు. మీ రేదేశస్థులు?

పృథ—మాది ఢిల్లీనగరము. మాపాట్లు మీ కేమని చెప్పుకొనము. కల్ప
వృక్షము కాలిపోవ దిక్కుమాలి యిట్లు తిరుగాడుచున్నాము.

ద్వితీ—ఆమ్లేచ్ఛహతకుండు ఢిల్లీ సింహాసన మధిరోహించియుండ
మే మెట్లు చూచుచు సుఖముతో నుండఁగలము?

వృద్ధు—అయ్యో? ఆర్యావర్తమునకంతకు నొక్క మహాభాగ్యనిధి ప్రళయ
మేఘములు గప్పఁబడియెనోయి!

[తెరలో]

శూరులారా! ఎంతమోస మొనర్చితిరి?

వృద్ధు—(భయముతో ఆలించి) ఇదిగో! ఆదుర్మార్గు లిక్కడకును
వచ్చుచున్నట్లున్నది. అయ్యా! వృద్ధులము. మమ్ము రక్షింపరా!

పృథ—భయపడకుండు. మన మీలోఁ జిక్కుబడి పోవుదము.

వృద్ధు—హా! జయచంద్రా! (అని అందఱునిష్క్రమించుచున్నారు.)

[జయచంద్రుండు ప్రవేశించుచున్నాఁడు.]

శూరులారా! ఎంతమోస మొనర్చితిరి? నేనింకను బ్రదికి యుండఁగ నే
నారాజ్య మాక్రమించ కొంటిరిగదా! ఇప్పు డేమిచేయుదును? నాకుఁ

గల బలంబు నశించిపోయినది. సామంతరాజలోకమును బాలసూనుగ హతమైనది అక్కటకటా! ఆర్యావర్తమును కంతగతి పట్టినది? మఱియు తుండగు వినయశీలుని వాక్యములు వినని నిరోధచేత వాటిల్లెనుగదా!

గీ. అసహానార్ణ్యమునఁబడి యక్కటకట!
వెడఁగుజయచంద్ర! సద్గుణా! స్వాతనునుతుఁడు
సార్వభౌముని నల్లుని సర్వరాజ్య
లక్ష్మితోఁ గూడ వీడి కూలంబడితె?

హా! తనయా!

చ. గొనకుల రాజనందు వటు కోవిదవంద్యు నెఱిఁగియుండియుఁ
జనపున వచ్చి మొక్కియును నాటిడి యొద్దను నాదు మన్ననన్
విడిచిన నీహితోక్తులను విందులఁ బెట్టక యిట్టి పాటులం
గనియెద! నిన్ను వీడి నిజ గాంచిడి యోటికి నాఁడు బుద్ధికా!

హా! సార్వభౌమా!

చ. చినతనమాదిగాఁ బగయె జీవనమై నెగడంగ మ్రొక్కవే
కినగుచు నెన్నిమారులు బరి కిరాతక యెగ్గులు చేసినాఁడ, నీ
ఘనసుగుణాప్రకాశనము గాంచక; యక్కట! కల్పభూరుహం
బును నినుఁ గూల్చి జీవనము పోఁడిమి పేడి పరిభ్రమించెదన్.

అయ్యయ్యో! ఆర్యావర్తమా! దయాసత్యశౌచాది సకలసద్గుణవిరాజితులగు సుక్షత్రియులగు నిట్టివారిచే బహూకరింపఁబడు మందు నియామకత్వంబంతయు నేఁటితో నష్టంబగు నీజయచంద్రుని మూలంబునఁ బరాధీనంబయ్యెనే! నిర్దయాత్ములగు మ్లేచ్ఛులపాలఁబడితివా? అకటకటా! ప్రజలారా! మీరింక మీ శత్రువులైన ఘాతుకులగు తురుష్కులచే నిహతులంబడుచుంటిరే? హా! కన్యాకుబ్జరాజ్యలక్ష్మీ!

క. కుంభజ్జయుద ర్చిభుజా
స్తంభంబున నిల్చినంబు సరి వైసెనం

రంభము ముష్కరయవనవి
జృంభణమున నణఁగిపోయె ♦ నే యకటకటా!

[తెరలో]

హా జయచంద్రపుత్రికా! నీమూలమున నే మనాశనులమై దిక్కుమాలిన చావుచచ్చుచున్నాముగదరా! మాయుసురు నీకుఁ దగులకపోదురా!

జయ—(ఆలించి) హా! నే నెట్టియుపద్రవమునకు గురియైతిని? నానిమిత్తమున నెందఱొందఱు పతివ్రతామతల్లులు నిజనాథులం బాసి ఘోషించుచు నగ్నిపాలగుచున్నారు! ఓ సాధ్వీమణులారా! యీజయచంద్రపుత్రికను నిమూలమున మానభంగమునకు వెఱచి యెట్టిదారుణకార్యముం జేయుచున్నారు! అకటా! నా చేతలందలంచికొనిన కొలందిని బొంగిపొరలుచున్న యీ దుఃఖము నే నెట్లు సైరింపగలను?

గీ. సతుల నెడఁబాసి పరివార ♦ సమితి నెడసి
సుతను గోల్పడి వైభవ ♦ స్మృతి వెలార్చి
దుఃఖములపాలఁ బడి ధాత్రి ♦ దొరఁగి యున్న
భ్రష్టునకు నాకుఁ దనువేల ♦ ప్రాణమేల?

హా! కుమారీ! నీవన్న మాటలన్నియు యథార్థములే యైనవి. అమ్మా! నే నెంత గర్జించుచున్నను నా మేలుగోరి యెన్నివిధముల హితోపదేశ మొనరించితివి. తల్లీ! ఆనాఁడు నాకు నమస్కార మొనరింపవచ్చినతఱి మూర్ఖుఁడనై నిన్నెడమకాలం దన్ని యవమాన మొనర్చిన ఘోరపాతకమున కింతటిదుఃఖములనే యనుభవింపఁ జెల్లునుగదా! అమ్మా! నీవన్నటుల నాకుం దుదకు గృహనాశనమే చేకూఱినది. నీయట్టి పతివ్రతామణి నన్నియిడుమలం బెట్టినందులకు ఫలమనుభవింపక తీరునా? ఆ ఘోరసంగరమందు విధివశంబునఁ బ్రాణంబులం దొరఁగుచు నాపై గల ప్రేమచే నాకుఁ బంపిన సందేశంబు నిన్న నాకడుపు తెలుసుకొ

పోవుచున్నదే. అయ్యో! తనయా! నీకాగ్రహము వచ్చిన నానాఁడీ యాకత్తితో నీ సర్వవినాశకరుని జంపినవో నీతండ్రి పుట్టినవాఁడుగదా! కన్నతండ్రినని యభిమానముంచినావుగాకే నేనుంగోదాను నెగ్గ నముపఁగ చితిని. ఆరణ్యరంగమున నట్టి వేదనపడినప్పు డెంతకష్టపడితివో గదా! నన్నెంతదూఱితివో గదా! అన్నన్నా! ఇవియన్నియుఁ దలఁపునకు వచ్చి నకొలంది నామనంబు తల్లడిల్లిపోవుచున్నది. నాహృదయము శోకంబు కాఱగా నిండి పొంగిపోవుచున్న యీదుఃఖసాగరము నే నెట్లుతరింపఁ గలను?

గీ. అక్కటా! దుఃఖదేవతా! యవనినింక
నీయనుగ్రహపాత్రుల నెవ్వరుండ
నేమఁ బోనొల్లఁ కీజయ చంద్రునందె
యావహించితె! విపదాబ్ధి నీఁదఁగోనుచు.

హా! పసనోహారిణీ! కఠినహృదయుఁడనగు నామూలమున ముద్దుబిడ్డ వెడసి యుండుట కేడ్చుచుండి యిప్పుడీకటికటిలను కలమూలంబున మాన ప్రాణంబులం దక్కించుకొనలేక దారుణాగ్నిలోఁబడి శరీరము సగము కాలుచుండ సగము ప్రాణములతో నామహాబాధ ననుభవించుచు నీవును నీతోడికాంతలు నీదేశమునందలి పుణ్యాంగనలు నెంతగా విలపించితిరో గదా! ఆదారుణకర్మమును దలంచుకొనిన స్మృతితప్పిపోవుచున్నది. అయ్యో! అబలలారా! నేను కఠినచిత్తుఁడను.

గీ. అకట! దుఃఖపు నవశ్రేట లడరుచుండ
హృదయమా! ప్రేలవిది యేమి? యెట్టి జాతి
చేతనో, లోహమునవో, వజ్రాతికఠిన
వస్తుతతిచేతనో, చేయఁబడితి నిజము!

హా! భామాంతా! చక్రవర్తీ! నీకెట్టి యవస్థ సంభవింపఁ జేసితినోయీ! అంతటి సార్వభౌముఁడవయ్యును సహాయము వచ్చువా రెవ్వరును లేక

యవనసహాయకులచే నాకాలమున నట్టిదారుణమరణమునందితివా ! తల్లీ ! చక్రవర్తినిగ బాయమునీర్ష్యచే పురహారానలవరులు బోధించిన బోధనలంబట్టి నేనట్టి దారుణాయుధముగ నడిగి చేసితినిగాని నీవాసందే శము వినినప్పుడైన నీసద్గుణములు నాయయలేక పోయితిని. ఇప్పు డానీ చులుమాత్రమైనమిగులకుండ నిట్టులుగాని పోయెనా ? నీవను సంయుక్తా సమర సింహులక్షీ పాగ్నులకు శలభములై పోయిరిగదా ! హా ! దైవమా ! నన్నింతదిక్కు-మాలినవానిగాం జేసితివా ?

గీ. సకలబాంధవు లిత్తులు ? సతియు సుతయు
సమసిపోవంగ దుఃఖభా ? జనుండనగుచు
శాఖలన్నియుం దెగినవృ ? క్షమునుబోలె
నేలంబడకుంటి మోడనై ? కాలపిశత.

అక్కటా! ఇదియంతయు యవసహాయంబునం గోరి తెచ్చుకొన్న దేకదా ! ఓయసహాయనచేతా ! నన్నిట్టిగతికిం దెచ్చితివి ?

చ. అనముం దెరచ్చి గర్వమతి ? నందగంజేసి బుధాళిపొందు వె
క్క-సమొనరించి యెల్లెడవి ? కారముంగూర్చి బలాన్వితోధముక్
బొనంగంగం జేసి బల్మినిటు ? పుట్టిమునుంగంగంజేసిపోయితే!
మనకపుటోర్వలేనితన ? మా! పగనీతె నెనీకు నాపయిన్?

హా! జయచంద్రహతకా ! పరమదుర్మార్గుండవైన నీవీలోకమున నేల జన్మించితివి? నీదుష్కృత్యము లీలోకమున నాచంద్రతారార్కమునిలిచి యుండునట్లు చేసితివిగదరా! హా! ఆర్యావర్తమా ! ఈదురాత్ముని మూలమున నీకెట్టిదుర్గతి కలిగినది? భారతవర్ష వాసులగునోప్రజలారా! ఈపాపుజయచంద్రుని మూలమున దిక్కు-మాలి యెంతపరితపించు చుంటిరోకదా ! అయ్యో ! కన్యాకుబ్జరాజ్యలక్ష్మీ ! కటకటతురకలపా లంబడిపోయితివా? హా! తల్లీ! సంయుక్తా! పృథ్వీరాజసార్వభౌమా! ఈదుర్మార్గుండే మొగముతో మిమ్ము స్వర్గమునం జూడంగలండను విచార

ము లేకుండ నాత్మహత్యాపాతకమునకుఁ గూడ నొడిగట్టుచున్నా [illegible] మగుచున్నాఁడను. హా! శక్తి దేవతా! నా [illegible] ముక్తి త్తంబు సేయ నీచేతఁ గాదా! హా! పాపకర్ముఁడ నైతి! నన్ను విడిచిపోయెదవా! మృత్యువా! నన్నుఁ గొనిపొమ్ము! హా! [illegible] దేవతా! నిలువనీడ లేని దానవై పోమ్ము! హా! సంగ్రామం! సమరాంగణము! హా! జయచంద్ర హాతకా! నీపాపఫలంబనుభవింపుము. హా! హా! (అని కత్తి [illegible] కొని క్రిందఁ బడుచున్నాఁడు.)

[నిష్క్రమించును.]

పంచమరంగము — స్వర్గము.

[శచీపురందరులును, బృహస్పతియును, రంభాద్యప్సరసలును ప్రవేశించుచున్నారు.]

ఇంద్రు — గురువర్యా! భూలోకదేవేంద్రుఁడగు పృథ్వీరాజును, ఆతనియర్ధాంగలక్ష్మియగు సంయుక్తయు, నతనిబావయగు సమరసింహుఁడును విచ్చేసి మనస్వర్గము నలంకరించుటకుం దగినసన్నాహముం జేసితిరా?

గురు — దేవతాసార్వభౌమా! సూర్యలోకమునుండి వచ్చు నామహామహులను మనవిమానమునం గొనితేర మాతలిని నియోగించితిని.

ఇంద్రు — ఆహా!

శా. శ్రీలక్ష్మీవరపూజనారతులు, భూరిప్రాభవుల్, మర్త్యలో
కాలంకారు, లనంతపుణ్యవిభవైకాధారుల్ జగద్విశ్రుతుల్,
లీలాక్షాత్రమహావిగ్రహుల్, త్రిజగదాకీర్తిప్రతాపుల్, సునా
సీరాభుల్ నాఁగలు; వారిఁ జేరి కిటు నాఁ జేరంగల్గు భాగ్యంబునన్.

గురు— [illegible]! [illegible]. [illegible].

శచి— ([illegible]) నాథా! ఇదియేమి? [illegible] నాయన్నుల మిఱుమిట్లు [illegible]? (అని భయ [illegible] చున్నది.)

ఇంద్రి— [illegible]! [illegible] దివ్యదేహ [illegible] కొత్తగా [illegible].

[[illegible] చున్నారు.]

[[illegible] మాతలితో [illegible].]

మాతలి— జయతు! జయతు! దేవతాసార్వభౌమా!

దేవే— ([illegible]) [illegible]? దయ చేయుడు!

పృథ్వీ
సమ } (నమస్కరించుచున్నారు.)

దేవేం
గురు } శుభంభవతు!

ఇంద్రి— మర్త్యలోక చక్రవర్తీ! ఈ సింహాసనము నలంకరింపుము! సః రసింహా! ఈయున్నతాసనము నలంకరింపుము!

పృథ్వీ
సమ } (అట్లు చేయుచున్నారు.)

శచి— (సంయుక్తం జేయిపట్టుకొని) అమ్మా! సిరపత్నీ! పతివ్రత శిరోమణీ! ఇటురమ్మా.

సంయు— స్వర్గరాజ్యలక్ష్మీ! నమస్కారము.

శచి—సౌభాగ్యమస్తు. (అని కౌఁగిలించుకొనును)

సీ. నారీత్వ మైనను మానసమున నావేదన
రణభూమిఁ జొచ్చిన రమణిమిన్న!
జనకు నైనను స్వదేశమునపకారి యనుచు
చెఱ నేవగించిన యింతిమిన్న!
ప్రాణేశ్వరుని నైనఁ బ్రజల సేమమునకై
విడనాడఁగలిగిన వెలఁదిమిన్న!
ప్రాణ మైనను రాజ్య పరిరక్షణమునకుఁ
త్యజియించి మురిసిన తరుణిమిన్న!

గీ. సాహసౌదార్యకారుణ్య సంప్రదాన
మహితసద్గుణధామ! శ్యామ! లలనాలలామ!
నిన్నుఁ గాంచఁ గల్గుట నాదు నేత్రములకు
ననిమిషత్వంబు సార్థక మయ్యె నేఁడు.

(అని తనపీఠమునఁ గూర్చుండఁ జేయుచున్నది.)

సంయు—త్రిలోకరాజ్యపట్టమహిషీ! నే నింతపొగడ్తకుఁ దగినదానను గాను. (అని పీఠముపైఁ గూర్చుండును.)

(అప్పుడు రంభాదులు నృత్యముచేసి సెలవుగైకొని పోవుదురు.)

ఇంద్రు—భూపాలశిరోమణులారా! మీరాక నాకంబునకుం గ్రొత్త యలంకార మొసంగినది.

సీ. పూసంత యనయంబుఁ బొరయకుండఁగఁ
బ్రజాపరిపాలనముచేయు ప్రభులార!
ప్రజల బిడ్డలవలె భావించి నెమ్మది
సతతంబుఁ బ్రోచెడి సదయులార!
ఎన్నెన్నియుద్ధంబు లేనోసరించి భూ
భారంబుఁ దాల్చిన శూరులార!

జేజాళిస్వర్గస్థితి । నేగి రంజిలుచునసేసి
మహాశయులం గాంచిన । మహితులారా !

గీ. ఖలులం బంపి తీసన్మార్గులా । తిలకులారా !
సాహసనందితులాయు సేయు । సాహసులారా !
కల్పితఱి మునుడా స్వ । ర్గమున నిలిచి
మాంద్య నాశనా మొనర్చు । మాన్యులారా !

సభ—మహానుభావా ! మేము మతిహీనస్త్రీగా దగినవారము కాము.

పృథ్వీ—స్వర్గరాజ్యరమాసుందరా ! సర్వేశ్వరా !

గీ. అతిదయాహృదయుండ వై । నట్టి నీదు
వేయుకన్నులం జల్లని । సీతుమయులు
మాపయిం బర్వం జేసితి । మాముకీన
సుమచిరామేయభాగ్యంబు । కొల్లవాటనె.

ఇంద్రు—రాజచంద్రులారా ! మీ సమాగమనము మాకమితానందముం గూర్చుచున్నది. ఇప్పుడేమి కావలయును ?

పృథ్వీ—నిర్జరేంద్రుండవైన నీ సత్యసందర్శనంబును, నందనోద్యానంబునందలి సంతతవిహారంబును భవదనుగ్రహంబుచే జేకూరినవి. ఇంక వలయునదేమున్నది ?

బృహ—సకలమును సమంజసముగానే యున్నయది అయినను నిట్లగుంగాక !

గీ. ప్రభువులనోన్యవైరభా । వములు వీడి
యవనిం బాలింతురుగాక ! । మఖిలజనులు
నేకమతితోడ సుఖియింతురు । గాక ! సతులు
కీర్తులను గూర్చెదరు గాక ! । భర్తలకును.

(అందఱు నిష్క్రమింతురు.)

సర్వంబును సంపూర్ణము.

స్వర్గ